నీట్-ఎస్ఎస్ అర్హత పర్సంటైల్

30 శాతానికి తగ్గింపు




# త్రినేత్ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత


తెలుగు దిన పత్రిక

సంపుటి:01 సంచిక:23 ఎడిటర్: వెంకటేశ్వర్లు రాపోలు శుక్రవారం18 సెప్టెంబర్, 2026 పేజీలు:12 వెల:10రూ/-

### ఏఐ వేగానికి బ్రేకులపై

## భిన్నాభిప్రాయాలు

### ఏఐ వేగం ఆపాలంటున్న టెక్ కంపెనీలు




### మోదీకి అండగా నిలవాలని

# చంద్రబాబు పిలుపు

- ఎన్డీయే ఐక్యతే దేశానికి బలం
- మోదీ నాయకత్వంలో భారత్ అభివృద్ధి అన్ స్టాపబుల్
- అయోధ్య రామమందిర నిర్మాణ కలను మోదీ నిజం చేశారు
- దేశంలో నదుల అనుసంధానం ప్రధాని మోదీతోనే సాధ్యం
- వామపక్ష తీవ్రవాదాన్ని అంతమొందించారు... ఆపరేషన్ సింధూర్ తో భారత్ సత్తా చాటారు
- యూపీ ప్రభుత్వం అనుమతిస్తే అయోధ్యలో శ్రీవారి ఆలయ నిర్మాణం
- ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల పాలనా ప్రస్థాన సందర్భంగా వాద్నగర్ సేవా సంకల్ప్ అభియాన్
- కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఎం చంద్రబాబు
- ముఖ్యమంత్రి ప్రసంగానికి రక్షణ మంత్రి ఫిదా... వెరీ వెల్ అంటూ ప్రశంసలు
- సీఎం చంద్రబాబు ప్రసంగంతో చప్పట్లతో మార్మోగిన వారణాసిలోని రుద్రాక్ష్ కన్వెన్షన్ సెంటర్
- శ్రీ కాశీ విశ్వనాధుని ఆలయంలో కేంద్ర మంత్రులు, యూపీ
- సీఎంతో కలిసి ముఖ్యమంత్రి ప్రత్యేక పూజలు

వారణాసి, : "రైట్ టైమ్.. రైట్ లీడర్ నరేంద్ర మోదీ. దేశాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం కాదు.. దేశ ప్రయోజనాల కోసం ప్రధాని నరేంద్ర మోదీకి అండగా నిలవాలి. ఎన్డీఏ ఐక్యతే దేశానికి బలం" అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల పాలనా ప్రస్థానాన్ని, ఆయన పుట్టిన రోజును పురస్కరించుకుని వారణాసిలో నిర్వహించిన వారణాసి-వాద్నగర్ సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో చంద్రబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కాశీ-వాద్నగర్ సేవా యాత్రలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం సాధిస్తున్న ప్రగతిని, సంక్షేమం నుంచి సాంకేతికత వరకు చోటుచేసుకున్న మార్పులను ఆయన వివరించారు. అలాగే మోదీ నాయకత్వంలో దేశం ఏ విధంగా అభివృద్ధి చెందుతోందనే విషయాన్ని చెప్పారు. ఇక ఏపీకి కేంద్రం అందిస్తున్న సాయాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎన్నటికీ మరువలేమని

వివరాలు2లో..



## యూపీఐ ఛార్జీల నిర్ణయంపై నిరసన




### వెనక్కి తగ్గే ప్రసక్తే లేదన్న కేంద్రం
### ట్రంప్ ప్రయోజనాల కోసమేనన్న ప్రతిపక్షాలు
### చిరు వ్యాపారులు, యూజర్లలో ఆందోళన
### అక్టోబర్ 15 నుంచే వడ్డన

న్యూఢిల్లీ: యుపిఐ ఛార్జీల మోతపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నిర్ణయంపై వ్యాపారులు, దుకాణదారులు, ప్రతిపక్షాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. దీన్ని 'మోడీ టాక్స్'గా వారు అభివర్ణిస్తున్నారు. అమెరికా ఒత్తిడికి తలొగ్గి ప్రధాని నరేంద్ర మోడీ ఈ నిర్ణయం తీసుకున్నారని కాంగ్రెస్‌సహా పలు ప్రతిపక్ష పార్టీలు విమర్శిస్తున్నాయి. అయినా, యుపిఐ ద్వారా రెండు వేలకు మించిన లావాదేవీలపై 0.4 శాతం మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండిఆర్) విధించే నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే ప్రసక్తే లేదని కేంద్ర ప్రభుత్వ శ్రేణులు బుధవారం స్పష్టం చేశాయి. అక్టోబర్ 15 నుంచి అమల్లోకి రానున్న ఈ ఛార్జీలపై పునరాలోచన చేస్తారా అని ప్రశ్నించగా, ఇది ఇప్పటికే తీసుకున్న నిర్ణయమని, దీన్ని రద్దు చేసే ప్రశ్నే లేదని ఓ ఉన్నతాధికారి తెలిపారు. దీని ద్వారా వ్యవస్థ భద్రత, సురక్షితతను బలోపేతం చేయడంతోపాటు, విస్తృత ప్రయోజనాల దృష్ట్యానే ఈ ఛార్జీలు విధిస్తున్నామని ప్రభుత్వం సమర్ధించుకుంది. 2020లో యుపిఐ వ్యవస్థను ప్రవేశపెట్టిన సమయంలోనే ఛార్జీలు విధించే యోచన ఉందని, కొత్త ఎండిఆర్ విధానం యుపిఐని స్వావలంబన దిశగా తీసుకెళ్తుందంటూ ప్రభుత్వ శ్రేణులు ప్రచారం చేస్తున్నాయిఅమలు చేస్తే నష్టమే..ఎండిఆర్ అనేది వ్యాపారుల చెల్లించే పన్ను అని, వినియోగదారులపై ఎలాంటి భారం పడదంటూ కేంద్ర సర్కార్ చెబుతుంది. అయితే, వ్యాపారులపై పన్ను వేస్తే వారు తమ జేబులోంచి కడతారా? తిరిగి వినియోగదారులపైనే ఆ భారం వేస్తారని యూజర్లు ఆందోళనవ్యక్తం చేస్తున్నారు. ఇది పన్ను

వివరాలు2లో..

## సుబ్బులక్ష్మి పాట..నిర్మలమ్మ కన్నీళ్లు



ప్రముఖ కర్ణాటక సంగీత విద్వాంసురాలు, దివంగత ఎం.ఎస్. సుబ్బులక్ష్మి పాట విని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్(చీఱతీఝశ్రీఝ వాశ్ట్రుతీఝఝఅ) భావోద్వేగానికి గురయ్యారు. బెంగళూరులో బుధవారం నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారిందిఎం.ఎస్. సుబ్బులక్ష్మి 110వ జయంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్ ఆమె సంగీత సేవలను గుర్తుచేసుకున్నారు. కర్ణాటక సంగీతంలో భక్తి భావానికి ప్రత్యేక స్థానం ఉందని, భిన్న భాషలు, ఆధ్యాత్మిక సంప్రదాయాలను సంగీతం ఏకం చేస్తుందని పేర్కొన్నారుసుబ్బులక్ష్మి సంగీతంపై చూపిన

వివరాలు2లో..

# అభివృద్ధి పథంలో తెలంగాణ

### : డిప్యూటీ సీఎం భట్టి

### ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు
### ప్రజాపాలన దినోత్సవం సందర్భంగాద
### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన డిప్యూటీ సీఎం

ఖమ్మం/ఖమ్మం టౌన్: తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా గురువారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు(ణవజూఙఎ జవీ దీప్తుఙఅ ఎఱనితీఝఝతీస్ఝ మీశ్రీశ్రీబ) స్థానిక పోలీస్ పేరేడ్ గ్రౌండ్స్ లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, సెప్టెంబర్ 17న భారతదేశంలో అంతర్భాగంగా మారి ప్రజాస్వామ్య పాలనలోకి అడుగుపెట్టిన తెలంగాణ 1,000 రోజుల ప్రజా పాలనలో సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు. ప్రజాస్వామిక స్వేచ్ఛ కోసం ఉద్యమించిన యోధుల వెలకట్టలేని త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారుప్రపంచ పటాలు పరిశీలించండిప్రజా ప్రభుత్వం పూర్తి చేసుకున్న పాలనలో పేదలు, రైతులు, మహిళలు, యువత, విద్యార్థుల సంక్షేమానికి అత్యున్నత ప్రాధాన్యతనిచ్చామని డిప్యూటీ సీఎం తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత ఆర్టీసీ ప్రయాణం, రూ. 500 కే గ్యాస్ సిలిండర్లను అందిస్తున్నట్లు తెలిపారు. ఖమ్మం జిల్లాలో మహిళలు ఉచిత ఆర్టీసీ ప్రయాణాల ద్వారా రూ. 343.44 కోట్లు ఆదా చేసుకున్నారని వివరించారురైతు భరోసా ద్వారా ఖమ్మం జిల్లాలోని 3,41,913 మంది రైతులకు రూ. 427.96 కోట్లు అందించామని, పంట రుణమాఫీ కింద 1,31,760 మంది రైతులకు రూ. 912.61



కోట్ల రుణభారం నుంచి విముక్తి కల్పించామని తెలిపారు. ఖమ్మం నగరాన్ని వరదల నుంచి రక్షించేందుకు రూ. 525.36 కోట్లతో వరద రక్షణ గోడ నిర్మిస్తున్నామన్నారు. జిల్లాలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు, ఇంజినీరింగ్, నర్సింగ్ కళాశాలలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రాజీవ్ ఆరోగ్యశ్రీని బలోపేతం చేస్తూ ఆసుపత్రులలో అత్యాధునిక వైద్య వసతులను కల్పిస్తున్నామని తెలిపారు.

## ఎల్‌నినో కాదు...ఎల్లో నిన్!

### ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే కరువు తీవ్రం
### వైసిపి అధినేత జగన్

– అమరావతి బ్యూరో : రాష్ట్రంలో ఉన్నది 'ఎల్‌నినో' ఎఫెక్ట్ కాదని 'ఎల్లో నినో ఎఫెక్ట్' అని మాజీ ముఖ్యమంత్రి వైసిపి అధినేత జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులపై పార్టీ నాయకత్వంతో గురువారం ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వల్ల వచ్చిన కరువు ప్రభుత్వ నిర్లక్ష్యంతో తీవ్రమైందని తెలిపారు. రాష్ట్రంలో 688 మండలాలకు గాను 628 మండలాల్లో కరువు ఉందని, తీవ్రమైన వర్షాభావ పరిస్థితులు సుమారు 332 మండలాల్లో కనిపిస్తున్నాయని చెప్పారు. 28 జిల్లాల్లో వర్షపాతం లోటులోనే ఉందన్నారు. అన్నమయ్య జిల్లాలో 75 శాతం, సత్యసాయి జిల్లాలో 66 శాతం, ప్రకాశం జిల్లాలో 65 శాతం, చిత్తూరు జిల్లాలో 58.5 శాతం, వైఎస్సార్ కడప జిల్లాలో 57 శాతం, తూర్పు గోదావరి జిల్లాలో 57 శాతం, మార్కాపురం జిల్లాలో 56 శాతం, నంద్యాల జిల్లాలో 56 శాతం, విశాఖపట్నం జిల్లాలోనూ 54 శాతం, అనంతపురం జిల్లాలో 51 శాతం, కర్నూల్ జిల్లాలో 50 శాతం పైచిలుకు తీవ్రమైన వర్షపాత లోటు ఉందని అన్నారు. 56.4 లక్షల



ఎకరాల్లో సాగు అయిన పంట కూడా దెబ్బతింటోందని తెలిపారు. శ్రీశైలం రిజర్వాయర్లో నీటిమట్టం

వివరాలు2లో..

### ముప్పేలేదంటున్న ట్రంప్..!

# ఏఐ స్పీడ్‌కు బ్రేక్‌లు పడతాయా?

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) అభివృద్ధి వేగం ఆపాలని టెక్ కంపెనీలఅధిపతులు పేర్కొంటున్నారు. ప్రపంచ దేశాలు ఒప్పందాలు చేసుకోవాలని ఆంత్రోపిక్ సీఈవో(డారియో అమోడీ) సూచించారు. ఆచరణలో సాధ్యమేనానని నిపుణులు సందేహం వ్యక్తం చేస్తున్నారు. ఏఏఐతో ముప్పే లేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌లైట్ తీసుకుంటున్నారు. ఏఐ అభివృద్ధిలో చైనాతో అమెరికా పోటీపడుతోందని ట్రంప్ వెల్లడించారుఅంతా కలిసి ఏఏఐని నియంత్రించాలని చైనా సూచించింది. భద్రత కోసం ఏఐ పురోగతిని కాస్త నెమ్మదింపజేయాలని ఆల్ట్ మన్ పేర్కొన్నారు. భద్రత కోసం చేసే ఈ ఖర్చు మానవాళి భవిష్యత్తుకు పెట్టే పెట్టుబడని సూచించారు. కృత్రిమ మేధస్సు వేగంగా అభివృద్ధి చెందుతుండటంతో ఐటీ, క్రియేటివిటీ ఉద్యోగాలు కోల్పోతామనే ఆందోళన ప్రపంచవ్యాప్తంగా కలకలం రేపుపతోంది. అసలు ఏఐ స్పీడ్‌కు బ్రేక్‌లు పడతాయా? చూడాల్సి ఉంది.

# యూట్యూబర్ వైష్ణవి భర్త దారుణ హత్య

నిజామాబాద్ ఆర్‌ఆర్ చౌరలో హరిబాబు అనే వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. కారులో వచ్చిన కొందరు వ్యక్తులు కత్తులతో దాడి చేసి హత్య చేసినట్లు సమాచారం. హరిబాబు యూట్యూబర్ వైష్ణవి(శ్రీవైష్ణవి) భర్తగా పోలీసులు గుర్తించారు. మార్చి 17, 2026న జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం మాదాపూర్‌లో వైష్ణవి హత్యకు గురైన ఘటనలో ఆమె భర్త హరిబాబును నిందితుడిగా ఉన్నాడు. పాత కక్షలతోనే హరిబాబు హత్య జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# సుబ్బులక్ష్మి పాట..నిర్మలమ్మ కన్నీళ్లు

మొదటి పేజి తరువాయి

అంకితభావం, వినయం, క్రమశిక్షణ, కఠోర శిక్షణ గురించి కూడా నిర్మలా సీతారామన్ ప్రస్తావించారు. ఆమె సాధించిన అపారమైన విజయాల వెనుక ఎన్నో ఏళ్ల కఠిన సాధన ఉందని తెలిపారు1916 సెప్టెంబరు 16న మధురైలో జన్మించిన ఎం.ఎస్. సుబ్బులక్ష్మి 20వ శతాబ్దపు ప్రముఖ గాయనీమణుల్లో ఒకరిగా గుర్తింపు పొందారు. 1998లో భారతరత్న పురస్కారం అందుకున్న తొలి సంగీత విద్వాంసురాలిగా ఆమె నిలిచారు. అంతకుముందు 1974లో రామన్ మెగసెసే అవార్డును అందుకున్న తొలి భారతీయ సంగీత కళాకారిణిగా రికార్డు సృష్టించారప్రపంచ పటాలు పరిశీలించండ1966లో ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో సంగీత ప్రదర్శన ఇచ్చిన తొలి భారతీయ సంగీత కళాకారిణిగానూ సుబ్బులక్ష్మి ప్రత్యేక గుర్తింపు పొందారు. 2004 డిసెంబరు 11న చెన్నైలో 88 ఏళ్ల వయసులో ఆమె కన్నుమూశారుఇదిలా ఉంటే.. సుబ్బులక్ష్మి జీవితకథ త్వరలో వెండితెరపైకి రానుంది. 'మీరా –ది ఎటర్నల్ వాయిస్' పేరుతో తెరకెక్కుతున్న బయోపిక్‌లో నటి రష్మిక మందన్న ప్రధాన పాత్రలో నటిస్తున్నారు.

# ఏకలవ్య పాఠశాల
# విద్యార్థి అనుమానాస్పద మృతి



మక్కువ (పార్వతీపురం మన్యం జిల్లా) : అనసభద్ర ఏకలవ్య మోడల్ పాఠశాల విద్యార్థి అనుమానా స్పద స్థితిలో మృతి చెందాడు. విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడ ని హాస్టల్ సిబ్బంది చెప్తుండగా, ఉపాధ్యాయులు కొట్టడం వల్లే తన కుమారుడు మృతి చెంది ఉంటాడని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. హాస్టల్ సిబ్బంది కథనం ప్రకారం... పార్వతీపురం మన్యం జిల్లా దబ్బగడ్డ పంచాయతీ పరిధిలోని అనసభద్ర ఏకలవ్య మోడల్ పాఠశాలలో సీతంపేట ఏజెన్సీ ఎర్రన్నగూడకు చెందిన సవర అర్పిత్ (12) ఏడో తరగతి చదువుతున్నాడు. గురువారం ఉదయం తొమ్మిది గంటల సమయంలో తోటి విద్యార్థులంతా అల్పాహారం తీసుకునేందుకు వెళ్లారు. అర్పిత్ టిఫిన్ చేసేందుకు వెళ్లకుండా హాస్టల్ గదిలోనే ఉండిపోయాడు. టిఫెన్ చేసిన అనంతరం విద్యార్థులు గదులకు చేరుకున్నారు. హాస్టల్ గది కిటికీ ఊచలకు టవల్ తో ఉరివేసుకున్న స్థితిలో అర్పిత్ కనిపించాడు. అపస్మారక స్థితిలో ఉన్న అర్పిత్ ను విద్యార్థులు గమనించి హాస్టల్ సిబ్బందికి, ప్రిన్సిపల్ కు సమాచారం అందించారు. హుటాహుటిన డోకిశీల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అర్పిత్ ను హాస్టల్ సిబ్బంది తీసుకెళ్లారు. పరిస్థితి విషమంగా ఉండడంతో పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించ గా, అప్పటికే విద్యార్థి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. తహశీల్దార్ భానుప్రసాద్, ఎంఇఒ శ్యాంసుందర్, ఎఎస్ఐ శ్రీనివాసరావు తన సిబ్బందితో సంఘటనా స్థలాన్ని పరిశీలించి విచారణ చేపట్టారు. ఈ ఘటనపై గిరిజన సంక్షేమ శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. పాఠశాల ప్రిన్సిపల్ సురేష్‌ను హెడ్ ఆఫీస్ కి సరెండర్ చేశారు. వార్డెన్ మల్లేశ్వరరావుని డిస్మిస్ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయిమా కుమారుడికి ఆత్మహత్య చేసుకొనే అవసరం లేదు : విద్యార్థి తల్లిదండ్రులతమ కుమారుడికి ఆత్మహత్య చేసుకొనే అవసరం లేదని విద్యార్థి తల్లిదండ్రులు సవర చామంతి, రాంబాబు చెప్పారు. ఉదయం అల్పాహా రంగా ఉప్మా పెట్టారని, అది తినకపోవడం వల్ల ఉపాధ్యాయులు కొట్టడంవల్లే మృతి చెంది ఉంటాడని రాంబాబు అనుమానం వ్యక్తం చేశారు.

# యూపీఐ ఛార్జీల నిర్ణయంపై నిరసన

మొదటి పేజి తరువాయి

కాదంటూ కేంద్ర ఆర్థిక శాఖ ఇచ్చిన స్పష్టతను లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తోసిపుచ్చారు. దీనిని ముమ్మాటికీ 'యుపిఐ పన్నే' అని పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒత్తిడికి ప్రధాని లొంగిపోయారని, అమెరికన్ మల్టీ నేషనల్ కంపెనీల జేబులు నింపేందుకే స్వదేశీ డిజిటల్ వ్యవస్థను బలహీనపరుస్తున్నారని రాహుల్ విమర్శించారు. దీన్ని అమలు చేస్తే భారత ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా నష్టపోతుందని హెచ్చరించారు. కేంద్రం తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. చర్చా లేదు.. ఆమోదం అంతకన్నాలేదు : కాంగ్రెస్‌పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో యుపిఐ ఛార్జీల విధింపు నిర్ణయాన్ని కాంగ్రెస్ ఆమోదించదని బిజెపి పేర్కొంది. దీంతో రాజకీయ దుమారం రేగింది. ఈ నిర్దిష్ట ప్రతిపాదనను కమిటీ ముందు ఉంచనూలేదని, ఆమోదించనూ లేదని కాంగ్రెస్ పార్టీ గురువారం తీవ్రంగా తోసిపుచ్చింది. యుపిఐ పన్ను నిర్ణయంపై వెల్లువెత్తిన వ్యతిరేకత నుంచి దృష్టి మళ్లించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ విమర్శించారు. అమెరికా కంపెనీలను, డొనాల్డ్ ట్రంప్‌ను సంతృప్తిపరిచేందుకే ఈ యుపిఐ పన్ను నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. గోప్యంగా ఉండాల్సిన పార్లమెంటరీ కమిటీల చర్చలను ప్రభుత్వం రాజకీయ లబ్ధి కోసం వాడుకోవడం దురదృష్టకరమని కాంగ్రెస్ ఎంపి మనీష్ తివారీ అన్నారు. అక్టోబర్ 15 నుంచి అమల్లోకి రానున్న ఎండిఆర్ కు సంబంధించి రేటు, పరిమాణం, రుసుము, పరిమితులు, మినహాయింపు స్లాబ్‌లతో సహా ఏ నిర్దిష్ట ప్రతిపాదననూ కమిటీ ముందు ఉంచలేదని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే చిరువ్యాపారులు యుపిఐ లావాదేవీలను నిరాకరిస్తున్నారు. దీంతో మళ్లీ పెద్ద ఎత్తున నగదు అవసరం పడుతుందని, ఆర్థిక వ్యవస్థపై భారం తప్పదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

### నీట్-ఎస్ఎస్ అర్హత పర్సంటైల్

# 30 శాతానికి తగ్గింపు

### 1 సుప్రీంకోర్టులో కేంద్రం అంగీకారం




న్యూఢిల్లీ : నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్-సూపర్ స్పెషాలిటీ (ఎన్ఇఇటి-ఎస్ఎస్) సీట్ల కోసం అర్హత పర్సంటైల్‌ను ప్రస్తుతం ఉన్న 50 శాతం నుంచి 30 శాతానికి తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం గురువారం సుప్రీంకోర్టులో అంగీకరించింది. అదే సమయంలో, తమిళనాడుకు సంబంధించిన 40 ఖాళీ ఇన్-సర్వీస్ సీట్లను రాష్ట్రానికి తిరిగి ఇచ్చేందుకు కూడా కేంద్రం ఒప్పుకుంది. అందుబాటులో ఉన్న సూపర్ స్పెషాలిటీ సీట్లు ఖాళీగా ఉండిపోకుండా, శిక్షణ సామర్థ్యాన్ని సమర్థంగా వినియోగించుకునేందుకు, సంబంధికులతో సంప్రదించిన మీదట నీట్-ఎస్ఎస్ అర్హత పర్సంటైల్‌ను ప్రతిపాదిత ప్రత్యేక స్ట్రే వేకెన్సీ రౌండ్ కోసం 50వ పర్సంటైల్ నుంచి 30వ పర్సంటైల్‌కు తగ్గిస్తున్నామని జస్టిస్ పిఎస్ నరసింహ నేతృత్వంలోని ధర్మాసనం ముందు దాఖలు చేసిన కేంద్ర ప్రభుత్వ నోట్‌లో పేర్కొన్నారు. దీంతో, నీట్-ఎస్ఎస్‌లో 30వ పర్సంటైల్ లేదా అంతకంటే ఎక్కువ స్కోరు సాధించిన అభ్యర్థులు ఈ ప్రత్యేక స్ట్రే వేకెన్సీ రౌండ్‌లో పాల్గొనేందుకు అర్హులవుతారు. నీట్-ఎస్ఎస్ కౌన్సెలింగ్ రెండో రౌండ్ పూర్తయిన అనంతరం ప్రస్తుతం 1,857 సూపర్ స్పెషాలిటీ సీట్లు ఖాళీగా ఉన్నట్టు కేంద్రం తన నోట్‌లో పేర్కొంది.

# ఎల్‌నినో కాదు...ఎల్లో నిన్!

మొదటి పేజి తరువాయి

862 అడుగులకు పడిపోయిందన్నారు. రాయలసీమలో అన్ని రిజర్వాయర్లు కూడా డెడ్ స్టోరేజీకి దగ్గర్లోకి చేరాయని అన్నారు. ప్రభుత్వ మాటలు నమ్మి సాగులోకి దిగిన రైతులు ఎకరాకు రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకు నష్టపోయారని తెలిపారు. ప్రభుత్వం తీరుతో రైతులకు అన్నీ కష్టాలే ఎదురవుతున్నాయని, ఉచిత పంటల బీమా రక్షణ లేకుండా పోయిందని, శ్రీశైలం నుంచి రాయలసీమకు సకాలంలో నీళ్లు ఇవ్వలేదని అన్నారు. విద్యుత్ ఉత్పత్తి కోసం నీటిని వదిలేశారని, పులిచింతల ఎగువ, దిగువన తెలంగాణలో అనధికారికంగా లిఫ్ట్ పెట్టారని, అయినా చంద్రబాబు నోరు మెదపడం లేదని విమర్శించారు. పోలవరం ఎత్తులోనూ రాజీ పడ్డారని, తద్వారా రాష్ట్రానికి నష్టం జరుగుతోంద న్నారు. రావాల్సిన నీటి నిల్వను వదులుకుంటున్నారని, గతంలోనే ఉన్న పుష్కర, పురుషోత్తపట్నం లిఫ్టులను ఆపరేట్ చేసి తానే నీళ్లు తెచ్చినట్టుగా టిడిపి ప్రభుత్వం ప్రచారం చేసుకుంటోందని అన్నారు. జూన్, జూలై, ఆగస్టు వరుసగా వర్షపాతం లోటు స్పష్టంగా కనిపిస్తున్నా ప్రభుత్వంలో స్పందన లేదన్నారుకరువు మండలాలను ప్రకటించారైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం వెంటనే కరవు మండలాలు ప్రకటించాలని జగన్‌మోహన్‌రెడ్డి కోరారు. రైతులకు ఉచిత పంటల బీమాను వెంటనే పునరుద్ధరించాలని, రైతుల నుంచి వసూలు చేసిన ప్రీమియంను రైతులకు ఇవ్వాలని కోరారు. గతంలో ఎగ్గొట్టిన రూ.3 వేల కోట్ల పంటల బీమా పరిహారాన్ని కూడా వెంటనే ఇవ్వాలని అన్నారురైతులకు మద్దతుగా నిలబడతారైతులకు మద్దతుగా లోతైన అధ్యయనం చేస్తామని, వారి సమస్యల పరిష్కారానికి తగిన కార్యాచరణ రూపొందిస్తామని జగన్ అన్నారు. సమస్యలపై అధికారులకు వినతి పత్రాలు ఇచ్చే కార్యక్రమం చేపడతామన్నారు. ఈ సమావేశంలో వైసిపి రీజినల్ కోఆర్డినేటర్లు వైవి సుబ్బారెడ్డి, బొత్స సత్యనారాయణ, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, గుడివాడ అమర్‌నాథ్, స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి, పార్టీ వ్యవసాయ విభాగం ప్రధాన కార్యదర్శి ఎం.వి.ఎస్.నాగిరెడ్డి, ఎమ్మెల్యేలు ఎంపిలు పాల్గొన్నారు.

# మోదీకి అండగా నిలవాలని చంద్రబాబు పిలుపు

మొదటి పేజి తరువాయి

ముఖ్యమంత్రి వెల్లడించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."కాశీ క్షేత్రం ప్రధాని నరేంద్ర మోదీ కర్మ భూమి. కాశీ పుణ్యక్షేత్రం నుంచి నరేంద్ర మోదీ మూడుసార్లు లోక్‌సభకు ఎన్నికయ్యారు. ఇక్కడి ప్రజలు వారణాసికి నేతను ఎన్నుకోవడమే కాదు... దేశానికి ఓ లీడర్‌ను అందించారు. ప్రధాని నరేంద్ర మోదీ భారత్‌ను అభివృద్ధి చెందిన దేశాల సరసన చేరుస్తున్నారు. ఎఖూ అనేది అభివృద్ధి మంత్రం... ఈ మంత్రంతో దేశం అభివృద్ధి చెందుతోంది. ఎ అంటే వాద్నగర్, ఖ అంటే కాశీ, ూ అంటే సెప్టెంబర్. ప్రజలకు సేవ చేస్తే.. దేశానికి సేవ చేయడమేనని ప్రధాని నరేంద్ర మోదీ నమ్ముతారు. ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు. 80 కోట్ల మంది ప్రజలకు ఉచితంగా ఆహార ధాన్యాలు అందుతున్నాయి. జేజేఎం, అమృత్ వంటి పథకాల ద్వారా 4 కోట్ల ఇళ్లకు తాగునీటి సౌకర్యం కల్పించారు. తాగునీటి కోసం ఎవ్వరూ ఇబ్బంది పడకూడదనేది ప్రధాని కల. ఇవి కేవలం అంకెలు మాత్రమే కాదు... ఈ అంకెలు వెనుక పేద, మధ్య తరగతి కుటుంబాల అభివృద్ధి-సంక్షేమం ఉంది. పీఎం కిసాన్ కింద 11 కోట్ల మంది రైతులు లబ్ది పొందుతున్నారు... ఇందులో ఎలాంటి మధ్యవర్తులు లేరు. నేరుగా రైతుల ఖాతాలకే నగదును జమ చేస్తున్నారు."అని ముఖ్యమంత్రి అన్నారు.కోవిడ్ వ్యాక్సిన్ తో 140 కోట్ల ప్రజలను కాపాడార"ప్రపంచంలోని వివిధ దేశాలు సంక్షోభంలో కూరుకుపోతున్న సందర్భంలో నరేంద్ర మోదీ దేశానికి మంచి నాయకత్వం అందించారు. 140 కోట్ల మంది భారతీయులను కాపాడారు... వారికి ఇబ్బందులు కలగకుండా చేశారు. 200 కోట్ల కోవిడ్ వ్యాక్సిన్ డోసులను ఉత్పత్తి చేసేలా ప్రోత్సహించిన ప్రధాని నరేంద్ర మోదీ కరోనా బారి నుంచి ప్రజలను కాపాడారు. 101 దేశాలకు కోవిడ్ వ్యాక్సిన్లను ఉచితంగా సరఫరా చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. విశ్వ మానవాళి సంక్షేమం కోసం డబ్బులు గురించి ఎలాంటి ఆలోచన చేయకుండా కోవిడ్ వ్యాక్సిన్లను నరేంద్ర మోదీ ఉచితంగా వివిధ దేశాలకు అందించారు. ఆత్మనిర్భర్ భారత్, వోకల్ ఫర్ గ్లోబల్ ఇలాంటి విధానాలతో మేకిన్ ఇండియా కాన్సెప్ట్ బలోపేతం అయ్యేలా చేశారు. గతంలో డిఫెన్స్ పరికరాలను దిగుమతి చేసుకునేవాళ్లం.. కానీ ఇప్పుడు ఎగుమతి చేసే స్థాయికి చేరాం. టెక్నాలజీని పూర్తి స్థాయిలో అర్థం చేసుకున్న ఏకైక ప్రధాని నరేంద్ర మోదీ మాత్రమే. స్పేస్, డ్రోన్, క్వాంటం, సెమీ కండెక్టర్ టెక్నాలజీస్ వంటి వాటితో పాటు... రోబోటిక్స్ వంటి వాటిని ప్రధాని మోదీ అర్థం చేసుకోగలరు.. వాటి వల్ల యువతకు లబ్ది చేకూర్చగలరు. గతంలో యువత ఉద్యోగాల మీద ఆధారపడేవాళు ౢ. కానీ ప్రధాని దూరదృష్టితో 2.20 లక్షల స్టార్టప్ ల ద్వారా యువతే ఉద్యోగాలు కల్పించే స్థాయికి చేరుకున్నారు. ఉద్యోగాలు చేసే స్థాయి నుంచి ఉద్యోగాలు కల్పించే స్థాయికి యువత చేరారంటే దానికి ప్రధాని నరేంద్ర మోదీనే కారణం. అద్భుతమైన స్టార్టప్ ఎకో సిస్టం కలిగిన దేశాల్లో భారత్ మూడో స్థానంలో ఉంది. మహిళా సంక్షేమం, సాధికారత కోసం ప్రధాని చేస్తున్న కృషి అపూర్వం.. భేటీ బచావో-భేటీ పడావో, లక్పతీ దీదీ వంటి పథకాలే దీనికి నిదర్శనం. ఉజ్వల పథకం క్లీన్ ఫ్యూయల్ అందిస్తుంది.. ముద్ర పథకం పెట్టుబడి సమకూరుస్తుంది.. స్వయం సహాయక సంఘాలు నమ్మకాన్ని పెంచుతున్నాయి. నారీ శక్తి అధినియం ద్వారా చట్టసభల్లో 33 శాతం మహిళా రిజర్వేషన్లు



ఇవ్వబోతున్నారు.. ఇది గేమ్ ఛేంజర్ కాబోతోంది."అని సీఎం చంద్రబాబు చెప్పారుతిరుగులేని శక్తిగా భారత్"ప్రపంచం ముందు భారత్ ను తిరుగులేని శక్తిగా నిలబెడడానికి కారణం ప్రధాని మోదీ. ఇటీవలే బ్రిక్స్ సదస్సును కూడా సమర్థవంతంగా నిర్వహించారు. వివిధ దేశాల అధినేతలు మన ప్రధాని నాయకత్వంపై నమ్మకాన్ని వ్యక్తం చేశారు. ఎవరైనా దేశంపై దాడి చేయాలంటే భయపడేలా చేశారు... ఆపరేషన్ సింధూర్ ద్వారా ధీటైన జవాబుతో భారత్ శక్తిని ప్రపంచానికి చాటి చెప్పారు. ఆపరేషన్ సింధూర్ ను నిర్వహించిన రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌ను అభినందిస్తున్నాను. నేను కూడా వామపక్ష తీవ్రవాదాన్ని ఎదుర్కొన్నాను.. నన్ను నక్సలైట్లు టార్గెట్ చేశారు... వారికి నేనూ బాధితుణ్ణే. కానీ ఇప్పుడు దేశంలో వామపక్ష తీవ్రవాదాన్ని రూపుమాపారు... దటీజ్ నరేంద్ర మోదీ. దేశం మొత్తానికి ఒకే పవర్ గ్రిడ్ ఏర్పాటు చేసిన ఘనత ప్రధాని నరేంద్ర మోదీదే. దేశంలో కనెక్టివిటీ పెంచారు. భిన్న సంస్కృతులు, భిన్న భాషలు దేశంలో ఉన్నాయి.. కానీ దేశాభివృద్ధి, ఆత్మనిర్భరత అనేదే మన లక్ష్యం. సుస్థిరత వల్లే ఇది సాధ్యమవుతుంది. సుస్థిరత వల్ల నమ్మకం పెరుగుతుంది.. నమ్మకం వల్ల పెట్టుబడులు వస్తాయి.. పెట్టుబడులు వల్ల ఉద్యోగాలు సమకూరుతాయి.. అభివృద్ధి జరుగుతుంది. ఉద్యోగాల వల్ల ప్రజలకు మేలు జరుగుతుంది. వందే భారత్ రైళ్లను ప్రారంభించారు.. బుల్లెట్ ట్రైన్లు రాబోతున్నాయి. నదుల అనుసంధానం మాత్రమే ఇంకా పెండింగులో ఉంది... ఈ నదుల అనుసంధానం ప్రధాని నరేంద్ర మోదీ ద్వారానే సాధ్యమవుతుంది. బ్రహ్మపుత్ర, గంగ, మహానది, కావేరి, గోదావరి నదులను అనుసంసంధానం చేస్తే భారత్ అన్ స్టాపబుల్. 25 ఏళ్ల పాటు కంటిన్యూగా పాలనలో ఉండడం మామూలు విషయం కాదు. దేశంలో.. ప్రపంచంలో కూడా ఈ విధంగా రాజ్యాంగ పదవిలో ఉండడం సాధ్యం కాదు. ప్రధాని నరేంద్ర మోదీ సమాజాన్ని చదివారు... చాలా నేర్చుకున్నారు... దానికి అనుగుణంగా పాలన చేపట్టారు. 2003లో గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉండగా నరేంద్ర మోదీ వైబ్రంట్ గుజరాత్ అనే కార్యక్రమం నిర్వహించారు.. ఇప్పుడది గ్లోబల్ బ్రాండ్ గా మారింది. నరేంద్ర మోదీ సారథ్యంలో అభివృద్ధి పట్టణాలకే కాదు... గ్రామీణ ప్రాంతాలకు చేరింది. సబ్ కా సాత్.. సబ్ కా వికాస్.. సబ్ కా విశ్వాస్.. సబ్ కా ప్రయాస్ ఇదే ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యం."అని ముఖ్యమంత్రి అన్నారుత్రేతాయుగం.... కలియుగం..."కోట్లాది భక్తులు మహా కుంభమేళాకు వారణాసి వచ్చారు. మహా కుంభమేళాను యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ అద్భుతంగా నిర్వహించారు. సుదీర్ఘ కాలంగా పెండింగులో ఉన్న అయోధ్య రామ మందిరం నిర్మాణాన్ని పూర్తి చేశారు. కలగా ఉండే రామ మందిర నిర్మాణాన్ని నరేంద్ర మోదీ నిజం చేశారు. త్రేతాయుగ దైవమైన శ్రీరాముని జన్మస్థలం అయోధ్యలో కలియుగ దైవం వేంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించాలని భావిస్తున్నాం. వెంకన్న ఆలయ నిర్మాణానికి 10 ఎకరాలు కేటాయించాలి."అని సీఎం చంద్రబాబు యూపీ ముఖ్యమంత్రిని కోరారు.సభికులను ఇన్‌వాల్వ్ చేస్తూ సాగిన చంద్రబాబు ప్రసంగంసీఎం చంద్రబాబు హిందీలో తన ప్రసంగాన్ని ప్రారంభించడంతో సభికుల్లో ఉత్సాహం నెలకొంది. ప్రసంగం మొత్తం సభికులను ఇన్‌వాల్వ్ చేస్తూ సాగడంతో పలుమార్లు పెద్ద ఎత్తున చప్పట్లు, హర్షధ్వానాలు వినిపించాయి. రామజన్మభూమి నుంచి ఆపరేషన్ సింధూర్ వరకు వివిధ అంశాలను ప్రస్తావిస్తూ, ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం సాధిస్తున్న ప్రగతితో పాటు ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం అందిస్తున్న సహకారాన్ని కూడా ఆయన వివరించారు. ఆజ్ మే కాశీకే పవిత్ర ధర్తీ పర్ ఖడా హూ... యే మేరేలియే గర్వ్ కా క్షణ్ హై అంటూ సీఎం చంద్రబాబు హిందీలో తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ఇక ప్రసంగం మధ్య మధ్యన దేశ్ బదల్ రహా హై, దేశ్ ఆగే బఢ్ రహా హై, నయా భారత్ హై.... ఆత్మ నిర్భర్ భారత్ హై అంటూ వ్యాఖ్యానించారు. చివరిలో ఏక్ భారత్, శ్రేష్ట్ భారత్, వికసిత్ భారత్... యహీ హమారా సంకల్ప్ హై అంటూ ముఖ్యమంత్రి తన ప్రసంగాన్ని ముగించారు. ముఖ్యమంత్రి ప్రసంగానికి సభికుల నుంచి అతిథుల నుంచి ప్రశంసలు లభించాయి. తన ప్రసంగం ప్రారంభానికి ముందు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చంద్రబాబును ప్రత్యేకంగా అభినందించారు. చంద్రబాబు చాలా అద్భుతంగా మాట్లాడారు... వెరీ వెల్.. వెరీ వెల్ అంటూ ప్రశంసించారు. చంద్రబాబు ప్రసంగానికి చప్పట్లతో అభినందనలు తెలపాలని సభికులను కోరారు. దీంతో రుద్రాక్ష్ కన్వెన్షన్ సెంటర్ హర్షధ్వానాలతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో చంద్రబాబు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో తన కుటుంబానికున్న అనుబంధాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. తన తండ్రి, దివంగత రామ్‌విలాస్ పాశ్వాన్‌కు చంద్రబాబు అత్యంత సన్నిహితుడని, తన తండ్రి కష్టసుఖాల్లో ఆయనకు అండగా నిలిచారని గత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు.ప్రత్యేక పూజలు..వారణాసి-వాద్నగర్ సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కాశీ విశ్వనాథుడిని కేంద్ర మంత్రులు రాజ్ నాథ్ సింగ్, చిరాగ్ పాశ్వాన్, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పవిత్ర జలాలతో కాశీ విశ్వేశ్వరుణ్ణి అభిషేకించారు.



ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

శుక్రవారం ,సెప్టెంబర్,18, 2026

www.trinetnews.com

# శాసనసభ ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించిన తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 17:**

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా శాసనసభ ఆవరణలో జాతీయ జెండాను తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆవిష్కరించారు. ముందుగా జాతిపిత మహాత్మాగాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్, తెలంగాణ తల్లి విగ్రహాలకు పూలమాలలు వేసి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసనమండలి కార్యదర్శి డా. వి నరసింహా చార్యులు, శాసనసభ కార్యదర్శి రేండ్ల తిరుపతి, లెజిస్లేచర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# వినాయకుడు..సర్వదేవతా స్వరూపుడు : డా.కె.ధర్మారావు



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 17:**

వినాయకుడు..సర్వదేవతా స్వరూపుడు అని సమీకృత అంతర్జాతీయ తెలుగు సాంస్కృతిక సారస్వత సంఘం వ్యవస్థా పక అధ్యక్షులు సంస్కృతిరత్న డా.కె. ధర్మారావు అన్నారు. బర్కత్ పురలోని సంస్థ కార్యాల యంలో ఇట్ క్లా, ఫాస్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నా యి. ఈ సందర్భంగా వినాయకుడికి ధర్మారావు ప్రత్యేక పూజలు నిర్వహించా రు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. స్వచ్ఛమైన మనసుతో, మంచి హృద యంతో శ్రీ గణపతిని ఆరాధిస్తే, ఆయన మన ప్రతి మంచి కార్యాన్ని విజయవం తం చేసి, అన్ని విఘ్నాలను తొలగిస్తా డని తెలిపారు. సమస్త విఘ్నాలను తొల గించి, శుభాలను చేకూర్చే ప్రథమ పూజ్యుడు మన గణపతి అని, ఏ పూజ, ఏ కార్యం ప్రారం భించినా ముందుగా వినాయ కుడిని స్మరించుకోవడం మన సనాతన సంప్రదాయం, ఆయన రూపం, గుణాలు అన్నీ మంగళ కరమైనవే అన్నా రు. ఈ కార్యక్ర మంలో సంస్థల సభ్యులు, తదిత రులు వినాయకుని పూజలో పాల్గొన్నారు.

# కింగ్ స్టార్ యూత్ అసోసియేషన్ కార్యక్రమంలో దీపక్ జాన్ అన్న ముఖ్య అతిథిగా సికింద్రాబాద్ డీసీసీ అధ్యక్షుడు హాజరు

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 17:**


మాణికేశ్వరి నగర్‌లోని కింగ్ స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి సికింద్రాబాద్ డీసీసీ అధ్యక్షుడు దీపక్ జాన్ అన్న ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో సికింద్రాబాద్ డీసీసీ కార్యదర్శి బోధాస్ నర్సింహ, వెంకటేష్, సుదర్శన్, గోవింద్, నరేష్, శివరాజ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.
కింగ్ స్టార్ యూత్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక యువకులు కలిసి కార్యక్రమాన్ని నిర్వహించారు. పలువురు స్థానికులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ఎన్నికల అఫిడవిట్ లో కల్వకుంట్ల ముఠా అడ్డంగా దొరికిపోయింది త్యాగాల పునాదుల మీద కల్వకుంట్ల కుటుంబం లక్ష కోట్ల ఆస్తులను దోచుకుంది

**-రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**




TEN RUPEES
ANNEXURE - I
AFFIDAVIT TO BE FURNISHED BY CANDIDATE ALONGWITH NOMINATION PAPER

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 17:**

ఎన్నికల అఫిడవిట్ లో కల్వకుంట్ల ముఠా అడ్డంగా దొరికిపోయిందని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. సున్నా ఎకరాల నుండి వేల కోట్ల విలువైన ఆస్తులకు ఎదిగిన భూ బకాసురుడు కేసీఆర్ అని మంత్రి విమర్శించారు. తనకు ఒక్క ఎకరం కూడా భూమి లేదని 2004 కరీంనగర్ లోక్ సభ ఎన్నికల అఫిడవిట్లో తెలిపిన కేసీఆర్ కు ఇప్పుడు వేల కోట్ల విలువైన భూములు ఎలా వచ్చాయని మంత్రి ప్రశ్నించారు. కేసీఆర్ పుట్టుకతోనే వందల ఎకరాలు భూస్వామ్య కుటుంబంలో జన్మించారంటూ బీఆర్ఎస్ పార్టీ నేతలు చేస్తున్న వ్యాఖ్యలకు ఎక్స్ వేదికగా మంత్రి పొంగులేటి కౌంటర్ ఇచ్చారు. గతంలో కేసీఆర్ ఎన్నికల అఫిడవిట్ ను ఎక్స్ లో షేర్ చేస్తూ.. తెలంగాణ ఉద్యమ సమయంలో, ఆ తరువాత అధికారంలో ఉన్న పదేండ్లలో కేసీఆర్కు భూములు భారీగా పెరిగిన విషయం, స్వయంగా కేసీఆర్ సమర్పించిన ఎన్నికల అఫిడవిట్ల ద్వారా స్పష్టమవుతుందన్నారు.
బొంకుతున్నా కేటీఆర్ బీఆర్ఎస్ పదేండ్లు అధికారంలో ఉన్నప్పుడు, తెలంగాణ ఉద్యమకారులకు అప్పులు మిగిలితే కేసీఆర్ కుటుంబానికి మాత్రం లక్షల కోట్ల విలువైన ఆస్తులు ఎలా వచ్చాయని మంత్రి నిలదీశారు. ఇదంతా ప్రభుత్వ, పేదల, దళితుల అసైన్డ్ భూములను దోచుకోవడం ద్వారానే కదా అని ప్రశ్నించారు. ఉద్యమకారుల త్యాగాల పునాదుల మీద కల్వకుంట్ల కుటుంబంలక్షల కోట్ల ఆస్తులను అక్రమంగా సంపాదించుకుంటే డ్రామారావు (కేటీఆర్) మాత్రం పుట్టుకతోనే కేసీఆర్కు వందల ఎకరాలు ఉన్నాయని బొంకుతున్నారని మండిపడ్డారు. ఎన్నికల అఫిడవిట్లో తప్పులు రాసి మోసం చేసారా? లేక, ప్రజలకు అబద్దాలు చెప్తున్నారా అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిలదీశారు.

# తెలంగాణ క్రీడా శక్తిని మరింత బలోపేతం చేద్దాం ఎల్. బి.స్టేడియంలోఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 17:**

తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలను గురువారం ఎల్ బీ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వైస్ చైర్మన్ అండ్ ఎండీ డాక్టర్ ఏ. సోనీబాలా దేవి, ఐఎఫ్ఎస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ గత రెండున్నర సంవత్సరాలుగా రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి అనేక వినూత్న కార్యక్రమాలను చేపట్టిందని తెలిపారు. క్రీడాకారుల అవసరాలకు అనుగుణంగా పలు కీలకమైన, క్రియాశీలక కార్యక్రమాలను అమలు చేస్తూ స్పోర్ట్స్ అథారిటీ క్రీడాకారులకు మరింత చేరువవుతోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో క్రీడా ప్రతిభను వెలికితీయడం, యువతను క్రీడల వైపు ఆకర్షించడం, క్రీడాకారులకు మెరుగైన శిక్షణ, సదుపాయాలు అందించడం లక్ష్యంగా స్పోర్ట్స్ అథారిటీ చేపడుతున్న వివిధ కార్యక్రమాలను ఆమె వివరించారు.
ఎన్నో పోరాటాలు, త్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని, రాష్ట్రం అన్ని రంగాల్లో ముందంజలో నిలిచినట్టే క్రీడారంగంలోనూ దేశంలో అగ్రగామిగా ఎదగాల్సిన అవసరం ఉందని డాక్టర్ సోనీబాలా దేవి అన్నారు. ఈ లక్ష్య సాధనకు క్రీడా సమాజం మొత్తం చిత్తశుద్ధితో సమష్టిగా కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ అధికారులు, కోచ్‌లు, సిబ్బంది, క్రీడాకారులు, తల్లిదండ్రులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# జీహెచ్ఎంసీలో తాగు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు ప్రధాన కార్యాలయంలో తాగు నీటి కటకట

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 17:**

మూడు ముక్కలైన జీహెచ్ఎంసీలో రోజుకో కుంభకోణం, పూటకో అక్రమం బయటపడుతూ, ఖజానాలోని నిధులు అక్రమార్కుల జేబుల్లోకి చేరుతున్నా పట్టించుకోని జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఉన్నతాధికారులు కనీసం తమ కోసం, తమ కింది స్థాయి సిబ్బంది కోసం స్వచ్ఛమైన తాగు నీటిని అందుబాటులోకి తీసుకురావాలన్నవిషయాన్నిఏమాత్రంపట్టించుకో వడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. జీహెచ్ఎంసీకి జలమండలి నుంచి వాటర్ కనెక్షన్లు ఉన్నా, వాటిని తాగు నీటిగా వినియోగించే వారి సంఖ్య చాలా తక్కువగా ఉంటున్నది. జీహెచ్ఎంసీలో ఆర్థిక సంక్షోభం తలెత్తకముందు, కరోనా విపత్కర పరిస్థితులకు ముందు ప్రతి విభాగం, ప్రతి అంతస్తులో మినరల్ వాటర్ను ఉన్నతాధికారులు, సిబ్బంది, సందర్శకులంటూ తారతమ్యం లేకుండా తాగు నీటిని అందుబాటులోకి ఉంచేవారు. కానీ ఇప్పుడు జీహెచ్ఎంసీలో తాగునీటి కటకట నెలకొనడంతో అధికారులు, సిబ్బంది దాహం దాహం అంటూ అల్లాడిపోతున్నారు. హైదరాబాద్ మహానగర పాలక సంస్థ కొన్ని విభాగాలకు మినరల్ వాటర్ బబుల్స్ సప్లై అవుతుండగా, వాటికి ఆయా విభాగాల అధిపతులే బిల్లులు చెల్లించి తెప్పించుకుంటున్నట్లు సమాచారం. జీహెచ్ఎంసీ పరిధిలో ప్రస్తుతం ఇంటింటి చెత్త సేకరణ, డంపింగ్ యార్డుకు తరలించడంతో పాటు చెత్తను సైంటిఫిక్గా ల్యాండీ ఫీల్ చేసేలా 14 ఏళ్ల క్రితం ఒప్పందం చేసుకున్న రాంకీ సంస్థ కొంతకాలం క్రితం రాంకీ సస్టైనబుల్ పేరిట ప్రతి అంతస్తులో ప్రత్యేక ఏర్పాట్లలో తాగు నీటిని అందుబాటులోకి తెచ్చింది. తొలుత బాగానే మినరల్ వాటర్గా గొంతు తడిపిన ఈ నీటిలో ప్రస్తుతం నాణ్యత పెద్దగా కనిపిం చకపోవడంతో పాటు రకరకాల వాసనలు వస్తుండడంతో ఆ నీటినిసేవించేందుకుసిబ్బంది భయపడుతున్నారు. ఇక, నాలుగో తరగతికి చెందిన ఉద్యోగులు మధ్యాహ్నం భోజనం తర్వాత గత్యంతరం లేక రాంకీ సస్టైనబుల్ వాటర్నే సేవిస్తూ రకరకాల ఆరో గ్యపరమైన సమస్యలను ఎదుర్కుంటున్నట్లు సమాచారం.



కొందరికే పరిమితమైన మినరల్ వాటర్ సప్లై
ట్యాంక్ బండ్ సమీపంలోని జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో కొందరు అధికారు లకే మినరల్ వాటర్ సప్లై జరుగుతున్నదని సిబ్బంది ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా జీహె చ్ఎంసీ పరిధిలోని ప్రజలకు మౌలిక ఏర్పాట్ల ను అందించాల్సిన బాధ్యత జీహెచ్ఎంసీపై ఉన్నా, ప్రధాన కార్యాలయంలో సందర్శ కులకు కనీసం తాగునీరు అందుబాటులో లేదు. బయటి నుంచి వివిధ రకాల పనుల మీదు ప్రధాన కార్యాలయానికి రాకపోకలు సాగిస్తున్న సందర్శకులకు దాహం వేస్తే వాటర్ బాటిల్ కొనుగోలు చేసి తాగాల్సిన పరిస్థితి నెలకొన్నది. రాంకీ సంస్థ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద ప్రతి అంతస్తు లో తాగునీటి యంత్రాలను ఏర్పాటు చేసినా, వాటిలో నుంచి వస్తున్న నీటిలో స్వచ్ఛత ఎంత, కనీసం పరిశుభ్రమైన నీరు సరఫరా అవుతుందా అనే విషయాన్ని కూడా పట్టిం చుకునే నాథుడే లేదు. ఈ క్రమంలో కొందరు అధికారుల ఛాంబర్లలో మాత్రమే చిన్న సైజు మినరల్ వాటర్ బాటిల్స్ దర్శనమిస్తున్నాయి. నగరవాసుల అవసరాలు, కనీసం ప్రధాన కార్యాలయానికి వచ్చే సందర్శకు లకు తాగునీరు వంటివి అందుబాటులోకి తెస్తూ, పేరుకు తగ్గట్టుగా మౌలిక వసతుల కల్పనలో పురోగమనం చెందాల్సిన జీహెచ్ఎంసీలో ఇష్టారాజ్యనిర్ణయాలు, తరుచూ బయటపడుతున్న అక్రమాలు, అవకతవ కలు, అధికారుల అక్రమార్జనలు వంటి విషయాలతో తిరోగమనం చెందుతున్నదనే వాదనలున్నాయి.

# భారత్‌లో 51వ డాప్లర్ వాతావరణ రాడార్ ప్రారంభం మిషన్ మౌసంతో వాతావరణ సన్నద్ధత మరింత బలోపేతం

**2014లో 14 రాడార్లు.. ఇప్పుడు 51 --- మరో 40 ఏర్పాటుకు ప్రణాళిక**

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 17:**

ఒడిశాలోని సంబల్‌పూర్‌లో భారతదేశపు 51వ అత్యాధునిక డాప్లర్ వాతావరణ రాడార్‌ను కేంద్ర భూ విజ్ఞాన శాస్త్రాల శాఖ సహాయ మంత్రి డా. జితేంద్ర సింగ్ వర్చువల్‌గా ప్రారంభించారు. ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.
సంబల్‌పూర్‌లో ఏర్పాటు చేసిన ఈ రాడార్ ద్వారా పశ్చిమ ఒడిశాతో పాటు దక్షిణ జార్ఖండ్, ఉత్తర ఛత్తీస్‌గఢ్, ఉత్తర ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలు, పశ్చిమ బెంగాల్ పరిసర ప్రాంతాల్లో వాతావరణ పరిస్థితులను మరింత సమర్థంగా పర్యవేక్షించేందుకు అవకాశం కలుగుతుందని మంత్రి తెలిపారు.
2014లో దేశవ్యాప్తంగా కేవలం 14 డాప్లర్ వాతావరణ రాడార్లు మాత్రమే ఉండగా, ప్రస్తుతం వాటి సంఖ్య 51కు చేరిందని డా. జితేంద్ర సింగ్ వెల్లడించారు. 'మిషన్ మౌసం'లో భాగంగా మరో 40 రాడార్లను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని, దీంతో మొత్తం సంఖ్య సుమారు 81కు చేరనుందని తెలిపారు.



ఉరుములు, మెరుపులు, భారీ వర్షాలు, తుఫానులు వంటి తీవ్ర వాతావరణ పరిస్థితులను ముందుగానే గుర్తించి ప్రజలకు సకాలంలో హెచ్చరికలు అందించడంలో ఈ రాడార్లు కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు.
స్థానిక స్థాయిలో మరింత ఖచ్చితమైన వాతావరణ అంచనాలను అందించేందుకు ఆటోమేటిక్ వాతావరణ కేంద్రాలు, వర్షపాతం కొలిచే పరికరాలు, రేడియోసోండ్ స్టేషన్లు, మైక్రోవేవ్ రేడియోమీటర్లను కూడా విస్తృతంగా ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.
ఒడిశాలో బాలాసోర్, పూరీ, భువనేశ్వర్ ప్రాంతాల్లో మరిన్ని డాప్లర్ వాతావరణ రాడార్లు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. రాంచీ, కోల్‌కతా, జగదల్‌పూర్, పాట్నా ప్రాంతాల్లో కూడా వాతావరణ పర్యవేక్షణ వ్యవస్థలను మరింత బలోపేతం చేస్తున్నట్లు చెప్పారు.
'నెబర్ ఫస్ట్', 'విశ్వ బంధు భారత్' స్ఫూర్తితో భారత వాతావరణ శాఖ 13 పొరుగు దేశాలకు వాతావరణ సమాచారం, తుఫానులు, ఆకస్మిక వరదల అంచనాలు, ముందస్తు హెచ్చరికల సేవలను అందిస్తున్నట్లు డా. జితేంద్ర సింగ్ వెల్లడించారు.
సంబల్‌పూర్ రాడార్ ఏర్పాటుకు సహకరించిన ఒడిశా ప్రభుత్వాన్ని ఆయన అభినందించారు. ఆధునిక శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని విపత్తు నిర్వహణ అనుభవంతో అనుసంధానించడం ద్వారా ఒడిశాను మరింత లి"వెదర్ రెడీ, క్లైమేట్ రెసిలియెంట్ స్టేట్"లిగా తీర్చిదిద్దవచ్చని పేర్కొన్నారు.కావాలంటే దీనికి మరింత పవర్‌ఫుల్ మెయిన్ హెడ్డింగ్ ం 3 చిన్న సబ్‌హెడ్డింగ్‌లు కూడా తయారు చేస్తాను.

# రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 17:**

ప్రజా ప్రభుత్వంలో మహాలక్ష్మీ పథకం, నూతన రేషన్ కార్డులు పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లు పేదలకు అందించడం మొదలగు ప్రభుత్వ, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తోందని ఆయన అన్నారు. గురువారం నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమీ కార్యాలయంలో సెప్టెంబర్, 17వ తేదీ పురస్కరించుకుని జాతీయ జెండాను చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ, అప్పటి హైదరాబాద్ రాష్ట్రాన్ని భారత యూనియన్ లో విలీనం చేయడానికి హైదరాబాద్ కు చెందిన ప్రజా సంఘాలు ఉద్యమాలు, సభలు, సమావేశాలు నిర్వహించి నైజాం నిరంకుశ పాలనపై ప్రజలు తిరగబడ్డారు. హైదరాబాద్ విలీన చరిత్రలో రజాకార్ల భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా రైతాంగ సాయుధ పోరాటాలను ఆయన వెల్లడించారు. భారత ప్రభుత్వంతో చర్చలతో పరిష్కారం కాకపోవడంతో సెప్టెంబర్ 13వ తేదీన ఆపరేషన్ పోలో ప్రారంభించి భారత సైన్యం మూడు వైపులా హైదరాబాద్ సంస్థానాన్ని ముట్టడించింది. దీనితో నిజాం భారత ప్రభుత్వానికి లొంగిపోయారు. ఆ విధంగా సెప్టెంబర్, 17వ తేదీకి చారిత్రక ప్రాధాన్యత వచ్చిందని అన్నారు. భారత దేశానికి 1947 ఆగష్టు, 15వ తేదీన స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ హైదరాబాద్ ప్రాంతానికి మాత్రం 1948 సెప్టెంబర్, 17వ తేదీన వచ్చిందని ఆయన గుర్తు చేశారు. ఈ ప్రస్థానంలో అనేక మంది పాల్గొని తమ త్యాగాలు, పోరాటాల ఫలితమే నేడు మనం జరుపుకుంటున్న పతాకావిష్కరణ కార్యక్రమం అని ఆయన తెలిపారు. కొన్ని రాజకీయ శక్తులు దీనిని మత విద్వేశాలు రెచ్చగొట్టే విధంగా వాడుకుంటున్నారని, కానీ ఇది నైజాం నిరంకుశ పాలన నుండి మనకు విముక్తి వచ్చిన దినంగా గుర్తుంచుకోవాలని అన్నారు. తెలంగాణ విముక్తి పోరాటంలో అందరితోపాటు అనేక ముస్లీం కుటుంబాలు ప్రాణాలు కోల్పోయాని గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన దినోత్సవాన్ని సెప్టెంబర్, 17వ తేదీన నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. అదే విధంగా రాబోయే కాలంలో హైదరాబాద్ అభివృద్ధిలో భాగంగా ఫ్యూచర్ సిటీ పేరుతో అనేక పరిశ్రమల స్థాపన, అర్బన్ డెవెలప్ మెంట్, క్రీడా రంగం, ఫార్మా రంగం, ఐ.టి. వంటి అనేక సంస్థలు భాగస్వామ్యం అవుతున్నాయని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వర రావు, మేనేజర్ శైలేశ్వర్ రెడ్డి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మోదీ జన్మదిన వేడుకలు విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు పంపిణీ చేసిన విక్రమ్ నాథ్

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్ , సెప్టెంబర్ 17:**

భారతదేశాన్ని అభివృద్ధి దిశగా ప్రధాని నరేంద్ర మోదీ తీసుకెళ్తున్నారన్నారని రాష్ట్రీయ అమిత్ షా యువ సంఘటన్ (ఆర్ఏఎస్వై ఎస్) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు విక్రమ్ నాథ్ అన్నారు. ప్రధాని నిర్ణయాలతో 25 ఏళ్లలో భారత్ మరింత అభివృద్ధి చెందుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. గురువారం నగరం లో ప్రధాని మోదీ 76వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పేద ప్రజలకు నిత్య అవసర వస్తువుల్ని పంపిణీ చేశారు. అదే విధంగా విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలను విక్రమ్ నాథ్ అందజేశారు. అనంతరం విక్రమ్ నాథ్ మాట్లాడుతూ, ప్రధాని మోదీని చూసి దేశం గర్వపడుతోందని ఆయన అన్నారు. దేశంలో 25 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని వివరించారు. భేటీ భాచావో... భేటీ పడావో .. ఉజ్వల సహా తదితర పథకాల ద్వారా మహిళా సాధికారతకు సాధ్యమవుతుందన్నారు.



# మెట్టుగూడ ఆలుగడపాయలు ముఖ్యఅతిథిగా రాజేందర్ యాదవ్ అన్నదానం కార్యక్రమం ఉంటే విచ్చేశారు





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:

మెట్టుగూడ లోని ఆలుగడ్డబావి కురకాయలమార్కెట్ వద్ద బాలరాజ్ మరియు తార్నాక లో గోపి ఎరుపాటు చేసిన గణేష్ మండపంలో అన్నదాన కార్యక్రమం పాల్గొన్నారు.మెట్టుగూడ లో కొలువుదీరిన గణనాథుని మండపాన్ని సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ జనరల్ సెక్రటరీ శ్రీ ర్యాల రాజేందర్ యాదవ్ గారు సందర్శించారు.

ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం ఏర్పాటు చేసిన గణేశ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

భక్తులకు అన్నప్రసాదాన్ని స్వయంగా వడ్డించి, నిర్వాహకులను అభినందించారు. గణేష్ ఉత్సవాలు భక్తి, సేవ, ఐక్యతకు ప్రతీక అని, ఇలాంటి అన్నదాన కార్యక్రమాలు ఎంతో పుణ్యఫలాన్ని ఇస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండప నిర్వాహకులు, స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తన శ్వాస ఉన్నంతవరకు జగనన్నతోనే, అవకాశం వస్తే ఎమ్మెల్యేగా పోటీ చేస్తా.-కామూరి రమణారెడ్డి



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 17:

మార్కాపురం జిల్లా గిద్దలూరు వైసీపీ నాయకులు కామూరి రమణారెడ్డి తనపై వస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. తాను జనసేనలోకి వెళు న్నామని వస్తున్న ప్రచారాలను ఖండిస్తూ తన ఊపిరి ఉన్నంత వరకు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డితో కలిసి పని చేస్తానని ఆయనను సీఎం చేసుకోవడమే తదుపరి తన లక్ష్యమని అన్నారు. 2024 ఎన్నికలలో వైసిపి పార్టీకి వ్యతిరేకంగా పనిచేశానని ఇన్చార్జి నాగార్జున రెడ్డి ఫిర్యాదు చేశారన్న ఆరోపణలపై రమణారెడ్డి తీవ్రంగా స్పందించారు. తాను ఒక సాధారణమైన కుటుంబం నుంచి వచ్చి వైసిపికి పనిచేస్తున్నానని అన్నారు. అంతేకాకుండా గతంలో వైసిపి గుర్తుపై గెలిసిన అశోక్ రెడ్డి పార్టీని వీడి టీడీపీ లోకి వెళ్లిన సమయంలో కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీ బలోపేతం చేసేందుకు తమ కుటుంబం కృషి చేసిందన్నారు. గిద్దలూరు వైసిపి ఇన్ ఛార్జ్ నాగార్జున రెడ్డి తో పాటు వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేలగా పోటీ చేసి గెలుపొందిన చరిత్ర ఉందని అలాంటి వారు ఇలా మాట్లాడటం వారి విజ్ఞతకే వదిలేస్తున్నానున్నారు. జగనన్న ఆదేశాలతో వెంకటేశ్వర స్వామి, ప్రజల ఆశీస్సులతో అవకాశం వస్తే ఎమ్మెల్యేగా పోటీ చేసి జగనన్నకు గిద్దలూరు ఎమ్మెల్యే సీటును కానుకగా ఇస్తానన్నారు. ఈనెల 17వ తేదీ నుంచి కొమరోలు మండలంలో కామురి కుటుంబం స్వయంగా కార్యకర్తల వద్దకు వెళ్లి పలకరించడమే కాకుండా పది సంవత్సరాలపాటు తమ కుటుంబాన్ని ఆదరిస్తున్న వారికి కృతజ్ఞతలు చెబుతామని రమణారెడ్డి వెల్లడించారు. సుభోజనం కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలో పేదలందరికీ ఇంటికే ఆహారాన్ని అందించే కార్యక్రమం ఇప్పటికి చేపట్టినట్లు వెల్లడించారు. భవిష్యత్తులో ఈ కార్యక్రమాన్ని మరింత విస్తరిస్తామని రమణారెడ్డి తెలిపారు. ఈనెల 27వ తేదీన కొమరోలులో సన్మాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలానే అదేరోజు కొమరోలు మండలంలో సుభోజనం కార్యక్రమాన్ని చేపడుతున్నామని రమణారెడ్డి అన్నారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు ఆర్డీ రామకృష్ణ , బాదం గోపాల్ , రాఘవరెడ్డి , బాలయ్య , వీరం రెడ్డి మోహన్ రెడ్డి , మురళి , వాసుదేవ రెడ్డి , నల్లగుంట్ల సర్పంచ్ ప్రసాద్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో కీసర సీఐ, ఎస్ఐ..!

- రూ.5 లక్షల లంచం తీసుకుంటూ ఎస్ఐ రెడ్‌హ్యాండెడ్
- స్టేషన్ బెయిల్ కోసం రూ.10 లక్షలు డిమాండ్ చేశారన్న ఆరోపణలు
- కీసర చెరువు వద్ద కారులో నగదు స్వీకరణ.. ఇద్దరి అరెస్ట్




ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:

మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా కీసర పోలీస్‌స్టేషన్‌లో ఏసీబీ అధికారులు నిర్వహించిన ట్రాప్ ఆపరేషన్ కలకలం రేపింది. కీసర సీఐ అర్కపల్లి ఆంజనేయులు, ఎస్ఐ ద్యాప జ్ఞానేందర్ రెడ్డిని అవినీతి నిరోధక శాఖ అధికారులు అరెస్ట్ చేశారు. ఏసీబీ వివరాల ప్రకారం.. కీసర పోలీస్‌స్టేషన్‌లో నమోదైన ఓ కేసులో స్టేషన్ బెయిల్ ఇప్పించడంతో పాటు వేధింపులు లేకుండా ఉండేందుకు బాధితుడి నుంచి లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. మొదట రూ.10 లక్షలు డిమాండ్ చేసి, చివరకు రూ.5 లక్షలకు ఒప్పందం కుదిరినట్లు సమాచారం. సీఐ ఆదేశాల మేరకు ఎస్ఐ జ్ఞానేందర్ రెడ్డి లంచం తీసుకున్నట్లు ఏసీబీ పేర్కొంది. ఈ క్రమంలో సెప్టెంబర్ 16 అర్ధరాత్రి కీసర చెరువు సమీపంలో నిమజ్జనం డ్యూటీలో ఉన్న ఎస్ఐ కారులో రూ.5 లక్షలు స్వీకరిస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసీబీ అధికారులను గమనించిన ఎస్ఐ తప్పించుకునేందుకు ప్రయత్నించినట్లు కెమికల్ టెస్టులు చేయించుకోకుండా ముప్పుతిప్పలు పెట్టాడు. అనంతరం లంచం మొత్తాన్ని స్వాధీనం చేసుకున్న అధికారులు కీసర పోలీస్‌స్టేషన్‌తో పాటు సంబంధిత ప్రదేశాల్లో సోదాలు నిర్వహించారు.

బాధితుడిని కొంతకాలంగా స్టేషన్‌కు పిలిపించి ఇబ్బందులకు గురిచేయడంతో పాటు బిర్యానీలు, కూల్‌డ్రింక్స్ తీసుకురావాలని కోరినట్లు కూడా ఆరోపణలు నమోదయ్యాయి. వేధింపులు తట్టుకోలేక బాధితుడు ఏసీబీని ఆశ్రయించడంతో అధికారులు పక్కా ప్రణాళికతో వల పన్నినట్లు సమాచారం.

సీఐ, ఎస్ఐ ఇద్దరినీ ఏసీబీ అధికారులు అరెస్ట్ చేసి నాంపల్లి ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానంలో హాజరుపరచేందుకు చర్యలు చేపట్టారు. కేసుపై దర్యాప్తు కొనసాగుతోంది.

# మైలార్‌గడ్డ హత్య కేసు ఛేదించిన పోలీసులు..



సికింద్రాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 17:

చిలకలగూడ మైలార్‌గడ్డలో ఇమ్మడి శ్రీనివాస్ హత్య కేసును పోలీసులు ఛేదించారు. ఈ కేసులో భోలక్‌పూర్‌కు చెందిన మహమ్మద్ నిజాముద్దీన్ అలియాస్ నిజాం (36) ను చిలకలగూడ పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. ఈ ఘటనపై చిలకలగూడ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది. పోలీసుల వివరాల ప్రకారం.. మంగళవారం సాయంత్రం 6 నుంచి 6.30 గంటల మధ్య శ్రీనివాస్ తన యాక్టివాపై సమీపంలోని వైన్ షాప్ కు వెళ్లాడు. రాత్రి 7.10 నుంచి 7.20 గంటల సమయంలో మైలార్‌గడ్డ రోడ్డుపై నిజాముద్దీన్ కత్తితో శ్రీనివాస్ పై దాడి చేసి పరారైనట్లు దర్యాప్తులో వెల్లడైంది. తీవ్రంగా గాయపడిన శ్రీనివాస్ ను తొలుత ఆర్టిసి ఆసుపత్రికి, అనంతరం గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి కుమారుడు సుమన్ తో నిందితుడికి పరిచయం ఉండటంతో పాటు వ్యాపార లావాదేవీలు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. షేర్ మార్కెట్ ట్రేడింగ్‌లో నష్టాల కారణంగా సుమన్ అప్పులు చేసి 2023 నవంబర్ లో ఇంటి నుంచి వెళ్లిపోయాడు. తనకు రావాల్సిన డబ్బు చెల్లించాలని నిజాముద్దీన్ డిమాండ్ చేయడంతో పాటు, ఆర్థిక వివాదంపై సివిల్ కేసు కూడా దాఖలు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే శ్రీనివాస్ పై దాడి జరిగినట్లు పేర్కొన్నారు. నిందితుడి నుంచి నేరానికి ఉపయోగించిన పదునైన వంకర కత్తి, రక్తపు మరకలున్న దుస్తులు ద్విచక్రవాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. చిలకలగూడ ఎస్ హెచ్ ఓ వి. రామకృష్ణ, ఎస్ఐ జె. రాకేష్, వారి బృందాలు ఏసీపీ కె. శశాంక్ రెడ్డి పర్యవేక్షణలో, అదనపు డీసీపీ జె. నర్సయ్య నాయకత్వంలో దర్యాప్తు చేపట్టి నిందితుడిని అరెస్ట్ చేసినట్లు డీసీపీ రక్షిత కృష్ణ మూర్తి, తెలిపారు. ఆర్థిక, వ్యక్తిగత వివాదాలను చట్టబద్ధమైన మార్గాల్లోనే పరిష్కరించుకోవాలని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

# గణేష్ మండపాల వద్ద రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం

నాచారం, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 17 :

గణేష్ సురక్ష సంకల్ప్- 2026 లో భాగంగా 'మెరుగైన భవిష్యత్తు కోసం సంకల్పం అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించారు. మల్లాపూర్ ఎన్ ఎఫ్ సి యువసేన ఆధ్వర్యంలో ఎన్ ఎఫ్ సి కాలనీలోని గణేష్ మండపాల వద్ద రోడ్ సేఫ్టీపై ప్రజలు, యువతకు అవగాహన కల్పించారు. కార్యక్రమానికి రోడ్ సేఫ్టీ డీసీపీ లక్ష్మి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ట్రాఫిక్ ఏసీపీ సంపత్ కుమార్, ట్రాఫిక్ సీఐ శ్రీ నాగరాజు, రోడ్ సేఫ్టీ సీఐ



ప్రదీప్ కుమార్, డీఐ వరుణ్ కాంత్ రెడ్డి, ఎస్ఐ తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ నిర్వాహకులు, యువత, స్థానిక ప్రజలతో అధికారులు మాట్లాడారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించడం, తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపకపోవడం, వేగాన్ని నియంత్రించడం, ట్రాఫిక్ నిబంధనలను పాటించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. గణేష్ ఉత్సవాల సమయంలో ప్రజలు, యువత బాధ్యతాయుతంగా వ్యవహరించి రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని పోలీసు అధికారులు సూచించారు.

# స్థానిక ఎన్నికల్లో వైసిపి సత్తా చాటాలి





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:

**పాములపాడు మండలం** త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ సర్పంచ్ మున్సిపాలిటీ ఎన్నికల్లో వైసిపి విజయం సాధించేందుకు నాయకులు కార్యకర్తలు సైనికులు లాగా పనిచేయాలని వైసిపి నందికొట్కూరు ఇన్చార్జి దారా సుధీర్ అన్నారు గురువారం పాములపాడు మండల కేంద్రంలోని టీఎన్ఆర్ స్వగృహం నందు వైసిపి మండలాధ్యక్షులు టి నాగరాజ్ అధ్యక్షతన విస్తృత సాయి సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల నుండి వైసీపీ నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు ఆయా గ్రామాల నాయకులు గ్రామాల్లోని సమస్యలను దారా సుధీర్ దృష్టికి తెచ్చారు ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ టీ నాగరాజు మాట్లాడుతూ మండలంలో అత్యధికంగా వ్యవసాయంపైనే ఆధారపడి ఉన్నారని లిఫ్ట్ ఇరిగేషన్లు ఎక్కువ శాతం పాములపాడు మండలంలో ఉన్నప్పటికీని కొత్తపల్లి మండలానికి సాగునీరు అందుతుందని పాములపాడు మండల గ్రామాలకు కూడా ఎత్తిపోతల పథకాలను మంజూరు చేసే విధంగా చూడాలని తెలిపారు అదే విధంగా గ్రామాల నాయకులు మాట్లాడుతూ అధికారులు పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు అనంతరం దారా సుదీర్ మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అది పాదయాత్ర చేసి అధికారంలోకి వచ్చాక 76 ఇరిగేషన్ ప్రాజెక్టులు చేపట్టారన్నారు పోతిరెడ్డిపాడు విస్తరణ పనులు ఒంటివి ఉమ్మడి రాష్ట్రంలో ఇరిగేషన్ కు ప్రాధాన్యత ఇచ్చారన్నారు ఎల్ నీ నో ప్రభావాన్ని ఎదుర్కొనడంలో కూటమి ప్రభుత్వం విఫలం చెందిందన్నారు ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక సమరంలో విజయం సాధించాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు ప్రభుత్వం వచ్చాక మండలంలోని అండర్పాస్ బ్రిడ్జి గాల భవనాసి బ్రిడ్జి ఎత్తిపోతల పథకాలపై తక్షణ పరిష్కార దిశగా పనిచేస్తానని తెలిపారు స్థానిక సంస్థల ఎన్నికల సమరంలో అత్యధికంగా విజయం సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో సి ఎంపీటీసీ సురేష్ వివిధ గ్రామాల వైసిపి నాయకులు కోట్ల చంద్రారెడ్డి చెలిమిళ్ళ శివలింగం, మిట్ట కందల యుగంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# జగ్గయ్యపేట సత్యనారాయణపురంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రధానమంత్రి పుట్టినరోజు వేడుకలు





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17;

ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో సత్యనారాయణపురంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల ఆవరణమునందు భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రధాన మంత్రివర్యులు నరేంద్ర మోడీ పుట్టినరోజు శుభ సందర్భముగా విద్యార్థులచే ప్రతి ఒక్కరూ పుట్టినరోజు మొక్కలను నాటాలని, పర్యావరణం పరిరక్షణ కొరకు ప్లాస్టిక్కు నిషేధించి నార సంచులనే వాడాలని,ఇంటి ఆవరణను శుభ్రముగా ఉంచుకోవాలని, ఇంధన వాహనములను బదులు సైకిల్ ను వాడాలని, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి, వనం మనం కార్యక్రమంలో భాగంగా వైస్ ప్రిన్సిపాల్ చేత మొక్కను నాటించి ప్రతి ఒక్కరూ పుట్టినరోజు నాడు ఆడంభరాలకు పోకుండా ఇంటి ఆవరణ ముందు ఒక మొక్కను నాటి భావితరాలను కాపాడాలని ప్రతిజ్ఞ చేయించినారు. ఈ కార్యక్రమం జగ్గయ్యపేట మాజీ మున్సిపల్ కౌన్సిలర్. వైశ్యరత్న. చారు గుండ్ల వెంకట లక్ష్మి నారాయణ(కొండ) వైస్ ప్రిన్సిపాల్ చేతికి మొక్కలను అందించినారు. ఈ కార్యక్రమంలో రమణ పిల్లలకు మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లండన్ బాయ్ సురేష్, గీతా సారీస్, వారు మరియు ఉపాధ్యాయులు , విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రధానమంత్రి మోడీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించినారు.

# ఇనాం భూముల సమస్య పరిష్కారానికి కృషి చేస్తా

## బాధితులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా: ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:

**బాధితులకు అండగా జగ్గయ్యపేట మున్సిపల్ కౌన్సిల్ పార్టీలకు అతీతంగా ఏకగ్రీవ తీర్మానం**

జగ్గయ్యపేట: జగ్గయ్యపేట పట్టణంలో ఇనాం భూముల సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులకు అండగా జగ్గయ్యపేట మున్సిపల్ కౌన్సిల్ నిలిచింది. గత పది రోజులుగా ఇనాం భూ బాధితుల సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) కౌన్సిల్ సభ్యులతో కలిసి గురువారం సందర్శించి, బాధితులతో మాట్లాడి వారి సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగపురం రాఘవేంద్ర , వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, హఫీజ్ ఉన్నీసా తదితర కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు. ఇనాం భూముల సమస్యపై బాధితులు తమ ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, ఆయన వారి సమస్యలను పూర్తిగా విని, సమస్య పరిష్కారానికి ప్రభుత్వం మరియు సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, చట్టపరమైన మార్గంలో శాశ్వత పరిష్కారం లభించేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

**ఇనాం భూములు ఎండోమెంట్ భూములు కావు**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ, జగ్గయ్యపేట పట్టణంలో ఇనాం భూముల సమస్య ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతోందని, దీనివల్ల వేలాది కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. ఇనాం భూములు అనగానే వాటిని ఎండోమెంట్ భూములుగా భావించడం సరికాదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ అంశంపై తాను ఇప్పటికే అసెంబ్లీలో మాట్లాడటంతో పాటు, ఎండోమెంట్ మరియు రెవెన్యూ శాఖల అధికారులతో కూడా చర్చించినట్లు తెలిపారు. గతంలో దేవస్థానాల్లో సేవలు అందించిన వారికి ఇనాం భూములు కేటాయించబడ్డాయని, అనంతరం సంబంధిత వ్యక్తులు రెవెన్యూ శాఖకు చెల్లింపులు చేసి ఆ భూములను తమ ఆధీనంలోకి తీసుకున్న సందర్భాలు ఉన్నాయని ఎమ్మెల్యే వివరించారు. జగ్గయ్యపేట పట్టణంలో అనేక సంవత్సరాలుగా ప్రజలు కొనుగోలు చేసి అనుభవిస్తున్న ఈ భూముల విషయంలో వాస్తవ పరిస్థితులను పూర్తిగా పరిశీలించి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సమస్యను ఇప్పటికే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి కూడా ఈ సమస్యపై సానుకూలంగా స్పందించి, పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు చెప్పారు.

బాధితులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారి భూమి హక్కులు, పట్టాలు, రికార్డులకు సంబంధించిన సమస్యలపై చట్టపరమైన పరిష్కారం లభించేలా తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

**3,000 కుటుంబాలకు చెందిన 650 ఎకరాలపై ప్రభావం**

మున్సిపల్ చైర్మన్ రంగపురం రాఘవేంద్ర మాట్లాడుతూ, జగ్గయ్యపేట పట్టణంలో ఇనాం భూముల సమస్య కారణంగా సుమారు 3,000 కుటుంబాలకు చెందిన 650 ఎకరాల భూముల రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయని తెలిపారు.

కొనుగోలు చేయడానికి, విక్రయించడానికి వీలు లేకుండా పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ముఖ్యంగా 50 నుంచి 60 సంవత్సరాల క్రితం కొనుగోలు చేసిన భూములు సైతం నేడు ఇనాం భూముల సమస్యలో చిక్కుకోవడం బాధాకరమని పేర్కొన్నారు.

ఈ సమస్య కేవలం భూ బాధితుల సమస్య మాత్రమే కాదని, దీని ప్రభావం ప్రభుత్వ ఆదాయంపైనా పడుతోందని రాఘవేంద్ర తెలిపారు. రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడంతో ప్రభుత్వానికి రావాల్సిన రిజిస్ట్రేషన్ ఆదాయం కూడా నిలిచిపోతోందని, తద్వారా ప్రజలతో పాటు ప్రభుత్వానికి కూడా ఆర్థిక నష్టం కలుగుతోందన్నారు. అంతేకాకుండా జగ్గయ్యపేట పట్టణ అభివృద్ధి వేగాన్ని కూడా ఇనాం భూముల సమస్య ప్రభావితం చేస్తోందని, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తే భూ యజమానులకు న్యాయం జరగడంతో పాటు పట్టణ అభివృద్ధికి కూడా మరింత ఊతం లభిస్తుందని తెలిపారు.

**బాధితులకు అండగా ఏకగ్రీవ తీర్మానం**

జగ్గయ్యపేట మున్సిపాలిటీలో జరిగిన సాధారణ సమావేశంలో ఇనాం భూముల సమస్యపై కౌన్సిల్ సభ్యులు విస్తృతంగా చర్చించారు. బాధితులు గత పది రోజులుగా నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షను, వారి సమస్యల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కౌన్సిల్ సభ్యులందరూ పార్టీలకు అతీతంగా ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ తీర్మానాన్ని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , సంబంధిత మంత్రులు మరియు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు మున్సిపల్ చైర్మన్ తెలిపారు.

అవసరమైన చర్యలు తీసుకునేలా ప్రిన్సిపల్ సెక్రటరీ, చీఫ్



సెక్రటరీ మరియు సంబంధిత శాఖల ఉన్నతాధికారులకు కూడా కౌన్సిల్ తరఫున నివేదనలు పంపనున్నట్లు తెలిపారు.

**కాలపరిమితిపై బాధితుల విజ్ఞప్తి**

సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తున్నప్పటికీ, ఎప్పటిలోగా సమస్య పరిష్కారమవుతుందనే దానిపై స్పష్టమైన కాలపరిమితి ప్రకటించాలని బాధితులు ఎమ్మెల్యే ని కోరారు.

దీనిపై ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) స్పందిస్తూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో పాటు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో మరోసారి మాట్లాడి, సమస్య పరిష్కారానికి సంబంధించి స్పష్టమైన హామీ తీసుకురావడానికి తన వంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు.

**"ప్రజలకు న్యాయం చేయడం నా బాధ్యత"**

ప్రజలకు న్యాయం చేయడం, వారి భూమి హక్కులను కాపాడడం తన బాధ్యతగా భావిస్తున్నానని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ఇనాం భూముల సమస్య ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న నేపథ్యంలో బాధిత కుటుంబాల ఆవేదనను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, చట్టపరమైన మార్గంలో సమస్యకు శాశ్వత పరిష్కారం లభించేలా కృషి చేస్తానని పునరుద్ఘాటించారు.

**ఎమ్మెల్యే హామీతో బాధితులు సానుకూలంగా స్పందించి ఆనందం వ్యక్తం చేశారు.** జగ్గయ్యపేట పట్టణ ప్రజలకు సంబంధించిన ఈ కీలక సమస్యపై పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా మున్సిపల్ కౌన్సిల్ మొత్తం ఏకతాటిపైకి వచ్చి ఏకగ్రీవ తీర్మానం చేయడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.ప్రజల భూ హక్కుల పరిరక్షణ కోసం బాధితులు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షకు కౌన్సిల్ సభ్యులందరూ సంఘీభావం ప్రకటిస్తూ, సమస్య పరిష్కారం అయ్యే వరకు బాధితులకు అండగా నిలుస్తామని స్పష్టం చేశారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

శుక్రవారం ,సెప్టెంబర్,18, 2026

www.trinetnews.com

## మద్యాన్ని బహిరంగంగా త్రాగడం నిషేధించాలి
## నిబంధనలు ఉల్లంఘించే మద్యం షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలి

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17

మద్యాన్ని బహిరంగంగా ఎక్కడపడితే అక్కడ దుకాణాల వద్ద సేవించడం నిషేధించాలని నిబంధన ఉల్లగించే షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏపీ మద్యం మాదకద్రవ్యాలు వ్యతిరేక ప్రచార కమిటీ రాష్ట్ర కన్వీనర్ ఎన్.సూర్యనారాయణ తెలిపారు.మద్యం మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రచార కమిటీ మరియు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గురువారం పిఠాపురం ఉప్పాడ సెంటర్ గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పిఠాపురం నియోజకవర్గంలో పిఠాపురం గొల్లప్రోలు యు.కొత్తపల్లి మండలాలలో మద్యం షాపుల వద్ద ప్రజలకు ఇబ్బంది కరంగా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని



అలాగే పిఠాపురం పట్టణంలో గుడి బడి తేడా లేకుండా ఎక్కడపడితే అక్కడ మద్యం సేవిస్తున్నారని అలాగే పట్టణంలో సాయిబాబా గుడి, ఉప్పాడ సెంటర్ పార్క్, కందరాడ గ్రామం తదితర షాపుల వద్ద మద్యం మత్తులో కత్తిపోట్లు బీరు బాటిల్ తో పొడుచుకుని రక్తం మరకలు తో ప్రాణాపాయ స్థితిలో చేరుకుని ఆసుపత్రుల పాలైన ఘటనలు ఇటీవల చూస్తున్నామన్నారు. ఈ ఘటనలతో ప్రజలు ముఖ్యంగా విద్యార్థులు మహిళలు ఆ ప్రదేశాల రోడ్ల వెంబడి వెళ్లాలంటేనే భయాందోళనకు గురవుతున్నారని మద్యం దుకాణాలు 24 గంటలు సీక్రెట్ గా అమ్మకాలు జరుగుతున్నా సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోకపోవడం పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. తక్షణమే అధికారులు అటువంటి షాపులపై పరిశీలించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మద్యం మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రచార కమిటీ పిఠాపురం మండల కన్వీనర్ వనపర్తి సూర్యనారాయణ ప్రజాసంఘాల నాయకులు సిహెచ్ సతీష్,కరణం విశ్వనాథం, కోనేటి రాజు, కే సింహాచలం,వీ స్టాలిన్, అప్పారావు, వరద వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడలో అద్భుతం.. 72 అడుగుల మట్టి గణపతికి ప్రపంచ రికార్డు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:

మన రాష్ట్రంలో పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తూ ప్రతిష్టించిన భారీ విగ్రహాలకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తోంది. ఇందులో భాగంగానే విజయవాడ నగరంలో ఏర్పాటు చేసిన అద్భుతమైన మట్టి గణపతి విగ్రహం తాజాగా ఒక అరుదైన ప్రపంచ రికార్డును తన ఖాతాలో వేసుకుంది. ఎక్కడ చూసినా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల హవా నడుస్తున్న ఈ రోజుల్లో, కేవలం మట్టితో ఇంత భారీ ఎత్తున విగ్రహాన్ని రూపొందించడం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. ఈ విశేషాలకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.

విద్యార్థిపురంలో కనువిందు చేస్తున్న మహా గణపతి

విజయవాడలోని విద్యార్థిపురం ప్రాంతంలో 'ధూండీ గణేశ్ సేవా సమితి' ఆధ్వర్యంలో నిర్వాహకులు ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ వేడుకను నిర్వహిస్తున్నారు. సరిగ్గా 72 అడుగుల ఎత్తుతో రూపొందించిన ఈ శ్రీపంచముఖ వరసిద్ధి మహా గణపతి మట్టి విగ్రహం చూసేందుకు రెండు కళ్ళు సరిపోవని చెప్పవచ్చు.



పర్యావరణానికి ఎలాంటి హాని తలపెట్టకుండా, పూర్తిగా మట్టితోనే అత్యంత సుందరంగా ఈ మహా విగ్రహాన్ని తీర్చిదిద్దడం నిజంగా అభినందనీయం.

అంతర్జాతీయ స్థాయిలో ఇంజీనియస్ చార్మ్ వరల్డ్ రికార్డు గుర్తింపు

పర్యావరణ హితంగా రూపుదిద్దుకున్న అతి ఎత్తైన మట్టి గణేశుడిగా ఈ విగ్రహం ప్రతిష్టాత్మకమైన ఇంజీనియస్ చార్మ్ వరల్డ్ రికార్డును అధికారికంగా సాధించింది. మన ప్రాంతంలో తయారు చేసిన విగ్రహానికి ఇలాంటి ప్రపంచ స్థాయి రికార్డు దక్కడం స్థానిక ప్రజలకు, భక్తులకు ఎంతో గర్వకారణంగా మారింది. విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ స్వయంగా విచ్చేసి, నిర్వాహకులకు ఈ ప్రపంచ రికార్డు పత్రాన్ని అందజేసి అభినందించారు.

అక్కడే నిమజ్జనం చేసేలా ప్రత్యేక ఏర్పాట్లు

ఈ భారీ మట్టి విగ్రహం తరలింపు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, దీన్ని ప్రతిష్టించిన ప్రాంగణంలోనే నిమజ్జనం చేసేలా నిర్వాహకులు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నారు.

ఎలాంటి పర్యావరణ సమస్యలు తలెత్తకుండా స్థానికంగానే నీటి వసతి కల్పించి శాస్త్రోక్తంగా నిమజ్జనం పూర్తి చేయనున్నారు.

ఈ అద్భుతమైన మహా గణపతిని కనులారా వీక్షించేందుకు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి కూడా భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి పూజలు చేస్తున్నారు.

## టిడ్కో ఇళ్ల రుణాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సీరియస్..
## బ్యాంకులకు కీలక ఆదేశాలు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:

రాష్ట్రంలోని అన్ని రంగాలను, వర్గాలను బలోపేతం చేసేలా బ్యాంకులు తక్షణమే రుణాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సచివాలయంలో జరిగిన రెండు వందల ముప్పై ఆరవ (236) ఎస్ఎల్‌బీసీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కొన్ని బ్యాంకులు రుణాలు ఇచ్చే విషయంలో వెనుకబడి ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వార్తకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.

లక్ష్యాలను చేరుకోవాల్సిందేనని స్పష్టీకరణ

రాష్ట్రంలో అర్హులైన పేదలకు అందించే టిడ్కో ఇళ్ల నిర్మాణాలకు మరియు ఇతర రుణాల మంజూరులో



బ్యాంకులు నిర్లక్ష్యం తగదని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.

ఇచ్చిన టార్గెట్లను మరియు నిర్దేశిత లక్ష్యాలను పూర్తిగా చేరుకుంటేనే ఇలాంటి సమావేశాలకు ఒక అర్థం ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. కేవలం మాటలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు సకాలంలో బ్యాంక్ రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

వ్యవసాయం మరియు ఇతర రంగాలపై సమీక్ష

ఈ సమావేశంలో కేవలం గృహ నిర్మాణ రుణాలు మాత్రమే కాకుండా, వ్యవసాయ రంగానికి అందజేస్తున్న రుణాలు మరియు వివిధ వర్గాలకు బ్యాంకులు అందించే సేవలను ముఖ్యమంత్రి సమగ్రంగా సమీక్షించారు.


ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా బ్యాంకింగ్ రంగం సహకరించాలని, అప్పుడే రాష్ట్ర ఆర్థిక పునరుద్ధరణ వేగవంతం అవుతుందని సీఎం స్పష్టం చేశారు.

## నమాజు చేస్తూ ఇమామ్ గుండెపోటుతో ఇమాముద్దీన్ సాహెబ్ మృతి
## రాయికల్ పట్టణ ప్రజా ప్రతినిదులు సంతాపం

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ జమా మజిద్ "ఇమామ్" ఇమాముద్దీన్ సాహెబ్ మృతి చెందాడు మంగళవారం అస్సర్ నమాజ్ నిర్వహిస్తున్న సమయంలో ఆయన గుండెపోటు రావడంతో మసీదులోనే తుది శ్వాస విడిచినట్టు తెలిసింది

ఆయన ఆకస్మిక మృతితో రాయికల్ పట్టణంలోని ముస్లిం సమాజంలో విషాదఛాయాలు అలుముకున్నాయి ఇమాముద్దీన్ సాహెబ్ జమా మజీద్ ఇమామ్ గా చాలా కాలంగా సేవలందిస్తూ పలు కార్యక్రమాల్లో ముస్లిం ప్రజలకు మార్గదర్శకత్వం అందించారు విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు బంధువులు మసీదు కమిటీ సభ్యులు స్థానిక ముస్లిం సమాజశీ ప్రతినిధులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఇలా ఉండగా నమాజ్ చేస్తూ ఇమామ్ చనిపోవడం దురదృష్టమని పలువురు ప్రజా ప్రతినిధులు రాయికల్ మాజీ సర్పంచ్ ఎద్దండి భూమరెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు గన్నవరం ప్రభాకర్, రాయికల్ మున్సిపల్ చైర్మన్ కటకం రవీందర్, వైస్ చైర్మన్ తురగ సౌజన్య శ్రీధర్ రెడ్డి, రాయికల్ పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు ఎలిగేటి అనిల్ కుమార్,అలాగే రాయికల్ మున్సిపల్ మాజీ కోఆప్షన్ నెంబర్ డాక్టర్ పిప్పోజీ మహేందర్ బాబు, మహమ్మద్ షంషీర్, మున్నుభాయి, ముజాహిద్, అమీర్, వెంకటరమణ మెడికల్ అధినేతలు బుడికే గంగన్న,రాజశేఖర్, సుంకే శంకర్, సత్య ప్రభు, దుర్శెట్టి రంగయ్య గట్టు లక్ష్మీ నరసయ్య (ఎన్ ఎల్ జి,) మహమ్మద్ శుక్రుద్దీన్, గల్ఫ్ ఏజెంట్ సుక్కు,ఇంటర్నేషనల్ ఉమెన్స్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్



జగిత్యా జిల్లా అధ్యక్షులు ఆడెపు రాజమౌళి, రియాద్ సాట అధ్యక్షులు శ్రీనివాస్ మచ్చ సంతాపం తెలిపారు

## వాగ్దేవి మహిళా కళాశాలలో ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాల ముగింపు
## విద్యార్థులు ఉన్నత విద్యతో మంచి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందాలి : శ్రీరాం ధనుంజయ (చిన్నబాబు)

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:

జగ్గయ్యపేట పట్టణంలోని వాగ్దేవి మహిళా కళాశాలలో గత మూడు రోజులుగా అంగరంగ వైభవంగా నిర్వహించిన వినాయక నవరాత్రి ఉత్సవాలు నిమజ్జన కార్యక్రమంతో ఘనంగా ముగిశాయి. సుమారు 1000 మంది మహిళా విద్యార్థుల సమక్షంలో నిర్వహించిన ఈ వేడుకలు సందడిగా సాగాయి. నిమజ్జన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాజగ్గయ్యపేటనియోజకవర్గతెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు శ్రీరాం ధనుంజయ (చిన్నబాబు) పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన లడ్డూ వేలంపాటలో విజేతలుగా నిలిచిన ఫైనల్ బీకాం విద్యార్థులకు లడ్డూను బహూకరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను



ఉద్దేశించి చిన్నబాబు మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుపై దృష్టి సారించి ఉన్నత విద్యను అభ్యసించాలని సూచించారు. మంచి విద్యతో భవిష్యత్తులోమంచిఉద్యోగ,ఉపాధిఅవకాశాలనుపొందుతూతల్లిదండ్రులకు,కళాశాలకు,జగ్గయ్యపేట పట్టణానికిమంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల భవిష్యత్తుకు అవసరమైన అన్ని విధాలా ప్రోత్సాహం అందించాలని కళాశాల యాజమాన్యాన్ని కోరారు. వాగ్దేవి మహిళా కళాశాలలో విద్యార్థుల భాగస్వామ్యంతో మూడు రోజుల పాటు వినాయక నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం పట్ల కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బుస్సా సురేష్, కరస్పాండెంట్ బుస్సా సరిత, డైరెక్టర్ జ్వలిత సాయి, అధ్యాపక బృందం, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నుంచి ఇరవై నోటిఫికేషన్ల విడుదల..
## మొత్తం ఎనిమిది వందల తొంభై రెండు ఉద్యోగాల భర్తీ!

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:

నిరుద్యోగులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుభవార్త అందించింది. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వివిధ విభాగాల్లో ఉద్యోగాల భర్తీ కోసం ఒకేసారి ఇరవై నోటిఫికేషన్లను విడుదల చేసింది. ప్రభుత్వ ఉద్యోగాల కోసం తీవ్రంగా ఎదురుచూస్తున్న యువతకు ఇది ఎంతో కీలకమైన పరిణామం. ఈ నోటిఫికేషన్‌కు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.

మొత్తం ఎనిమిది వందల తొంభై రెండు ఉద్యోగాల భర్తీ


ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా మొత్తం 892 ఉద్యోగాల భర్తీకి ఈ నోటిఫికేషన్లు జారీ అయ్యాయి.

ఇందులో గ్రూప్ 1 సర్వీసెస్ కింద 163 పోస్టులను కేటాయించగా, ఇతర విభాగాల కింద మరో 729 పోస్టులను భర్తీ చేయనున్నారు.

అభ్యర్థులు కమిషన్ అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఈ నోటిఫికేషన్లకు సంబంధించిన పూర్తి వివరాలను పరిశీలించుకోవచ్చని అధికారులు తెలిపారు.

గ్రూప్ 1 జాబితాలో కీలక మార్పులు మరియు ఇతర శాఖలు

తాజా గ్రూప్ 1 జాబితా నుంచి ఎంపీడీవో పోస్టును




తొలగించి, ఆ స్థానంలో డీఎల్‌డీవో, డీఎస్పీ కమ్యూనికేషన్స్, డీఈవో పోస్టులను కొత్తగా చేర్చడం జరిగింది.

వీటితో పాటు ఫారెస్ట్, మహిళా అభివృద్ధి, పరిశ్రమలు, ఎండోమెంట్స్, కాలుష్య నియంత్రణ మండలి, ఫ్యాక్టరీస్ వంటి వివిధ కీలక శాఖల్లో కూడా పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు వెలువడ్డాయి.

అర్హత మరియు ఆసక్తి గల అభ్యర్థులు త్వరలోనే ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## జగిత్యాల లో విశ్వకర్మ జయంతి సందర్భంగాఇండియన్ రెడ్ క్రాస్ అధ్వర్యంలో
## రక్త దాన శిబిరాన్ని ప్రారంబించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:

జగిత్యాల పట్టణంలో విశ్వకర్మ జయంతి సందర్భంగా వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం లో స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి జెండా ఆవిష్కరణ చేసి విశ్వకర్మ బ్రహ్మోత్సవాలను ప్రారంభించి,జగిత్యాల పట్టణ స్వర్ణ కార సంఘం లో విశ్వకర్మ జయంతి సందర్భంగా హాజరై ఇండియన్ రెడ్ క్రాస్ అధ్వర్యంలో రక్త దాన శిబిరాన్ని ప్రారంబించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

75వ సారి రక్తదానం చేసిన కనపర్తి రవి ని శాలువాతో సత్కరించి అభినందించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్,డీసీసీ అధ్యక్షులు గజంగి నందయ్య,కో ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్,బండ శంకర్ టివి సత్యం,టివి సూర్యం,మంచాల కృష్ణ, సిరిసిల్ల శ్రీనివాస్,కౌన్సిలర్ లు పంబాల సుజాత రాము,సాయి కిరణ్, కత్రోజ్ గిరి,రంగు రాజయ్యా, దుమాల రాజ్ కుమార్,సంఘం కార్యవర్గ సభ్యులు,కౌన్సిలర్ లు, నాయకులు పాల్గొన్నారు.

## ఆగి ఉన్న లారీని ఢీకొన్న బొలెరో.. మహిళ స్పాట్ డెడ్

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:

చిత్తూరు జిల్లా పలమనేరు సమీపంలోని బంగారుపాళ్యం మండలం మొగిలి ఘాట్ రోడ్డులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని బొలెరో వాహనం వెనుక నుంచి వేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ భీకర ప్రమాదంలో ఒక మహిళ ఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు.

ప్రమాద వివరాలు: మొత్తం ఆరుగురు వ్యక్తులు తిరుమల శ్రీవారి దర్శనం కోసం బొలెరో వాహనంలో వెళ్తుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది.

బాధితుల వివరాలు: ఈ ప్రమాదంలో మృతి చెందినవారు మరియు క్షతగాత్రులు తమిళనాడు రాష్ట్రం వేపనపల్లి వాసులుగా పోలీసులు గుర్తించారు.

ప్రమాదానికి కారణం: డ్రైవర్ ఒక్కసారిగా నిద్రమత్తులోకి జారుకోవడమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని



ప్రాథమిక విచారణలో పోలీసులు నిర్ధారించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు

## జగిత్యాల లో రాష్ట్ర ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా
## జాతీయ జెండా ఆవిష్కరించిన జిల్లాఎస్పీ అశోక్ కుమార్



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:

తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరించిన జిల్లా ఎస్పీఅశోక్ కుమార్ ఈ కార్యక్రమంలో డిఎస్పీ లు పురుషోత్తం రెడ్డి, రాములు, ఏ .ఓ శ్రీనివాస్,ఇన్స్పెక్టర్ లు ఆరిఫ్ అలీ ఖాన్, సుధాకర్, కరుణాకర్, లక్ష్మీ నారాయణ, రాజ్ కుమార్, శ్రీధర్,ఆర్.ఐ వేణు, ఎస్.ఐ లు జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మేడిపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల,లో
## ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:

జగిత్యాల జిల్లా మేడిపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల,లో సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ కొంక వేణు ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ ప్రాముఖ్యతను, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నేపథ్యాన్ని విద్యార్థులకు సవివరంగా వివరించారు. దేశ చరిత్రలో, తెలంగాణ చరిత్రలో ఈ రోజు ప్రాధాన్యతను విద్యార్థులు తెలుసుకోవాలని నిజాం నిరంకుశ పాలనకు చరమాగీతశీ పాడిన రోజు అని ఎందరో ప్రాణాల అర్పణతో ఏర్పడిన తెలంగాణని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అనీష్, రాజు, విశ్వ ప్రసాద్, గుర్రాల సాయి కృష్ణ, అరుణ్, రాజశేఖర్, లక్ష్మణ్, నాగేశ్వరి, జ్ఞానేశ్వర్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు. అలాగే పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరై ఈ వేడుకలను విజయవంతం చేశారు.

## వినాయకుని లడ్డూ రూ.15100వేలకు దక్కించుకున్న మానేవారిపల్లె రమేష్ కుమార్ రెడ్డి



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:**
రామసముద్రం మండలంలోని మానేవారిపల్లె గ్రామపంచాయతీ మనేవారిపల్లిలో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా గురువారం నిర్వహించిన లడ్డూ వేలంపాట ఆసక్తికరంగా సాగింది.
ఈ వేలంపాటలో వినాయకుని లడ్డూను రూ15,100 వేల కు రమేష్ కుమార్ రెడ్డి దక్కించుకున్నారు.
గ్రామస్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు శాలువ కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానం చేసి ఆయనకు అభినందించారు.

## మరిపెడలో నూతన సివిల్ కోర్టు ఏర్పాటుకు స్థల పరిశీలన



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:**
మరిపెడమండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు కానున్న సివిల్ కోర్టు శంకుస్థాపన కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా కోర్టు ఏర్పాటుకు సంబంధించిన స్థలాన్ని పరిశీలించి, శంకుస్థాపన కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు, ఇతర అంశాలపై అధికారులతో చర్చించారు. నూతన సివిల్ కోర్టు ఏర్పాటు ద్వారా ప్రజలకు న్యాయ సేవలు మరింత అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, సర్పంచులు, మండల అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం: చైర్‌పర్సన్ యాట గీత నరసింహ



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:**
ప్రభుత్వ ఆదేశాల మేరకు కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ యాట గీత నరసింహ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ, ప్రజా రంజక పాలనలో భాగంగా ప్రభుత్వం ఈ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తోందని తెలిపారు. రైతులు,ప్రజల సంక్షేమమే ధ్యేయంగా మార్కెట్ కమిటీ నిరంతరం శ్రమిస్తుందని స్పష్టం చేశారు. మార్కెట్ యార్డుకు వచ్చే రైతులకు అన్ని రకాల వసతులు కల్పిస్తామని,పారదర్శక సేవలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోడైరెక్టర్లుఅంజయ్య,గుప్తాఅజీమ్,యాదయ్య,శ్రీశైలం,సంపత్,రంగయ్య,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివలింగం,ఎన్ఎస్ యుఐ రాష్ట్ర నాయకులు ఫరీద్ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ,కండే భాస్కర్ కార్యాలయ సిబ్బంది,స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సంగాయిపల్లిలో ఘనంగా విఘ్నేశ్వరుని పూజా మహోత్సవం



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:**
కల్వకుర్తినియోజకవర్గంతలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని సంగాయిపల్లి గ్రామంలో వినాయక చవితి సందర్భంగా విఘ్నేశ్వరుని పూజా మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో,సుభిక్షంగా ఉండాలనివిఘ్నేశ్వరునిప్రార్థించినట్లుతెలిపారు. విఘ్నేశ్వరునిఆశీస్సులతో గ్రామంలోశాంతి,ఐక్యత,అభివృద్ధివెల్లివిరియాలనిఆకాంక్షించారు. ఈపూజామహోత్సవంలోగ్రామ ప్రజలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

## చిలకలూరిపేటలో గణపయ్యలను దర్శించుకున్న మాజీ మంత్రి



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:**
వినాయక చవితి వేడుకల్లో భాగంగా చిలకలూరిపేట పట్టణంలోని పలు వినాయక మండపాలను మాజీ మంత్రి విడదల రజిని సందర్శించారు. పట్టణంలోని గోల్డ్ షాప్ బజార్, చలివేంద్రం బజార్, స్టీల్ కొట్ల బజార్, సుభాని నగర్, క్రేజీ గైస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలకు వెళ్లి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ గణనాథుని ఆశీస్సులతోప్రజలందరూసుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## కురుడు మలై శ్రీ లక్ష్మి గణపతి స్వామివారికి ప్రత్యేక పూజలు



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:**
రామసముద్రం మండల పరిధిలోని కర్ణాటక రాష్ట్రం లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కురుడు మలై శ్రీ లక్ష్మి గణపతి స్వామివారి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, గణపతి హోమం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చిస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వినాయక శాస్త్రి ఆధ్వర్యంలో అర్చకుల బృందం వారిచే వేద మంత్రాలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించగా, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## జర్నలిస్ట్ రోశయ్య కుటుంబానికి ఆపన్నహస్తం.



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:**
ఆసుపత్రుల పాలై తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న జర్నలిస్ట్ గండమాల రోశయ్య కుటుంబానికి కురవి టీయూడబ్ల్యూజేయూ జర్నలిస్టులు అండగా నిలిచారు. రోశయ్య కుటుంబ పరిస్థితిని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ బిందు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుగులోత్ శ్రీరాం నాయక్‌ల దృష్టికి తీసుకెళ్లి ఆర్థిక సహాయం అందచేశారు.
కురవి మండలం పెద్దతండలో ఉన్న మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ కు జర్నలిస్టులు కలిసి రోశయ్య కుటుంబం ఎదుర్కొంటున్న పరిస్థితిని వివరించారు. అదే విధంగా మాజీ జడ్పీ చైర్‌పర్సన్ బిందుకు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుగులోత్ శ్రీరాం నాయక్ కూడా రోశయ్య కుటుంబ పరిస్థితిని వివరించారు.
జర్నలిస్టుల విజ్ఞప్తికి స్పందించి మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ రూ.5,000, అదేవిధంగా మాజీ జడ్పీ చైర్‌పర్సన్ బిందు రూ.2,500, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుగులోత్ శ్రీరాం నాయక్ రూ.2,500 మొత్తం ఫోన్ పే ల ద్వారా పంపిస్తామని చేప్పారు.
ఈ సందర్భంగా కురవి టీయూడబ్ల్యూజేయూ జర్నలిస్టులు సురేష్, బేతమల్ల సహదేవ్, వీరన్న, మహేష్, దేవేందర్ లు సహాయం అందించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.
ఈ సందర్భంగా బిఆర్ఎస్ సినియర్ నాయకులు అయిలి నరహరి, గౌడ్ బోడ శ్రీను నాయక్ బాధే నాగన్న, నరేష్, శంకర్,తులసి రామ్, తదితరులు పాల్గొన్నారు.

## గంగారం మండలంలో కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:**
గంగారం మండలం: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదివాసి గిరిజనులకు గ్రామపంచాయతీలు 3146 గ్రామాలకు గూడాలకు, తండాలకు గ్రామపంచాయతీ చేసిన అన్ని గ్రామాలలో లింకు రోడ్లు గ్రామాలలోని మరియు వితంతులు, వికలాంగులకు గత ప్రభుత్వాలు 200 రూపాయలు ఇస్తే కెసిఆర్ తొలి ముఖ్యమంత్రి కాగానే తన ఆయంలో రాశీగనే వితంతువులకు 2016 వికలాంగులకు 4016 రైతులకు రైతుబంధు రైతు బీమా 24 గంటల కరెంటు రైతు బంధువుడు కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ఏర్పాటు చేసిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు ,
గంగారం మండలం టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇర్ప సూరయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు చంద్రశేఖర రావు కి పాలాభిషేకం చేసిన బిఆర్ఎస్ మండల పార్టీ కార్యకర్తలు కుటుంబ సభ్యులు జిల్లా నాయకులు ఈసం సమ్మయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ నేరుగోముల రవీందర్ రావు, లోడి వెంకన్న, యాప కిరణ్, దుర్గం నారాయణ, పుల్సం సారయ్య, గొగ్గల నరసింహారావు, జనగాం వెంకన్న, గుంట బుచ్చి రాములు తదితరులు బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్





**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:**
మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన అధికారిక వేడుకల్లో ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ ప్రాధాన్యతను స్మరించుకుంటూ నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ పాల్గొని, ప్రజా పాలన, ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రభుత్వ నిబద్ధతను ప్రస్తావించారు. ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన పాలన అందించడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని ఆయన పేర్కొన్నారు.
ఈ అధికారిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ , జిల్లా ఎస్పీ శబరీష్ , జిల్లా ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జగ్గయ్యపేట డిపోలో ఉన్న ఆంధ్ర కేఫ్ ఫుడ్ కోర్ట్ దౌర్జన్య దందా






**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:**
ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట బస్టాండ్ లో ఉన్న ఆంధ్ర కేఫ్ ఫుడ్ కోర్ట్ లో క్వాలిటీ లేని ఆహారం అందిస్తూ, రిలయన్స్ వారు అందించిన క్యాంపా లీటర్ వాటర్ బాటిల్ వీశా 15/- ఉండగా దానిపై అధికంగా ఐదు (5/-) రూపాయలు తీసుకుంటూ దర్జాగా దందా చేస్తున్న ఆంధ్ర కేఫ్ ఫుడ్ కోర్ట్ యాజమాన్యం వసూలు చేస్తూ,
ప్లేట్ మీల్స్ తీసుకుంటే దాన్లో కేవలం అన్నం ఒక పప్పు,నీళ్ల సాంబార్ ఒక కూర ఒక చిన్న పెరుగు కప్పు ఇచ్చి 70/- రూపాయలు ఛార్జ్ చేస్తున్న వైనం.
క్యాంపా లీటర్ వాటర్ బాటిల్ పై అధికంగా ఐదు రూపాయలు మీరెందుకు తీసుకుంటున్నారని ప్రశ్నించగా నువ్వు ఎవడివి? నీకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఏంటి? అని దురుసుగా దుర్భాషలాడుతూ, బెదిరిస్తూ, భయభ్రాంతులకు గురి చేస్తున్న ఆంధ్ర కేఫ్ ఫుడ్ కోర్ట్ యాజమాన్యం.
బస్టాండ్ యాజమాన్యానికి చెప్తామని తెలియజేయగా బస్టాండ్ యాజమాన్యం మమ్మల్ని ఏమైనా చేస్తారా? ఏమైనా పీకుతారా ? అని అంటూ నీ దిక్కున చోట చెప్పుకో అంటూ బెదిరించిన వైనం.
దీనికి సంబంధించిన ప్రతి దానికి ఒక వీడియో ప్రూఫ్ కూడా ఉంది దీనిపై వినియోగదారుల చట్టం మరియు బస్టాండ్ మేనేజ్మెంట్ ఎటువంటి చర్యలు తీసుకుంటాయో వేచి చూడాల్సిన అవసరం ఉంది మరియు అడిగిన వారిపై (బాధితుడు పై ) బెదిరింపులకు పాల్పడిన ఆంధ్ర కేఫ్ ఫుడ్ కోర్ట్ యాజమాన్యం పై జగ్గయ్యపేట పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వటం జరిగింది వీడియో

## మొలగవల్లి శ్రీ కృష్ణ దేవాలయంనకు స్టీల్ గ్రిల్ ఏర్పాటుకు సహకరించిన బూడిద దాసరి రమేష్ యాదవ్ దంపతులు.



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:**
ఆలూరు మండలం పరిధిలోని మొలగవల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ కృష్ణ దేవాలయం నకు ఒక లక్ష యాభై వేల రూపాయలతో గ్రామానికి చెందిన బూడిద దాసరి రమేష్ యాదవ్ దంపతులు స్టీల్ గ్రిల్ ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా దేవాలయం కమిటీ నిర్వాహకులు రమేష్ దంపతులకు శాలువా కప్పి సన్మానం చేశారు. రమేష్ యాదవ్ జపాన్ లో సాఫ్ట్ వేర్ గా 6ఏళ్ళు ఉద్యోగం చేసి ప్రస్తుతం చెన్నై లో జపాన్ కంపెనీలో పని చేస్తున్నట్టు తెలిపారు. దాదాపు కోటి రూపాయలకు పైగా వ్యయంతో నిర్మిస్తున్న శ్రీ కృష్ణ దేవాలయం కు భక్తులు తమవంతు సహకారం అందిస్తున్నారని ప్రతి ఒక్కరు దేవాలయం కోసం ఆర్థిక సహాయం అందించాలని సభ్యులు రంగస్వామి యాదవ్, అంజినయ్య యాదవ్, గోపాల్ యాదవ్,రామకృష్ణ యాదవ్,గురుస్వామి యాదవ్, వీరచంద్ర యాదవ్,పటేల్ యాదవ్, బాబు యాదవ్ లు కోరారు.

## ఆలూరులో వీరశైవ లింగాయత్ సంఘం భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జన ఊరేగింపు.

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:**
ఆలూరులో వినాయక నిమజ్జన ఊరేగింపు వీరశైవ లింగాయత్ సంఘం వారు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించిన అనంతరం గణనాథుడి విగ్రహాలను అలంకరించిన వాహనాలపై నిమజ్జనానికి తరలించారు.
భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని "గణపతి బప్పా మోరియా! వచ్చే ఏడాది మళ్లీ రావయ్యా" అంటూ నినాదాలు చేశారు. డప్పులు, బ్యాండ్ మేళాలతో యువత ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ సందడి చేశారు. మహిళలు, చిన్నారులు సైతం నిమజ్జన ఊరేగింపులో పాల్గొన్నారు.
ఆలూరు పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా సాగిన వినాయక శోభాయాత్రలో భక్తుల సందడి నెలకొంది. అనంతరం నిర్ణయించిన నిమజ్జన ప్రదేశానికి గణనాథుడి విగ్రహాలను తరలించి భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు.
నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా జరిగేలా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.



ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ అధికారులు చర్యలు చేపట్టారు.

## టీం టైటర్స్ ఆధ్వర్యంలో గణేష్ ప్రతిష్ట ప్రెసిడెంట్ రాజేష వైస్ ప్రెసిడెంట్ సంపత్ కార్యక్రమంలో పాల్గొన్నారు





**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:**
వీరాంజనేయ స్వామి దేవస్థానం ఎదురుగా తన స్నేహితులు ప్రధాన కార్యాలయంలో వినాయకుడి‘ని ప్రతిష్ఠించి, కలిసి పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు ఈ పూజల్లో పాల్గొని, ప్రజల జీవితాల్లోని విఘ్నాలు తొలగిపోయి సుఖశాంతులు కలగాలని ప్రార్థించారు. అందరూ సమిష్టిగా, ఆనందోత్సాహాల నడుమ జరుపుకున్న ఈ పండుగ.. ఆత్మీయ అనుబంధాన్ని మరింతగా పెంపొందించింది.
ఈ పూజలో కార్యక్రమంలో రాకెలా రాజేష్ , వడ్లకొండ సంపత్ , హనుమంతరావు , సంతోష్ కుమార్ , శ్రీకాంత్ , పండుగల నరేష్ , కుంభం వేణు , ప్రశాంత్, పునీత్, హేమంత్ , రాజ్ , కార్తికేయ గారు ఇతర ఇతర టీం టైటాన్స్ కుటుంబ సభ్యులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అలాగే ఫైవ్ ఇయర్స్ సెలబ్రేషన్ కారణంగా టీం టైటిల్స్ లక్కీ డ్రా నిర్వహించబడింది

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
శుక్రవారం ,సెప్టెంబర్,18, 2026
www.trinetnews.com

## గూడూరు ప్రభుత్వ ఆస్పత్రిలో ఘనంగా మోడీ జన్మదిన వేడుకలు -రోగుల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు..

## పేదలకు ఉచిత ఆరోగ్య సేవలందించడమే ప్రభుత్వ లక్ష్యం గూడూరు టౌన్ బిజెపి అధ్యక్షులు కే దయాకర్





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:

దేశ ప్రధాని నరేంద్ర మోడీ 76వ జన్మదిన వేడుకలను గూడూరు పట్టణ బీజేపీ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. పట్టణ బీజేపీ అధ్యక్షులు కే. దయాకర్ ఆధ్వర్యంలో పార్టీ కమిటీ సభ్యులు గూడూరు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని రోగుల సమక్షంలో కేక్ కట్ చేసి, అనంతరం కేక్‌ను అందరికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ షరీనా ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగుల సమక్షంలో ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను నిర్వహించడం సంతోషదాయకమన్నారు. మోడీ ప్రభుత్వం తీసుకొస్తున్న పలు సంస్కరణలు దేశాభివృద్ధికి దోహదపడటంతో పాటు ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. బీజేపీ పట్టణ అధ్యక్షులు కే. దయాకర్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ రాజకీయ ప్రస్థానం 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన జన్మదిన వేడుకలను నిర్వహిస్తున్నామన్నారు. 13 సంవత్సరాలు గుజరాత్ ముఖ్యమంత్రిగా, అనంతరం భారత ప్రధానిగా 12 సంవత్సరాలకు పైగా సేవలందిస్తూ అనేక సంస్కరణలను అమలు చేశారని తెలిపారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడానికి ఆయుష్మాన్ భారత్ వంటి ఆరోగ్య పథకాలను తీసుకొచ్చారని పేర్కొన్నారు. బీజేపీ జిల్లా కార్యనిర్వాహక సభ్యులు, గూడూరు పట్టణ శివాలయం దేవస్థానం చైర్మన్ బాలకృష్ణ నాయుడు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ఆలోచనలు, ఆశయాలు ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు.

జిల్లా మహిళా మోర్చా నాయకురాలు బిందు మహేశ్వరరెడ్డి మాట్లాడుతూ మహిళలకు రాజకీయాల్లో మరింత ప్రాధాన్యత కల్పించే దిశగా 33 శాతం రిజర్వేషన్‌కు సంబంధించిన చర్యలు చేపట్టడం ద్వారా మహిళా సాధికారతకు ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు. కార్యక్రమంలో గూడూరు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంఓ, సిబ్బంది, గూడూరు పట్టణ బీజేపీ ప్రధాన ప్రధాన కార్యదర్శులు పర్చూరు బాలకృష్ణ గౌడ్, ఎం రవీంద్ర ఉపాధ్యక్షులు గుమ్మడి శ్రీనివాసులు, పట్టణ కమిటీ కోశాధికారి నిరంజన్, నీలిధనంజయ ,మహిళా మోర్చా అధ్యక్షులు బాలామణి, యువ మోర్చా అధ్యక్షులు శివకుమార్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు కటికాలసురేష్, బిజెపి సీనియర్ నాయకులు తూపిలి రమేష్, లక్ష్మి, మహిళా నాయకులు పాల్గొన్నారు.

## ఐకమత్యంతోనే విజయాలు సాధ్యం



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:

ఐకమత్యంతోనే సమాజంలో ఎదురయ్యే సమస్యలను అధిగమించివిజయాలుసాధించవచ్చునిఅంజయ్యనగర్‌డివిజన్ నాయకుడుఅంజనేయులు సాగర్ పేర్కొన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా సిద్దిక్‌నగర్ కాలనీ గణేశ్ మండపం వద్ద ఛత్రపతి శివాజీ సేన ప్రతినిధి కైలా రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ విమోచన దినోత్సవాన్ని స్ఫూర్తిగా తీసుకుని యువత ఐకమత్యంతో ప్రజా సమస్యల పరిష్కారానికి సమష్టిగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఉత్సవాల వేళ గణేశ్ మండపం వద్ద త్రివర్ణ పతాకం ఎగురవేయడం గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రధాన కార్యదర్శి కైలా రవీందర్‌రెడ్డి, నాయకులు సదార్ రాము, లక్ష్మయ్య సాగర్, భీం సాగర్, సంపత్‌రెడ్డి, గణేశ్, రోహిత్ సాగర్, అభిలాష్, సాయి పాల్గొన్నారు.

## పేటలో అంగరంగ వైభవంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు

## ప్రత్యేక పూజలు నిర్వహించిన యువ నేత మండలనేని చరణ్ తేజ

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:

చిలకలూరిపేట:పట్టణ వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా పేట పట్టణంలోని 8వ వార్డు లో రెండుపందిళ్ళు తో పాటు ఎన్టీఆర్ కాలనీ సంతబజార్ లో ఏర్పాటు చేసిన పలు గణనాథుని మండపాలను యువ నాయకులు మండలనేని చరణ్ తేజ,నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజా రమేష్ కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా మండపాల్లోని విఘ్నేశ్వరుని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి మండపాల వద్దకు విచ్చేసిన యువనేత చరణ్ తేజకు ఆయా వినాయక ఉత్సవ కమిటీల సభ్యులు, నిర్వాహకులు సాదరంగా ఎదురేగి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక



యువకులు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు, భక్తులు జనసైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

## ఈవూరివారిపాలెం వద్ద గురువారం ఉదయం రోడ్డు ప్రమాదం.



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:

ప్రమాదంలో చిలకలూరిపేటకు చెందిన యువకుడికి గాయాలు .

పనిమీద గ్రామానికి వెళ్లి తిరిగి వస్తుండగా ఘటన.

చీరాల వైపు నుంచి చిలకలూరిపేటకు వస్తున్న కారుబైక్ ఢీ.

ఢీకొనడంతో కారు ముందు భాగం దెబ్బతింది.

బైక్‌పై ఉన్న యువకుడు రోడ్డుపై పడటంతో గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే 108 అంబులెన్స్ సిబ్బందికి సమాచారం అందించారు. గాయపడిన యువకుడిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు.

చిలకలూరిపేట మండలం ఈవూరి వారి పాలెం వద్ద ఘటన

## వీర తెలంగాణ సాయుధ పోరాటం మహోన్నతమైనది.

- కార్మిక ఉద్యమాలు బలోపేతం చేస్తాం..
- కేంద్రంలో బిజెపిని పారదోలుడమే కమ్యూనిస్టుల కర్తవ్యం..
- సిపిఎం సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు







ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:

భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం నైజాం నవాబును గడగడ లాడించిన వీర తెలంగాణ పోరాటం ప్రపంచ కమ్యూనిస్టు చరిత్రలోనే మహోత్సమైనదని సిపిఎం సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు అన్నారు గురువారం మణుగూరు సిపిఎం పార్టీ కార్యాలయంలో వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవ సభ నిర్వహించారు ముందుగా అమరవీరుల స్తూపానికి పూలమాలలతో జోహార్లు అర్పించారు అనంతరం మడి నరసింహారావు అధ్యక్షతన జరిగిన వార్షికోత్సవ సభలో పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నయా ఫాసిజం జడలు ఊనుకొని ప్రజలను వంచిస్తుందని అన్నారు తెలంగాణ రైతాంగ పోరాటాన్ని హిందూ, ముస్లిం పోరాటంగా కేంద్ర బిజెపి వక్రీకరిస్తుందన్నారు దేశంలో శ్రామిక రాజ్యం వస్తుంది అనడానికి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ఒక స్ఫూర్తిదాయకమని అన్నారు ఎన్ని ఆటంకాలు వచ్చినా ప్రజలను సంఘటితం చేస్తే ఎర్రజెండా ఆధ్వర్యంలో శ్రామిక రాజ్యం, సోషలిజం రావడం ఖాయం అన్నారు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర సెక్రటరీ గోలెం సాయికృష్ణ మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం గురించి తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు దూకుడుగా అమలు చేస్తున్న లేబర్ కోడలను వీర తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు అనంతరం సిపిఎం మండల కార్యదర్శి సత్ర పల్లి సాంబశివరావు మాట్లాడుతూ సాయుధ పోరాట మహోన్నత లక్ష్యం దున్నే వాడికి భూమి నినాదంతో పట్టణ, గ్రామాలలో ఉన్న పేద ప్రజలలో సిపిఎం పార్టీని అభివృద్ధి చేస్తామని అన్నారు.వర్గ పోరాటాలను ఉధృతం చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు కొడిశాల రాములు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు దామల్ల వెంకన్న, పిట్టల నాగమణి, బొల్లం రాజు,దొడ్డి నిర్మల, హమాలి సంఘం నాయకులు ఆర్ శ్రీను, రైతు సంఘం మండల అధ్యక్షులు సంకనేని వెంకటరావు, పుప్పాల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు

## గర్జించిన గూడూరు.







- బంద్ సూపర్ సక్సెస్..
- భారీ ర్యాలీ, అర్ధనగ్న ప్రదర్శన, రాస్తారోకో..
- గురుకులం పునఃప్రారంభించే వరకు పోరాటం ఆగదు
- దళిత బిడ్డల భవిష్యత్తుతో చెలగాటమాడితే ఊరుకోం
- కోట గురుకులం సాధన సమితి డిమాండ్

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:

కోటలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గురుకులాన్ని పునఃప్రారంభించాలని డిమాండ్ చేస్తూ కోట గురుకులం సాధన సమితి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన గూడూరు నియోజకవర్గ బంద్ విజయవంతమైంది. బంద్‌కు సీపీఐ, కాంగ్రెస్, బీఎస్పీ, సీపీఐ(ఎంఎల్), ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, యూఎస్ఎఫ్, ఏఎస్ఎఫ్ తదితర సంఘాలు మద్దతు ప్రకటించాయి. గూడూరు పట్టణంలో వందలాది మంది ఆందోళనకారులు భారీ ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. అనంతరం టవర్ క్లాక్ సెంటర్లో అర్ధనగ్న ప్రదర్శన చేపట్టి ప్రభుత్వ వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. టవర్ క్లాక్ సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించడంతో కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. గురుకులాన్ని పునఃప్రారంభించే వరకు తమ పోరాటం ఆగదని నాయకులు స్పష్టం చేశారు. దళిత విద్యార్థుల విద్యా హక్కు, భవిష్యత్తుకు భంగం కలిగించే నిర్ణయాలను సహించబోమని హెచ్చరించారు. "దళిత బిడ్డలకు అన్యాయం చేస్తే ఊరుకునేది లేదు.. కోట గురుకులాన్ని సాధించే వరకు ఉద్యమం కొనసాగిస్తాం" అని తేల్చిచెప్పారు. డీసీఓ నిరంకుశ వైఖరిని తీవ్రంగా ఖండించారు. బంద్‌కు స్పందిస్తూ పలు ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు స్వచ్ఛందంగా మూసివేశారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, దుకాణాలను కూడా ఆందోళనకారులు మూసివేయించారు. వంద మందికి పైగా నాయకులు, కార్యకర్తలు పాల్గొని నియోజకవర్గ బంద్‌ను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీలు, విద్యార్థి సంఘాల నాయకులు జీ. శశి కుమార్, షేక్ జమాలుల్లా, సునీల్ యాదాల, భీమవరపు నరసయ్య, బండ్ల హరి, నాయకుల ఫయాజ్, షేక్ గౌస్, ఎండీ. ఇబ్రహీం, అనిల్ కుమార్, ఎల్వీ సుబ్బయ్య, వెంకటేశ్వర్లు రాజు, డీపీ. పోలయ్య, ఎం. సునీల్, సురేష్ రెడ్డి, మణి, షఫీ హరన్, నరేంద్ర, షారుఖ్, రిజ్వాన్, ఖలీల్, ఆయా విద్యార్థి సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విశాలాంధ్ర విలేకరి పై దురుసుగా ప్రవర్తించిన పత్తికొండ అర్బన్ సీఐ జయన్నను వెంటనే సస్పెండ్ చేయాలి.

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:

విలేకరులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి. ఆలూరు ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేశారు.విలేకరులపై పోలీసుల దురుసు ప్రవర్తనను, వేధింపులను, అక్రమ కేసులను తక్షణమే ఎత్తివేయాలని ఆలూరు ఏపీయూడబ్ల్యూజే నాయకులు డిమాండ్ చేశారు. పత్తికొండ విశాలాంధ్ర విలేకరి నాగరాజుపై అర్బన్ సీఐ జయన్న దురుసుగా ప్రవర్తించి, అనుచిత పదజాలంతో దూషిస్తూ మెడ పట్టుకుని బయటకు నెట్టివేశారని ఆరోపిస్తూ గురువారం ఆలూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. అనంతరం తహసీల్దార్ శోభా సువర్ణమ్మకు వినతిపత్రం అందజేశారు. నంద్యాల జిల్లాకు చెందిన ఐ న్యూస్ స్టాఫ్ రిపోర్టర్ బసవరాజుతో పాటు విలేకరులపై అక్రమ కేసులు నమోదు చేసినట్లు పేర్కొంటున్న కేసులను కూడా వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే యూనియన్ నాయకులు చంద్రబాబు, శ్రీధర్, స్వరూప్ మాట్లాడుతూ ప్రజా సమస్యలనువెలుగులోకితీసుకువచ్చేవిలేకరులపైదౌర్జన్యంగా వ్యవహరించడం, అనుచిత పదజాలంతో మాట్లాడటం, బెదిరింపులకు పాల్పడటం, కేసులునమోదుచేయడం సరికాదన్నారు. పత్తికొండ అర్బన్ సీఐ జయన్న వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, ఆరోపణలు నిజమని తేలితే సి ఐ పై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై దాడులు, బెదిరింపులు, వేధింపులు పునరావృతం కాకుండా పోలీసు ఉన్నతాధికారులు తగినచర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లే మీడియా ప్రతినిధుల హక్కులు, గౌరవాన్ని కాపాడేలా ప్రభుత్వం, పోలీసు ఉన్నతాధికారులు వ్యవహరించాలని అన్నారు. విలేకరులపై దౌర్జన్యానికి పాల్పడే వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకునే వరకు తమ పోరాటం కొనసాగుతుందని ఏపీయూడబ్ల్యూజే నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు



ఓ.బి. రంగస్వామి, నారాయణ, లాల్ సూరి, రామ్మోహన్, సోమన్న, హుస్సేన్, వీరభద్ర, గోపాల్, కిరణ్, కన్నా, చిన్న సోమన్న, చత్రపతి, నవీన్ కె. డానియల్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ మల్టీ స్పెసిలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:

పెబ్బేరు పట్టణ కేంద్రంలో శ్రీ లక్ష్మీ మల్టీ స్పెసిలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వారి యజమాన్యం ఆహ్వానం మేరకు పాల్గొన్న మాజీ మంత్రి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ని హాస్పిటల్ యాజమాన్యం స్వాగతం పలికి శాలువాతో సన్మానించడం జరిగింది. మాజీ మంత్రి చిన్నారెడ్డి ఇట్టి కార్యక్రమానికి విచ్చేసిన దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి హాస్పిటల్ అంతటిని పరిశీలించి ఆపరేషన్ థియేటర్లను



ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి కూడా హాస్పిటల్ డాక్టర్ ని సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు.ఇట్టి కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జి.మన్యం. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంపురం సహదేవుడు, అయ్యవారిపల్లిగ్రామసర్పంచ్‌కురుమూర్తి,జానంపేట మహేశ్వర్ రెడ్డి,అయ్యవారిపల్లి ఆనంద్ సాగర్, పాతపల్లి చంద్రశేఖర్, తిప్పాయిపల్లి ఎల్ల స్వామి నాయుడు, గట్టు రాజు, నందిమల్ల రాము ,బొట్టు శ్రీను, రాజు నాయక్ తిరుపతయ్య శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దమ్మాయిగూడ వీకర్ సెక్షన్ కాలనీలో ఘనంగా గణేష్ మహోత్సవం

### వినాయక విగ్రహ దాత ముప్పా రామారావుకు నిర్వాహకుల కృతజ్ఞతలు

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:**

కీసర సర్కిల్ పరిధిలోని దమ్మాయిగూడ డివిజన్ ఓల్డ్ విలేజ్ వీకర్ సెక్షన్ కాలనీలో వినాయక చవితి సందర్భంగా గణేష్ మండపాన్ని ఏర్పాటు చేసి గణేష్ మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.గణేష్ విగ్రహాన్ని అందించిన దమ్మాయిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పా రామారావుకు నిర్వాహకులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులు రామారావు కుటుంబంపై ఎల్లప్పుడూ ఉండాలని, కాలనీవాసులందరూ సుఖసంతోషాలతో ఉండాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ నిర్వాహకులు



భీమయ్య, ప్రశాంత్, భాస్కర్, సాయి అనిల్, ప్రవీణ్, సుధాకర్, బాబు, హరి, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు ఆసుపత్రులు మరియు స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేసిన జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.రవి రాథోడ్.



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:**

మహబూబాబాద్ పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రులు మరియు స్కానింగ్ సెంటర్లలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ ఆధ్వర్యంలో వైద్య బృందంతో కలిసి మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.

ఈ తనిఖీలలో స్కానింగ్ యంత్రాలకు సంబంధించిన ఇన్వాయిస్ నంబర్లు, ఫారం ఎఫ్ రికార్డులు మరియు ఇతర సంబంధిత రికార్డులను అధికారులు పరిశీలించారు. స్కానింగ్ సెంటర్లలో పీసీపీఎన్ డి టి చట్టం నిబంధనలు పాటిస్తున్నారా లేదా అనే అంశాలను కూడా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ, లింగ నిర్ధారణ చేయడం, చేయించడం లేదా లింగ నిర్ధారణకు ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమని తెలిపారు. పీసీపీఎన్ డి టి చట్టం ప్రకారం నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, అవసరమైన సందర్భాల్లో సంబంధిత స్కానింగ్ సెంటర్/ఆసుపత్రిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రైవేటు ఆసుపత్రులు మరియు స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు పీసీపీఎన్ డి టి చట్టంలోని అన్ని నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, లింగ నిర్ధారణకు సంబంధించిన ఎలాంటి కార్యకలాపాలకు పాల్పడరాదని డాక్టర్ బి. రవి రాథోడ్ సూచించారు.

ఈ కార్యక్రమంలో పిఓఎంహెచ్ఎన్ డాక్టర్ విరాజిత, డాక్టర్ శివకుమార్, డిప్యూటీ డెమో రాజకుమార్, మనోహర్, ప్రశాంత్ పాల్గొన్నారు.

## వారం గడిచినా రాని వెలుగులు!

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:**

అంజయ్యనగర్ డివిజన్ పరిధిలోని నాలుగు కాలనీల్లో వీధి దీపాల సమస్యపై వారం క్రితమే విన్నవించినా అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అంజయ్యనగర్, సిద్ధిక్‌నగర్, రాజీవ్‌నగర్, గుల్షన్‌నగర్‌లలో అంధకారం నెలకొనడంతో పాటు ఇటీవల ఓ హత్య జరగడంతో స్థానికుల్లో భయాందోళనలు తీవ్రమయ్యాయని డివిజన్ నాయకుడు ఆంజనేయులు సాగర్ డిప్యూటీ కమిషనర్ బాలకృష్ణకు మరోమారు స్పష్టం చేశారు. మహిళలు, చిన్నారుల రక్షణ దృష్ట్యా వెంటనే లైట్లు ఏర్పాటు




చేయాలని నరసింహ సాగర్, లక్ష్మయ్య, రవీందర్, కృష్ణ సాగర్‌లతో కలిసి డీసీకి వినతిపత్రం అందజేశారు. దీనిపై డీసీ సానుకూలంగా స్పందిస్తూ త్వరితగతిన పనులు పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు.

## శివాజీ నగర్ అంగన్వాడీ సెంటర్ లో పోషణ మాసం కార్యక్రమం

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:**

కోరుట్ల పట్టణం శివాజీ నగర్ లో గల అంగన్వాడీ సెంటర్ లో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.మూడు నుండి ఐదు సంవత్సరాల వయసు గల పిల్లలను ప్రతిరోజు అంగన్వాడీ సెంటర్ కు పంపించాలని పోషక ఆహారాన్ని గర్భిణీ స్త్రీ లు మరియు చిన్న పిల్లలు క్రమం తప్పకుండ తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఇందూరి తిరుమలవాసు,సూపర్‌వైజర్అనిత,రాజేశ్వరి,శ్రీలత,పావని పాల్గొన్నారు.



## భక్తులను ఆకట్టుకుంటున్న బాల గణపతి



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:**

పుంగనూరు పట్టణంలోని కోనేరు శివాలయంలో శ్రీ వారాహి టీం యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాల గణపతిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. గత ఆరేళ్లుగా శ్రీ వారాహి టీం ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలను నిర్విరామంగా అత్యంత వైభవంగా నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ ఏడాది బాల గణపతిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు.



ఆలయానికి వచ్చిన భక్తులు గణపతిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీ వారాహి టీం ఆధ్వర్యంలో పార్థివ గణపతుల తయారీ చేపట్టి సుమారు 500కు పైగా విగ్రహాలను భక్తులకు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ వారాహి టీం సభ్యులు రాహుల్, ఈశ్వర్, రెడ్డి ప్రీతం, గోపాల్, పురుషోత్తం, సాయి కార్తీక్, తదితరులు పర్యవేక్షించారు.

## పైలట్ ప్రాజెక్టు కింద గొల్లపల్లి గ్రామం ఎంపిక








**-- వికసిత్ గ్రామపంచాయతీ (విజిపిపి )పనుల గుర్తింపు ప్రణాళిక.**
**-- ఈ ప్రణాళికలో 316 వ్యక్తిగత, కమ్యూనిటీ( సామాజిక) పనులు గుర్తింపు.**
**--గ్రామంలోఉపాధి హామీ మొదటి గ్రామ సభ.**

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:**

మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామ పంచాయతీని పైలెట్ ప్రాజెక్టు కింద ఎన్నుకున్నారు ఈ ప్రణాళికలో భాగంగా 316 వ్యక్తిగత, కమ్యూనిటీ (సామాజిక) పనులు గుర్తించడం కొరకు ఉపాధి హామీ మొదటి గ్రామ సభను గొల్లపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించడం జరిగింది.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్పెషల్ అధికారి గోవిందయ్య, ఎంపీడీవో సుజాత హాజరయ్యారు.

వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళిక (వీజీపిపి/జిపిడిపి) అనేది గ్రామాల్లో సమగ్ర అభివృద్ధి, ఉపాధి కల్పన, సామాజిక న్యాయాన్ని సాధించడానికి ఉద్దేశించిన ఒక ముఖ్యమైన భాగస్వామ్య ప్రణాళిక విధానం. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 'వికసిత్ భారత్ జీ రామ్ జీ చట్టం, 2025' ( వి బి జి ఆర్ ఏ ఎం జి యాక్ట్ ) ఆధారంగా ఈ పనుల ప్రణాళికను గ్రామ సభల ద్వారా రూపొందిస్తారు.ఈ ప్రణాళిక రూపకల్పన, అందులో చేపట్టే ముఖ్యమైన పనులు నిధుల వివరాల సమగ్ర సమాచారం కింద ఇవ్వబడింది. పనుల ప్రణాళిక తయారీలో కీలక దశలుగ్రామ పంచాయతీ ప్రణాళికా బృందం ( జిపిపిఎఫ్టి ), స్వయం సహాయక సంఘాల ( ఎస్ జి ఎఫ్ ) సమన్వయంతో కింది పద్ధతుల ద్వారా ప్రణాళికను సిద్ధం చేయడం జరుగుతుందన్నారు. రిసోర్స్ మ్యాపింగ్, ట్రాన్సెక్ట్ వాక్ గ్రామాల్లో అందుబాటులో ఉన్న వనరుల గుర్తింపు, భౌగోళిక పరిస్థితుల పరిశీలన.గ్రామ పేదరిక తగ్గింపు ప్రణాళిక మహిళా సంఘాల ద్వారా గ్రామంలోని పేదరికం, జీవనోపాధి అవసరాలపై నివేదిక తయారీ. కనీసం 10 శాతం మంది మహిళలతో 'మహిళా సభలు', చిన్న పిల్లల కోసం 'బాల–బాలికా సభలు' నిర్వహించి వారి సమస్యలను ప్రణాళికలో చేర్చడం. తుది ప్రణాళికను గ్రామ సభలో ప్రదర్శించి, ప్రజల ఆమోదంతో ఈ-గ్రామ్ స్వరాజ్ పోర్టల్ లో ఆన్‌లైన్ ద్వారా అప్‌లోడ్ చేస్తారు. ప్రాధాన్యత ఇచ్చే ముఖ్యమైన పనులు వికసిత్ పంచాయతీ ప్రణాళికలో ప్రధానంగా 9 రకాల సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ థీమ్స్ ఆధారంగా పనులను ఎంపిక చేస్తారు.

**ముఖ్యమైన రంగాలునీటి భద్రత, భూగర్భ జలాలు:**

ప్రతి వర్షపు నీటి బొట్టును నిల్వ చేసేలా చెరువుల పునరుద్ధరణ, చెక్ డ్యామ్‌ల నిర్మాణం, మరియు ఇంకుడు గుంతల ఏర్పాటు.పారిశుధ్యం, వ్యర్థాల నిర్వహణ,స్వచ్ఛ భారత్ మిషన్ (ఎస్బిఎం-జి) కింద తడి-పొడి చెత్త వేరుచేయడం, ద్రవ వ్యర్థాల నిర్వహణ. గ్రామీణ మౌలిక సదుపాయాలుఅంతర్గత సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాల ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల ఆధునీకరణ. వ్యవసాయ అనుబంధ రంగాలు, పశుసంవర్ధక షెడ్ల నిర్మాణం, మహిళా సంఘాల స్వయం ఉపాధికి అవసరమైన మౌలిక వసతులు.

విపరీతమైన వాతావరణ మార్పులను తట్టుకునేలా మొక్కల పెంపకం (అవెన్యూ ప్లాంటేషన్), హరితహారం వంటి పనులు. ప్రణాళికా నిధులు మరియు పారదర్శకత నిధుల లభ్యత: ఈ ప్రణాళిక అమలుకు 15వ ఆర్థిక సంఘం నిధులు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్ఆర్ఇజిఎస్) నిధులు, మరియు పంచాయతీల సొంత ఆదాయాన్ని ( ఓ ఎస్ ఆర్ ) అనుసంధానం చేస్తారు. ఉపాధి హామీ కింద శ్రమ-సామగ్రి నిష్పత్తిని 60:40 గా పాటిస్తారు.పారదర్శకత ప్రణాళికలో మంజూరైన ప్రతి పనికి సంబంధించిన ఫోటోలను, పారదర్శకత కోసం జియో-ట్యాగింగ్ చేయడం తప్పనిసరి చేశారు.ఈ కార్యక్రమంలో గొల్లపల్లి గ్రామ సర్పంచ్ అనంతుల శ్రీను గౌడ్, ఉప సర్పంచ్ గోరేటి మహేష్, స్పెషల్ అధికారి గోవిందయ్య, ఎంపీడీవో సుజాత, ఎంపీ ఓ ఇన్చార్జి మురళి, ఏపీఓ సుమీర్, టెక్నికల్ అసిస్టెంట్ రాజు, పంచాయతీ సెక్రెటరీ హరికృష్ణ, ఏఎన్ఎం భాగ్యలక్ష్మి, టెక్నికల్ అసిస్టెంట్ పద్మ, అంగన్వాడి సూపర్వైజర్ సుగుణమ్మ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ, వార్డు సభ్యులు, గ్రామస్తులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల్లో పండుగ సందడి ఘనంగా వినాయక చవితి వేడుకలు

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:**

అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలో వినాయక చవితి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.మండల వ్యాప్తంగా వినాయక మండపాలను విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు.

పండుగ సందర్భంగా పట్టణాల్లో ఉన్నవారు సొంతూళ్లకు చేరుకోవడంతో పల్లెటూర్లు బంధువులు, స్నేహితులతో కళకళలాడుతున్నాయి. భక్తులు భక్తిశ్రద్ధలతో వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.సోమవారం మహిళలు ఉదయం ఒక్కపొద్దులతో నాగులమ్మ పుట్టలకు పచ్చి దారం చుట్టి నువ్వు లు, బెల్లం, బియ్యం అమ్మ వారికి నైవేద్యం పెట్టి, నాగు పడుగలను పుట్టలో వేసి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.సాయంత్రం మండలంలోని పలు గ్రామాల్లో శ్రీ మహా గణపతి స్వామివార్ల కు ప్రత్యేక పూజలు నిర్వహించారు పెద్దకురప్పల్లె గ్రామ పంచాయతీ తిరుమలరెడ్డిపల్లె గ్రామం లో సోమవారం రాత్రి అర్చకులు అనిల్ కుమార్ శాస్త్రి వేద మంత్రాలతో అభిషేకాలు అర్చనలు నిర్వహించి భక్తులకు స్వామి వారిని దర్శనం కల్పించి తీర్థ ప్రసాధాలు వితరణ చేసారు, మహా గణపతి స్వామి వారికి చంద్రశేఖర్ రెడ్డి కళావతమ్మ, విశ్రాంతి ఉద్యోగి రవీంద్ర నాథ్ రెడ్డి, వెంకటరత్నమ్మ దంపతులు, దామోదర్ రెడ్డి,ఆధ్వర్యంలో స్వామి వారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రాత్రి వేళ విద్యుత్ దీపాల కాంతులతో మండపాలు కళకళలాడుతూపండుగశోభనుసంతరించుకున్నాయి.వినాయక స్వామి వారి లడ్డు వేలం పాటలో గ్రామ ప్రజలు పాల్గొని ఈ పాటలో లడ్డు దక్కించుకున్న గిరిధర్ నాయుడు 5100 రూపాయలకు పాడి లడ్డు దక్కించుకున్నారు ఈ వేడుకల్లో తిరుమల రెడ్డి పల్లె గ్రామ పెద్దలు,యువత వి. వి రాజు, రెడ్డి శేఖర్,మల్లిఖార్జున లక్ష్మినారాయణ, హరీష్,రెడ్డి



రామయ్య,చిన్ని,అనిల్,భరత్,గణేష్,సంజయ్‌మనోహర్, శ్రీధర్,చాకాలశంకర్,కృపాకర్‌మోహన్‌కుమార్,చక్రి,ప్రతాఫ్,గురుప్రసాద్,శ్రీహరి,భాస్కర్,చరణ్, దర్శన్ వల్లాల, ప్రత్యూష్,కార్తిక్ రెడ్డి రెడ్డినాగేశ్వర్ యస్వంత్, ప్రశాంత్, దినేష్,ముబారక్, జుబేర్,సుదర్శన్ తదితరులు హాజరయ్యారు

## వినాయక మండపాల్లో వైఎస్సార్సీపీ నేతల ప్రత్యేక పూజలు

### వర్షాలు సమృద్ధిగా కురిసి కరువు నుంచి విముక్తి కలగాలని గణనాథునికి ప్రార్థన

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:**

అన్నమయ్య జిల్లా వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మదనపల్లె పట్టణం, పరిసర ప్రాంతాల్లో భక్తిశ్రద్ధలతో ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మదనపల్లె నియోజకవర్గ సమన్వయకర్త ఎస్. నిసార్ అహ్మద్, మాజీ శాసనసభ్యులు డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి సందర్శించి గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

స్థానిక సుభాష్ రోడ్ లో ఫిరోజ్, సీటీఎం రోడ్ లో పవన్ రాయల్, జీఆర్టీ జ్యువెలర్స్ సమీపంలో, 5వ వార్డు గొల్లపల్లిలో పూజారి చరణ్, బాపూజీ పార్క్ వద్ద ఎస్.కె.ఇర్ఫాన్, ఎస్ బీఐ కాలనీలో మాజీ కౌన్సిలర్ రహీమ్, కురవంక గ్రామంలో కుమార్, అమినేని వీధిలో మాజీ కౌన్సిలర్ సాయి శేఖర్ రెడ్డి, ఎన్ వీఆర్ కళ్యాణ మండపం వద్ద చందు ఆహ్వానం మేరకు ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల వద్ద వారు పూజల్లో



పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా వినాయక మండపాల వద్ద భక్తుల సందడి నెలకొంది. గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని నిసార్ అహ్మద్, డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి ఆకాంక్షించారు. మదనపల్లె ప్రాంతంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, పంటలు పండాలని, రైతులు సుభిక్షంగా ఉండాలని, కరువు పరిస్థితుల నుంచి విముక్తి కలగాలని విఘ్నేశ్వరుడిని



ప్రార్థించారు. పండుగలు ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మునిసిపల్ చైర్మన్ వి.మనుజా రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ జింకా చలపతి, వి.ఎస్.రెడ్డి, ఎల్.రఘునాథ రెడ్డి, ఎస్.కె.ఇర్ఫాన్, విష్ణువర్ధన్ రెడ్డి, పవన్ రాయల్, బయ్యా రెడ్డి, చిప్పిలి మల్లికార్జున రెడ్డి, రహీమ్, సాయి శేఖర్ రెడ్డి, పూజారి చరణ్, శారదా రెడ్డి, అయాన్, కుమార్, చందు తదితరులు పాల్గొన్నారు

## కోడేరు అభివృద్ధిని అడ్డుకుంటున్న గ్రామ సర్పంచ్

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:**

కోడేరు మండల కేంద్రంలో గ్రామ అభివృద్ధి పనులను సర్పంచ్ అడ్డుకుంటున్నాడని కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆదిరాజు ఆరోపించారు.లక్ష్మయ్య ఇంటి నుండి ఊరకుంట వరకు ఉన్న మోరిని 4.73 లక్షల అండర్ డ్రైనేజీ చేసేవాళ్లను అడ్డుకుంటు,ఎస్సీ కాలనీ ప్రాథమిక స్కూల్ నుండి బిఎస్ఎన్ఎల్ టవర్ వరకు 4 లక్షలు సైడ్ డ్రైనేజీ & 2.89 అండర్ డ్రైనేజీ కాల్వ పనులను చేయనీయడం లేదని ఆరోపించారు.

ఎస్సీ సబ్ ప్లాన్ కింద 53 లక్షలు శాంక్షన్ అయితే మాల చెన్నమ్మ ఇంటి నుండి ఎల్లమ్మ గడ్డ మీదిగా మెయిన్ రోడ్డు వరకు అండర్ డ్రైనేజీ టెండర్ 6 లక్షలతో కాంగ్రెస్ నాయకులు చేయడం జరిగిందనీ అన్నారు.మాల గోవిందు షాపు నుండి టీచర్ కృష్ణయ్య ఇంటి వరకు టెండర్ 10 లక్షల సిసి రోడ్డు పనులు చేయడం జరిగింది

సబ్ ప్లాన్ కింద 53 లక్షల గాను 16 లక్షల వరకు చేయడం జరిగింది.

సబ్ ప్లాన్ కింద మిగిలిన 37 లక్షలు సీసీ రోడ్డు మిగిలి ఉన్నాయి. సర్పంచ్ మాకు తీర్మానం ఇచ్చిన సరే ఒకవేళ సర్పంచ్ చేసుకున్న సరే ఊరి అభివృద్ధిని అడ్డుకోవద్దు అని అన్నారు.

గ్రామ సర్పంచ్ మీరు మీ నిధులతో కోడేరు అభివృద్ధిని ఎలాగో చేయలేరు కాంగ్రెస్ ప్రభుత్వం సాంక్షన్ చేసిన పనులను చేయనీయండి లేదా మీరన్న చేయండి

గ్రామ సర్పంచ్ గారు కోడేరు అభివృద్ధి చేయాలని మీకున్న మీ వెనకాల ఉన్న కొంతమంది నాయకులు ఆ అభివృద్ధి పనులను అడ్డుకునేలా మీకు తప్పుడు సలహాలు ఇస్తున్నారు. ఇప్పటికైనా మీరు అభివృద్ధి పనులకు సహకరించాలని కోరుతున్నాశీ.

## రాయికల్ మండలం గిరిజన తండాలలో కె.సి.ఆర్ కీ పాలాభిశేకం





**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ కల్వకుంట్ల చంద్రశేఖర రావు చిత్రపటానికి పాలతో క్షీరాభిషేకం చేసిన మాజీ కౌన్సిలర్ తురగా శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొని పాలాభిషేకం చేశారు అలాగే తెలంగాణకు విమోచనమంటూ వచ్చింది కేవలం బి.ఆర్.యస్ ప్రభుత్వంలో అప్పటి తెలంగాణా తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కే.సీ.ఆర్) ఆధ్వర్యంలో గిరిజనులకు ఎస్టి రిజర్వేషన్ 6% నుండి 10% కి పెంచడంతో పాటు తండాలను గ్రామ పంచాయితీలుగా ఏర్పాటు చేయడం లాంటి కెసిఆర్ వల్లనేనని సెప్టెంబర్ 17 తెలంగాణకు నిజమేన విమోచన దినోత్సవం టిఆర్ఎస్ పార్టీ వల్లే వచ్చింది అని గుర్తు చేసుకుంటూ గత బి.ఆర్.యస్ ప్రభుత్వంలోనే గిరిజనుల సంక్షేమానికి పెద్దపీట వేసరని గిరిజన నాయకులు అన్నారు.మళ్ళీ తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు మంచి రోజులు రావాలన్న, అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందాలన్నా కెసిఆర్ తోనే సాధ్యమన్నారు.జగిత్యాల జిల్లా రాయికల్ మండలం గిరిజన గ్రామాలు మరియు తండాల చింతలూరు బషీర్ తండా కటకాపూర్ తండా ఇటిక్యాల తండా కైరే గూడెం, చిలకలగూడెం, బోర్నపల్లి తండా దేవన్పల్లి, వస్తాపూర్,రాజనగర్ తండాలలో కే.సి.ఆర్ గారి చిత్ర పటానికి పాలాభిశేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు మరియు బి.ఆర్. యస్ శ్రేణులు పాల్గొన్నారు...


## విశ్వం అద్భుత రహస్యం: కాలక్రమం మరియు సృష్టి అంతుచిక్కని నిజాలు

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:**
సృష్టి ఎప్పుడు ప్రారంభమైంది? ఈ అనంతమైన విశ్వం ఏర్పడి ఎన్ని వందల, వేల, కోట్ల సంవత్సరాలు గడిచింది అనే అంశంపై శాస్త్రీయ మరియు దార్శనిక విశ్లేషణలు ఇలా ఉన్నాయి:
ఆధునిక శాస్త్ర లెక్కల ప్రకారం: అంతరిక్ష పరిశోధన సంస్థల అంచనా ప్రకారం, మన విశ్వం ఆవిర్భవించి దాదాపు 13.8 బిలియన్ సంవత్సరాలు (అంటే సుమారు 1380 కోట్ల సంవత్సరాలు) పూర్తయింది.
వందలు మరియు కోట్ల సంవత్సరాల కాలగణన: దీన్ని వందల సంవత్సరాల లెక్కలోకి మారుస్తే, సుమారు కోటిన్నర సార్లు వంద సంవత్సరాల కాలం గడిచిపోయింది. అంటే సుమారు ఒక కోటీ ముప్పై ఎనిమిది లక్షల వంద సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర ఈ విశ్వానిది.
భారతీయ సనాతన గ్రంథాల కాలగణన: మన ప్రాచీన వేద గ్రంథాలు మరియు పురాణాల ప్రకారం, సృష్టి యొక్క కాల చక్రం బ్రహ్మదేవుని ఆయుష్షు ఆధారంగా లెక్కించబడుతుంది. దీని ప్రకారం ఇప్పటికి సుమారు 15.5 లక్షల కోట్ల సంవత్సరాల కాలచక్రం లేదా సృష్టి ప్రయాణం నడుస్తోందని మన గ్రంథాల విశ్లేషణ చెబుతోంది.




**సాంకేతికతకు అంతుచిక్కని రహస్యాలు:**
మనం ఎంతో సాంకేతిక పరిజ్ఞానాన్ని, అత్యాధునిక పరికరాలను అభివృద్ధి చేసుకున్నప్పటికీ, సృష్టికి అసలు మూలం ఏమిటి, ఈ మహా విశ్వానికి ఆవల ఏముంది అనే విషయాలపై పూర్తి స్పష్టత సాధించలేకపోతున్నాం. భౌతిక విజ్ఞానానికి మరియు టెక్నాలజీకి కొన్ని పరిమితులు ఉన్నాయని, అయితే ప్రాచీన కాలంలో మన ఋషులు యోగ దృష్టితో ఈ విశ్వ రహస్యాలను సులభంగా అవగతం చేసుకున్నారని ఈ కాలగణన నిరూపిస్తోంది.


## విశ్వ ఆవిర్భావానికి ముందు ఏముంది? సృష్టికి ఆది ఎవరు? వేదాల రహస్యం




**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:**
సృష్టికి ముందు అసలు ఏముంది? బ్రహ్మ, విష్ణు, శివుడు లేదా ఆదిశక్తి (అమ్మవారు).. వీళ్లందరిలో ముందు ఎవరు ఉద్భవించారు? ఈ విశ్వం రూపుదిద్దుకోకముందు అసలు ఈ చరాచర సృష్టి ఎలా ఉండేది అనే ప్రశ్నలకు మన సనాతన వేదాలు, పురాణాలు అద్భుతమైన మరియు గహనమైన సమాధానాలను ఇస్తున్నాయి.
**నాసదీయ సూక్తం చెప్పే సృష్టికి పూర్వపు స్థితి:** ఋగ్వేదంలోని ప్రసిద్ధమైన 'నాసదీయ సూక్తం' ప్రకారం, సృష్టికి ముందు అసలు ఏదీ లేదు. అటు మృత్యువు లేదు, అమరత్వమూ లేదు. రాత్రి, పగలు అనే తేడాలు అసలే లేవు. కేవలం అంతుచిక్కని అగాధమైన చీకటి మాత్రమే ఉండేది. ఆ సమయంలో ఆ 'పరబ్రహ్మం' తనలో తాను శ్వాసిస్తూ నిశ్చలంగా ఉండేవాడు.
బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల ఆవిర్భావం: పురాణాల ప్రకారం, ఈ త్రిమూర్తులు (బ్రహ్మ, విష్ణు, శివుడు) సృష్టి నిర్వహణ కోసం ఆ ఆదిశక్తి లేదా పరబ్రహ్మ నుండి రూపుదాల్చారు. సృష్టికర్తగా బ్రహ్మదేవుడు, స్థితికారకుడిగా శ్రీ మహావిష్ణువు, లయకారకుడిగా పరమశివుడు ఈ ముగ్గురూ ఈ విశ్వ చక్రం నడపడానికి బాధ్యులుగా ఏర్పడ్డారు.
ఆదిశక్తి / అమ్మవారు (మూల ప్రకృతి): శాక్తేయ సంప్రదాయం ప్రకారం, ఈ సమస్త సృష్టికి మూలం ఆ 'జగన్మాత' లేదా 'ఆదిశక్తి'యే. ఆమె లేనిదే శివుడైనా కదలలేడు (శివంశక్తి కలయిక) అంటారు. త్రిమూర్తులకు కూడా శక్తిని ప్రసాదించే మూల శక్తి ఆ అమ్మవారే అని వేదాలు స్పష్టం చేస్తున్నాయి.
**అంతుచిక్కని నిజం:**
శాస్త్రవేత్తలు 'బిగ్ బ్యాంగ్' అంటున్న మహా విస్ఫోటనానికి మూల శక్తి ఎక్కడి నుంచి వచ్చింది అనే ప్రశ్నకు సైన్స్ వద్ద సమాధానం లేదు. కానీ మన సనాతన ధర్మం అదే శక్తిని 'పరబ్రహ్మ' లేదా 'ఆదిశక్తి' రూపంలో వేల సంవత్సరాల క్రితమే వర్ణించింది. రూపం లేని ఆ పరమాత్మే ఈ సమస్త విశ్వంగా రూపాంతరం చెందిందని వేదాలు ఘంటాపథంగా చాటుతున్నాయి.

## జ్ఞాన విస్ఫోటనం: మహాభారత రచన – వ్యాసుని మహా సంకల్పం

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:**
సమస్త మానవాళికి ధర్మాధర్మాలను, కర్మ సిద్ధాంతాన్ని బోధించేందుకు, భావితరాలకు ఒక దిశానిర్దేశం చేసేందుకు మహర్షి వేద వ్యాసుడు ఒక అద్భుతమైన మహాకావ్యాన్ని సృష్టించేందుకు సంకల్పించారు. ఈ బృహత్తర కార్యం కోసం ఆయన నేరుగా జ్ఞానాధిపతి అయిన శ్రీ వినాయకుడినే లేఖరిగా ఎంచుకోవడం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశమైంది.
?జ్ఞాన యజ్ఞానికి ప్రణాళిక: వేద వ్యాసుడు తన దివ్య దృష్టితో భారతీయ ఇతిహాసాలన్నింటినీ క్రోడీకరించి, వేదాలను విభజించి, పురాణాలను రచించిన అనంతరం, సమస్త సారాన్ని ఒకే మహాకావ్యంలో నిక్షిప్తం చేయాలని నిశ్చయించుకున్నారు. అదే "మహాభారతం". ఈ గ్రంథం లక్ష శ్లోకాలతో అపారమైన జ్ఞాన భాండాగారంగా రూపొందనుంది.
**వినాయకుని షరతు - వ్యాసుని చాతుర్యం:** ఈ మహాకావ్యాన్ని రాయడానికి అంగీకరించిన వినాయకుడు ఒక షరతు పెట్టారు. "ఏ మాత్రం ఆపకుండా, క్షణం కూడా ఆలోచించకుండా మీరు శ్లోకాలు చెబితేనే నేను రాస్తాను" అని కోరారు. దానికి వ్యాసుడు ప్రతి షరతు పెట్టారు. "నేను చెప్పిన శ్లోకంలోని అంతరార్థం పూర్తిగా అర్థమైతేనే మీరు రాయాలి" అని వ్యాసుడు షరతు విధించారు. ఈ విధంగా ఇరువురి పరస్పర అంగీకారంతో ఈ అద్భుత ఘట్టం ఆవిర్భవించింది.
**అవిశ్రాంత రచన:** వ్యాసుడు శ్లోకాలను మనో నేత్రంతో చూసి చెబుతుంటే, వినాయకుడు తన గంటం (లేఖిని)తో అవిశ్రాంతంగా రాసుకుంటూ వెళ్తున్నారు. మధ్యలో




వ్యాసుడు ఏదైనా క్లిష్టమైన శ్లోకం చెప్పినప్పుడు, వినాయకుడు ఆ శ్లోకం అర్థం తెలుసుకోవడానికి కొద్దిగా ఆగుతారు. ఆ సమయంలో వ్యాసుడు ఇతర శ్లోకాలను పునశ్చరణ చేసుకునేందుకు అవకాశం దొరుకుతుంది. ఈ విశేషాన్ని 'వ్యాస కుటలి' అని పిలుస్తారు.
**సకల వేదాల సారం:**
ఈ మహాభారతం కేవలం ఒక యుద్ధ కథ మాత్రమే కాదు, ఇది ధర్మశాస్త్రం, అర్థశాస్త్రం, కామశాస్త్రం, మోక్షశాస్త్రాల సమ్మేళనం. "భారతంలో లేనిది భారతీయతలో లేదు" అని చెప్పేంతటి వైశిష్ట్యం ఈ గ్రంథానికి ఉంది. వేద వ్యాసుడు ఈ గ్రంథం ద్వారా భక్తి, జ్ఞాన, కర్మ మార్గాలను మానవులకు సులభతరం చేశారు.
?పరిశీలన: వేద వ్యాసుని మేధస్సు మరియు వినాయకుని లేఖన శక్తి కలయికతో రూపుదిద్దుకుంటున్న ఈ మహాభారతం, రాబోయే తరాలకు ఒక మార్గదర్శక దీపంగా నిలుస్తుందనడంలో సందేహం లేదు. ఈ గ్రంథ రచన ద్వారా మానవ ధర్మానికి ఒక శాశ్వత స్థానం ఏర్పడింది.ఖ

## టెక్నాలజీశిఖరానమనిషి..అయినాసృష్టిఆది–అంతంఎందుకు కనుక్కోలేకపోతున్నాడు? ఋషులు టెక్నాలజీ లేకుండా ఎలా కనుగొన్నారు?

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:**
ఇంత టెక్నాలజీ వచ్చింది. రాకెట్లు చంద్రుడికి, అంగారకుడికి వెళ్తున్నాయి. జేమ్స్ వెబ్ టెలిస్కోప్ కోట్ల కాంతి సంవత్సరాల దూరం చూస్తోంది. అయినా మనిషి ఒకే చోట ఆగిపోతున్నాడు – సృష్టికి ముందు ఏముంది? దీని అంతం ఏమిటి? అనే ప్రశ్న దగ్గర.మనిషి ఎందుకు కనుక్కోలేకపోతున్నాడు?
దీనికి కారణం సృష్టి ధర్మమే.
1. **టెక్నాలజీకి పరిధి ఉంది:** మన టెక్నాలజీ అంతా పంచభూతాలతోనే పనిచేస్తుంది. కంటికి కనిపించే దాన్ని, యంత్రం కొలిచే దాన్ని మాత్రమే నమ్ముతుంది. కానీ సృష్టికి ముందు ఉన్న పరబ్రహ్మం పంచభూతాలకు అతీతం. దాన్ని యంత్రం పట్టుకోలేదు.
2. **కాలంలోనే ఇరుక్కున్నాం:** మనం కాలం, సమయం అనే వలలో ఉన్నాం. ఆది–అంతం అని అడుగుతున్నాం. కానీ పరబ్రహ్మం కాలానికి ఆవల ఉంది. కాలంలో ఉన్నవాడు కాలానికి ఆవల ఉన్నదాన్ని ఎలా కొలుస్తాడు?



3. **బుద్ధికి అందదు:** బుద్ధితో ఎంత ఆలోచించినా, చివరికి బుద్ధి అలసిపోతుంది. అందుకే సైన్స్ చివరికి వచ్చి "మాకు తెలియదు, అది శూన్యం" అని ఆగిపోతుంది.
మరి ఋషులు టెక్నాలజీ లేకుండా ఎలా కనుగొన్నారు?
ఋషులు బయటకు చూడలేదు, లోపలికి చూశారు. మనం టెలిస్కోప్ తో బయటి ఆకాశాన్ని చూస్తున్నాం. ఋషులు ధ్యానం, తపస్సు, యోగం అనే టెక్నాలజీతో లోపలి ఆకాశాన్ని చూశారు.
వారు వేదాలను రాయలేదు, విన్నారు. అందుకే వేదాలను "శ్రుతులు" అంటారు. ధ్యానంలో తమ చైతన్యాన్ని పరబ్రహ్మ చైతన్యంతో కలిపి, సృష్టి రహస్యాన్ని ప్రత్యక్షంగా చూశారు.
అందుకే వారు ఈ రోజు జరిగేది, రేపు జరిగేది ముందే చెప్పగలిగారు. "యథా పిండే తథా బ్రహ్మండే" – ఈ చిన్న శరీరంలో ఏముందో, అదే పెద్ద విశ్వంలో ఉందని కనుగొన్నారు.
**సృష్టి ధర్మం ఏమిటి?**
సృష్టి ధర్మం ఏమిటంటే – దాన్ని బయట వెతికితే దొరకదు, లోపల వెతికితేనే దొరుకుతుంది.
రాకెట్ ఎంత దూరం వెళ్లినా విశ్వం అంతం దొరకదు. ఎందుకంటే విశ్వం గుండ్రంగా తిరుగుతూ ఉంటుంది. ఎక్కడ మొదలుపెట్టామో అక్కడికే వస్తాం. సృష్టి రహస్యం తెలుసుకోవాలంటే మనిషి తనను తాను తెలుసుకోవాలి. "నేను ఎవరు?" అని అడిగినప్పుడే, "సృష్టి ఎవరు?" అనే సమాధానం దొరుకుతుంది. ఇదే సృష్టి ధర్మం.

## జగిత్యాల కలెక్టరేట్లో జాతీయ పతాక ఆవిష్కరణ చేసిన తెలంగాణ రాష్ట్ర మైనార్టీ వెల్ఫేర్ శాఖ మంత్రివర్యులు మహమ్మద్ అజారుద్దీన్

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:**
జగిత్యాల జిల్లా కేంద్రంలోసెప్టెంబర్ 17 న తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం లో గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాక ఆవిష్కరణ చేసిన తెలంగాణ రాష్ట్ర మైనార్టీ వెల్ఫేర్ శాఖ మంత్రివర్యులు మహమ్మద్ అజారుద్దీన్ పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్ లైబ్రరీ చైర్మన్ దినేష్ .ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా కి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర మైనార్టీ వెల్ఫేర్ శాఖ మంత్రివర్యులు మహమ్మద్ అజారుద్దీన్ కి పూల మొక్కను అందజేసి స్వాగతం పలికిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అలాగే జగిత్యాల కు వచ్చిన జిల్లా మంత్రివర్యులు అజారుద్దీన్ కు కలెక్టర్ సత్య ప్రసాద్ పూల మొక్కను ఇచ్చి స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు బి ఎస్ లత ,రాజా గౌడ్,మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ ,డీసీసీ అధ్యక్షులు గజంగి నందయ్య, ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి ,ఏఎంసీ చైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి,టీపీసీసీ సెక్రటరీ బండ శంకర్ ,కో







ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్, కౌన్సిలర్ ప్రశాంత్ రావు గారు,బాల ముకుందం దుమల రాజ్ కుమార్



కౌన్సిలర్ లు అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 18న సౌదీ అరేబియాలో జరిగే తెలుగు భాష దినోత్సవశిలో ముఖ్య అతిథులుగా మంత్రి పొన్నం ప్రభాకర్ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం –సౌదీ అరేబియా రియద్ సాట అధ్యక్షులు శ్రీనివాస్ మచ్చ

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:**
సౌదీ అరేబియా రియాద్ లో ఉన్న తెలుగు సాటా వారి ఆధ్వర్యంలో ఈనెల 18న రియాద్ ప్రాంతంలో జరిగే తెలంగాణ భాష దినోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ముఖ్య అతిథులుగా తెలంగాణ మంత్రి రవాణా & బీసీ సంక్షేమ శాఖ మంత్రి, పొన్నం ప్రభాకర్ గౌడ్ తెలంగాణ ప్రభుత్వం ఆలాగే చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మరియు గల్ఫ్ ఎన్నారై పాలసీ కమిటీ సభ్యులు వారు టీబీడీ 2026 వారు హాజరవుతున్నారు అని సాట రియాద్ అధ్యక్షులు శ్రీనివాస్ మచ్చ తెలిపారు తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్ (సాట ) -- రియాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలుగు భాషా దినోత్సవం -- టీబీడీ సీజన్ -5 కార్యక్రమానికి మిమ్మల్ని సాదరంగా ఆహ్వానిస్తున్నాము.
మన మాతృభాషైన తెలుగు భాష యొక్క గొప్పతనం, అందం, అలాగే మన సంస్కృతి, సంప్రదాయాల వైభవాన్ని చాటిచెప్పే ఈ ప్రత్యేక వేడుకలో మీరు పాల్గొని, మీ విలువైన ప్రోత్సాహాన్ని అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము. మీ సాన్నిధ్యం మా కార్యక్రమానికి మరింత గౌరవాన్ని, ఉత్సాహాన్ని అందిస్తుంది.
**కార్యక్రమ వివరాలు**
18 సెప్టెంబర్ 2026, శుక్రవారం సమయం: మధ్యాహ్నం 3:00 గంటల నుండి రాత్రి 10:00 గంటల వరకువేదిక రియాద్, సౌదీ అరేబియా
కార్యక్రమంలోని ప్రత్యేక ఆకర్షణలు
ఘనమైన సాంస్కృతిక కార్యక్రమాలు స్ఫూర్తిదాయక




ప్రసంగాలు వినోదభరితమైన ఆటలు & కార్యక్రమాలు ఆకర్షణీయమైన బహుమతులు & ప్రైజులు
రుచికరమైన విందు భోజనం
మన భాష... మన సంస్కృతి... మన సంప్రదాయాలు... మన వేడుక!
మన తెలుగు భాష, సంస్కృతి మరియు సంప్రదాయాల గొప్పతనాన్ని గర్వంగా చాటిచెప్పే ఈ అపురూపమైన వేడుకలో కుటుంబ సమేతంగా పాల్గొని, ఈ కార్యక్రమాన్ని చిరస్మరణీయంగా మార్చుకుందాం.
సెప్టెంబర్ 18న అందరం కలిసి మన తెలుగు వారసత్వాన్ని గర్వంగా జరుపుకుందాం. టీబీడీ



సీజన్–5ను ఘన విజయంగా నిలుపుదాం!
మీ రాక కోసం ఆతృతగా ఎదురుచూస్తున్నాము.
మీ సహకారం, ప్రోత్సాహం మా కార్యక్రమ విజయానికి ఎంతో విలువైనవి అని ఈ సందర్భంగా సాటా వ్యవస్థాపకులు మల్లేశన్, వివిధ ప్రాంతల అధ్యక్షులు శ్రీనివాస్ మచ్చ , శార్వాణి విద్యాధరాణి, తేజ పల్లెం, పామిరెడ్డి రామిరెడ్డి, అలాగే కోర్ టీమ్ సభ్యులు కోకిల ఒతులూరి, అర్షియా బేగం, ప్రీతి చౌహాన్, యోగేశ్వరా రావ్ వీరవల్లి, సింగు నరేష్ కుమార్ అహ్మద్ అబ్దుల్ కరీమ్, మొహమ్మద్ అబ్దుల్ గఫ్ఫార్, ఖాజా ముజమిలోద్దీన్, మహమ్మద్ నూరద్దీన్, మిధున సురేష్, ముదిగొండ శంకర్, మురళీకృష్ణ బూసి, లోకేష్ తల్లా, అహ్మద్ మొహియుద్దీన్ రోజధర్ సయ్యద్ (అస్లాం), పెంటపాటి శ్రీచరణ్, మొహమ్మద్ కామిల్, దూడం సంజీవ్, శేఖర్ పడాల ఆహ్వానించారు.

## వార్తా లోకం: ప్రధాని మోదీకి వైఎస్ జగన్ జన్మదిన శుభాకాంక్షలు.. ఎక్స్ వేదికగా ఆత్మీయ సందేశం

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:**
అమరావతి:దేశ ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజు సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా స్పందించిన జగన్.. ప్రధానిపై ఉన్న గౌరవాన్ని చాటుతూ ఈ ఆత్మీయ సందేశాన్ని పంచుకున్నారు. ఈ వార్తకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.
భగవంతుడి ఆశీస్సులు ఉండాలని జగన్ ఆకాంక్ష?ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజు (సెప్టెంబర్ 17)ను పురస్కరించుకుని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రత్యేకంగా స్పందిస్తూ పోస్టు పెట్టారు. "భగవంతుడు ప్రధాని మోదీకి సంపూర్ణ ఆరోగ్యం, దీర్ఘాయువుతో పాటు.. దేశానికి సేవ చేసే శక్తిని



ప్రసాదించాలని కోరుకుంటున్నాను" అని జగన్ తన సందేశంలో ముఖ్యంగా పేర్కొన్నారు.
దేశానికి మరింత కాలం పాటు అంకితభావంతో సేవ చేసే శక్తిని, బలాన్ని దేవుడు ఆయనకు ఇవ్వాలని ఆకాంక్షిస్తూ జగన్ తన శుభాకాంక్షలు తెలియజేశారు.ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కూడా ప్రధానితో సత్సంబంధాలు నెరిపిన జగన్, ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ అదే సాంప్రదాయాన్ని గౌరవిస్తూ జన్మదిన ఆకాంక్షలు తెలపడం ప్రాధాన్యత సంతరించుకుంది.
నాయకుల శుభాకాంక్షల వెల్లువ
ప్రధాని పుట్టినరోజును పురస్కరించుకుని దేశవ్యాప్తంగా పలువురు రాజకీయ పార్టీల నాయకులు, ముఖ్యమంత్రులు, ప్రముఖులు మోదీకి శుభాకాంక్షలు చెబుతున్నారు.
ఈ క్రమంలోనే ఆంధ్రప్రదేశ్ రాజకీయ ప్రముఖులు కూడా ఆయనకు ఆత్మీయ సందేశాలు పంపుతున్నారు.
రాజకీయ విమర్శలు, వైరుధ్యాలు పక్కనపెట్టి, దేశ ప్రధానిగా ఆయనకు దక్కాల్సిన గౌరవాన్ని ఇస్తూ జగన్ మోహన్ రెడ్డి చేసిన ఈ పోస్టు నెట్టింట అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.

## అన్నవరం శ్రీ సత్యదేవుని సన్నిధిలో పాండిచ్చేరి మంత్రి మల్లాడి కృష్ణారావు



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:

ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానాన్ని పాండిచ్చేరి మంత్రి మల్లాడి కృష్ణారావు గురువారం ఉదయం సందర్శించారు. శ్రీ స్వామివారి దర్శనార్థం రత్నగిరికి విచ్చేసిన మంత్రికి దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు.

అనంతరం మంత్రి మల్లాడి కృష్ణారావు శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారిని, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి సన్నిధిలో పూజా కార్యక్రమాల్లో పాల్గొని, ఆలయ ఆధ్యాత్మిక వాతావరణంలో కొంతసేపు గడిపారు. దర్శనానంతరం ఆలయ వేద పండితులు మంత్రికి వేద ఆశీర్వచనం అందించారు. అనంతరం దేవస్థానం అధికారులు స్వామివారి చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు.

## సామర్లకోట శివారులో దుర్గంధం

**సత్యనారాయణపురంలో రెండు నెలలుగా నిలిచిన పూడికతీత పనులు**

**విపరీతంగా పెరిగిన దోమల బెడద.. ఆందోళనలో స్థానికులు**



ట్రైనెట్న్యూస్,సెప్టెంబరు17:

సామర్లకోటపట్టణశివారుప్రాంతమైనసత్యనారాయణపురంలో పారిశుద్ధ్య లోపం తారాస్థాయికి చేరింది. గత రెండు నెలలుగా డ్రైనేజీల్లో పూడికతీత పనులు చేపట్టకపోవడంతో మురుగునీరు నిలిచిపోయి, ఆ ప్రాంతం మొత్తం దుర్వాసనతో నిండిపోయింది. దీనివల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా పనిచేయక మురుగునీరు రోడ్లపైకి ప్రవహించేలామారుతోంది. పేరుకుపోయిన చెత్తాచెదారం వల్ల దుర్వాసన భరించలేకుండా ఉందని నివాసితులు వాపోతున్నారు. పూడికతీత నిలిచిపోవడంతో దోమలు భారీగా పెరిగిపోయాయి. దీంతో టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ వంటి ప్రాణాంతక వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను గురించి ఇప్పటికే పలుమార్లు సంబంధిత మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి స్పందనా లేదని, కనీసం కాలువలను పరిశీలించిన పాపాన పోలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తిప్రజా ఆరోగ్యంతో మున్సిపల్ అధికారులు చెలగాటమాడుతున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు నిద్రమత్తువీడి,తక్షణమేస్పందించిసత్యనారాయణపురంలో డ్రైనేజీ పూడికతీత పనులు వేగవంతం చేయాలని కోరుతున్నారు. అలాగే దోమల నివారణ కోసం తక్షణమే ఫాగింగ్ చేయించాలని డిమాండ్ చేస్తున్నారు.

## నేడు పెద్దాపురశీ లో "వన్ మంత్--వన్ విలేజ్ -- ఫోర్ విజిట్స్" కార్యక్రమం..

**ఎంపీడిఓ కార్యాలయం లో ఉ. 10 గంటల నుంచి మ.01 గంట వరకు ప్రజల నుంచి నేరుగా అర్జీల స్వీకరణ..**

**జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:

"ఒక నెల -- ఒక గ్రామం -- నాలుగు సందర్శనలు" కార్యక్రమాన్ని పెద్దా పురం నియోజకవర్గం స్థాయిలో ఈ నెల 18 న పెద్దా పురం మండలం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

ల క్షేత్రస్థాయి సమస్యలకు తక్షణం పరిష్కారించే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని ఈ నెల 18వ తేదీ శుక్రవారం, పెద్దా పురం ఎంపీడిఓ కార్యాలయంలో ఉ.10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజా సమస్యలపై అర్జీలు స్వీకరించడం జరుగుతుందన్నారు. పెద్దా పురం నియోజక వర్గంలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

అలాగే డివిజన్, మండల స్థాయి అన్ని శాఖల అధికారులు శుక్రవారం పెద్దా పురం ఎంపీడీవో కార్యాలయంలో జరిగే ఈ కార్యక్రమానికి ఉదయం 9:30 నిమిషాలకే విధిగా చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## ఐదు సంవత్సరాలు గ్రామాలలోని ప్రజలకు సేవలను అందిస్తూ వారి యొక్క సమస్యలను పరిష్కరించే ఎంపీపీ మరియు ఎంపీటీసీలకు గౌరవ వేతనం ఎప్పుడు

**రాష్ట్ర ప్రభుత్వానికి సామర్లకోట ఎంపీపీ సత్తిబాబు సూటి ప్రశ్న**



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:

రాష్ట్ర ప్రభుత్వంలోని మండల స్థాయి నాయకులు అయిన ఎంపీపీ మరియు ఎంపీటీసీలకు ఐదు సంవత్సరాల పాలనలో 60నెలల గౌరవ వేతనాలుకు గాను 20 నెలల మాత్రమే ఇవ్వడం జరిగిందని మిగిలిన 40నెలల గౌరవ వేతనం చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం ఎంపీపీలు మరియు ఎంపీటీసీల గౌరవ వేతనాల విషయంలో నిర్లక్ష్య ధోరణి వ్యవహరిస్తుందని సామర్లకోట మండల అధ్యక్షులు బొబ్బరాడ సత్తిబాబు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.. ప్రతి నెల ఎమ్మెల్యేలు ఎంపీలు వారి యొక్క గౌరవ వేతనాలను సక్రమంగా తీసుకుంటూ ప్రభుత్వం ద్వారా అనేక రూపాలలో రుణాలు తీసుకుంటున్నారని కానీ మండల నాయకులు అయిన ఎంపీపీ మరియు ఎంపీటీసీల గౌరవ వేతన విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని సత్తిబాబు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంపీపీలకు ఎంపీటీసీలకు గౌరవ వేతనం పెంచింది అని చెప్పుకోవడం తప్ప పెంచిన గౌరవ వేతనాలను ఎంపీపీ లకు ఎంపీటీసీలకు ఎప్పుడు ఇచ్చిందని ఆయన ఎద్దేవా చేశారు, వారికి ఐదు సంవత్సరాల పరిపాలన సమయం ముగిస్తున్న.. గౌరవ వేతనాలు అందచేయకపోవడంపై మీడియా ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు గురువారం నాడు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ చొరవతో జడ్పీటీసీలకు జిల్లా పరిషత్ లోని నిధుల నుండి జీతాలు అందజేయడం జరిగిందని కానీ ఎంపీటీసీలకు ఈ విషయంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన అన్నారు. ఎంపీటీసీలు మరియు ఎంపీపీ లకు రావాల్సిన గౌరవ వేతనాలు అందకపోతే కోర్టు ద్వారా ప్రభుత్వానికి బుద్ధి చెప్పేలా చర్యలు చేపడతామని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని శాసనసభ సభ్యుల తర్వాత ప్రముఖ పాత్ర మండల అధ్యక్షులు దేనిని కానీ ఎమ్మెల్యేలకు ఇచ్చేటువంటి గౌరవ వేతనాలు సమకాలములో వారికి అందిస్తూ ఎంపీపీ ఎంపీటీసీలకు ఎందుకు అందజేయడం లేదని ఆయన మీడియాకు తెలిపారు.

## మోదీ జన్మదిన వేడుకలు ఆసుపత్రిలో బ్రెడ్ పంపిణీ

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:

ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినోత్సవం సందర్భంగా బుధవారం ఏలేశ్వరం సామాజిక ఆరోగ్య కేంద్రంలో బీజేపీ నాయకులు రోగులకు బ్రెడ్ పంపిణీ చేశారు. నరేంద్ర మోదీ జయంతిని పురస్కరించుకుని పేషెంట్లకు పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ భారతమాత ముద్దుబిడ్డ మూడోసారి భారతదేశ ప్రధానిగా సేవాలాందిస్తున్న మోదీ నేడు ప్రపంచ స్థాయి నాయకునిగా ఎదగడం భారతీయులంతా గర్వించదగ్గ విషయం అని అన్నారు.

ఆ మహనీయుని జన్మదినం సందర్భంగా భారతీయ జనతా పార్టీ సేవ కార్యక్రమాలు దేశమంతట నిర్వహించడం జరుగుతుందన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో



ఏలేశ్వరం టౌన్ పైలా అయ్యప్ప, ఏలేశ్వరం బీజేపీ రూరల్, అధ్యక్షులు నీలి సురేష్, మాజీ మండల అధ్యక్షుడు కూరాకుల రాజా, నాయకులు హరే రామ్, నల్లబ్బాయి, జానకి రామయ్య, కోరాడ రాము, బూర్లు వాసు తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ సూర్యారావు పేట బీచ్ లో.. 12 ఏళ్ల పుష్కరోత్సవంగా 5కోట్ల వత్తులతో సముద్రునికి నీరాజనం

## జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గణేశ నిమజ్జనానికి భారీ ఏర్పాట్లు -నగరగణేశఉత్సవ సమితి

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:

సూర్యారావు పేట సముద్ర తీరంలో రూరల్ ఇన్ చార్జ్ నగర గణేశ ఉత్సవ సమితి జిల్లా ఆహ్వాన కమిటీ అధ్యక్షులు రం భాల వేంకటేశ్వర రావు ఆధ్వర్యంలో 12 ఏళ్లుగా సామూహిక గణపతి ఉత్సవ విగ్రహాల నిమజ్జనం పూర్తయిన పుష్కరోత్సవం సందర్భంగా 23 వ తేదీ బుధవారం రాత్రి 7 గంటలకు సముద్రునికి 5 కోట్ల వత్తులతో గంగాహారతిగా మహానీరాజనం నిర్వహిస్తున్నా మని నగర గణేశ ఉత్సవ సమితి అధ్యక్షులు దూసర్లపూడి రమణరాజు తెలిపారు. వినాయక సాగర తీరం వద్ద సమితి సమావేశం నిర్వహించా రు. ముఖ్యఅతిధిగా రమణ రాజు పాల్గొన్నారు. రంభాల మాట్లాడుతూ సిటీ ఎమ్మెల్యే పంతం వేంకటేశ్వర రావు (నానాజీ) చేతుల మీదుగా తీరంలో సముద్రునికి వేద పండితులతో సన్నాయి మంగళ వాయిధ్యాల నడుమ 5 కోట్ల వత్తులతో స్వయంభు భోగి గణపతి పీఠం ఆధ్వర్యాన మహా గంగాహారతి నిర్వాహణ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

కలెక్టర్ ఎస్పి ఆర్డీఓ ఎంపిడిఒ తహసిల్దార్ డి ఎస్ పి సి ఐ అధికారులు గణేశ నిమజ్జనం ఏర్పాట్లు గత ఏడాది కంటే మిన్నగా ఏర్పాట్లు చేసేందుకు ఎమ్మెల్యే ఆదేశాలు ఇచ్చారని సమితి ఉపాధ్యక్షులు






బొలిశెట్టి వేంకటరామకృష్ణ కార్యదర్శి పెండెం సత్యనారాయణ తెలిపారు.

సమితి మహిళా విభాగం రూరల్ కన్వీనర్ పితాని లీలావతి మాట్లాడుతూ 1300 విగ్రహాలు నిమజ్జనం సందర్భంగా వచ్చే అవకాశం వుందని మహిళలు ఎక్కువగా వచ్చే అవకాశం వున్నందున టాయిలెట్స్ త్రాగునీరు ఏర్పాటుతో బాటుగా వర్షం వచ్చినా ఇబ్బందులు లేకుండా షామియానా ఏర్పాటు చేయాలని కోరామన్నారు.

విగ్రహాలు నిమజ్జనం చేసే ప్రతి కమిటీ సభ్యునికి సమితి ప్రశంసతా పత్రం అందించి ఆహ్వాన కమిటీ సభ్యత్వం ఇస్తున్నామని రూరల్ సమావేశం ప్రకటించింది. ఈసందర్భంగా పలు ఉత్సవ కమిటీల నిర్వాహకులకు ఆహ్వాన పత్రికలు అందించి స్వాగతం పలికారు.

సమితి రూరల్ క్రియాశీలక కార్యవర్గ సభ్యులు
పాలిక శివకుమార్ కేత భద్రం
బందరు అజయ్ కాకరపల్లి శ్యామ్ పాలిక సతీష్
కేత శేఖర్ మట్టపర్తి శ్రీనివాస్
కొమ్మ రాడా రాజు పాలిక అర్జున్ కొయ్య సాయికుమార్
కోన శివరామకృష్ణ తోలు సత్తిబాబు వాసంశెట్టి సుబ్బారావు అనసూయ సూరిబాబు పాలిక వాసు
మేడిశెట్టి త్రిమూర్తులు
పెంకె రవి పంపన ఉమామహేశ్వరరావు
బాగి రాజ్ దొంగ సూరిబాబు
బందరు అశోక్ లంక లోవరాజు
కొప్పిశెట్టి సత్తిబాబు ములసా సీతారామారావు మోదూరి సుబ్రహ్మణ్యం సలాది తాతయ్య నాయుడు అనిల్ పాల్గొన్నారు.

## నక్కపల్లి జెడ్పీ హైస్కూల్‌కు రూ.30 లక్షల నిధులు మంజూరు

**--హోం మంత్రి వంగలపూడి అనిత కృషితో నిధుల మంజూరు**

**--సింథటిక్ హాకీ కోర్టు చుట్టూ చైన్ ఫెన్సింగ్, ఫ్లడ్‌లైట్లు, కొత్త టాయిలెట్ బ్లాక్ ఏర్పాటు**

**--పాయకరావుపేట నియోజకవర్గ టీడీపీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ వెల్లడి**

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:

నక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీడా మౌలిక వసతుల అభివృద్ధికి రూ.30 లక్షల నిధులు మంజూరైనట్లు పాయకరావుపేట నియోజకవర్గ టీడీపీకన్వీనర్కొప్పిశెట్టి వెంకటేష్ తెలిపారు. నక్కపల్లి జెడ్పీ హైస్కూల్‌లో ఇప్పటికే ఉన్న సింథటిక్ హాకీ కోర్టు చుట్టూ చైన్ ఫెన్సింగ్ ఏర్పాటు, ఫ్లడ్ లైట్లు, కొత్త టాయిలెట్ బ్లాక్ తదితర అదనపు సౌకర్యాల కల్పనకు ఈ నిధులను మంజూరు చేసినట్లు తెలిపారు. క్రీడాకారులు, విద్యార్థులకు మెరుగైన వసతులు అందించాలనే ఉద్దేశంతో ప్రతిపాదించిన పనులకు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసిందన్నారు. హోం మంత్రి వంగలపూడి అనిత ప్రత్యేక చొరవ, కృషి వల్లే నక్కపల్లి జెడ్పీ హైస్కూల్‌కు రూ.30 లక్షల నిధులు మంజూరయ్యాయని కొప్పిశెట్టివెంకటేష్మీడియాకుతెలిపారు. నియోజకవర్గంలోని విద్యా, క్రీడా రంగాల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సహకారానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



## దేశాభివృద్ధి గ్రామాభివృద్ధి తోనే సాధ్యం

**మండల చివరి సర్వసభ్య సమావేశం**

**ఎంపిటిసి లకు ఘన సత్కారాలు**

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:

గ్రామాలఅభివృద్ధితోనేదేశాభివృద్ధి జరుగుతుందనే లక్ష్యంతో గత ఐదేళ్ల పాలనలో సామర్లకోట మండలంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టినట్టు ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు అన్నారు. ఎంపీటీసీ పదవీకాలం ముగియనున్న సందర్భంగా సామర్లకోట మండల చివరి సర్వసభ్య సమావేశం, ఎంపీటీసీలకు అభినందన సభ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పెద్దాపురం నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జి దవులూరు దొరబాబు పాల్గొన్నారు. ఎంపీడీవో కే హేమ మహేశ్వరి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ, తదితరులు మాట్లాడారు. పార్టీ నాయకులు, అధికారుల సహకారంతో ప్రధానంగా గ్రామాల్లో ప్రజలకు రహదారులు, డ్రైన్లు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, స్వచ్ఛమైన త్రాగునీరు అందించడం ద్వారా వారి ప్రాథమిక అవసరాలు తీర్చగలిగామన్నారు. దానికి మించి సామర్లకోట మండలం అధిక శాతం వ్యవసాయ ఆధారిత ప్రాంతం అయినందున రైతులకు పలు సేవలు అందించే అదృష్టం కలిగిందన్నారు. మేలు రకం విత్తనాలతో పాటు, సాగునీరు, పంత రోడ్ల





నిర్మాణం, ఎరువులు అందజేత వంటి సేవలు వ్యవసాయ శాఖ ద్వారా అందుబాటులోకి తెచ్చే ఏర్పాటు చేశామన్నారు. తను ఎంపీటీసీగా రాజకీయ జీవితం ప్రారంభించిన నాటి నుండి గ్రామాల్లో ప్రజలకు అండగా ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడం ద్వారా ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ఇప్పటివరకు పని చేశానన్నారు. ఆయా గ్రామాల్లో ఉన్న ఎంపీటీసీ సభ్యులందరూ కూడా అభివృద్ధికి పూర్తి సహకారం అందించినందు వల్లే విజయవంతంగా పదవీ కాలాన్ని ముగించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో హిమమహేశ్వరి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధిలో ఎంపీపీ సత్తిబాబు తో పాటు ఎంపీటీసీ సభ్యులంతా పూర్తి నిబద్ధతతో పనిచేసే గ్రామాల అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమన్నారు. వీలైతే మరోసారి గ్రామాల వీరు నాయకత్వం వహించి ప్రజా సమస్యలను మరింతగా పరిష్కరించేందుకు ముందుకు సాగాలన్నారు.

ఈ సందర్భంగా గత ఐదేళ్ల మండల పరిషత్ ద్వారా అందించిన సేవలను వారు గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బొబిరాల సత్తిబాబు దంపతులను ఎంపీటీసీలు, అధికారులు గజమాలలతోనూ దుస్సాల వాళ్ళతోను ఘనంగా సన్మానించారు. అలాగే అందరూ ఎంపీటీసీలకు మండల పరిషత్ అధికారుల ఆధ్వర్యంలో ఘన సత్కార కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కే చంద్రశేఖర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి వి మురళీధర్, మండల విద్యాశాఖ అధికారులు లక్ష్మీ తులసి, పి పుల్లయ్య, ఉపాధి హామీ, ఆర్డబ్ల్యూఎస్ అధికారి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఊబా జాన్ మోజెస్, వైసిపి నాయకులు మారంపూడి రంగ, తలారి దొరబాబు, ఇతర అధికారులు, వీఆర్వోలు పాల్గొని ఎంపీపీని, ఎంపీటీసీలను అభినందించారు.

## మోడీకి నిండు నూరేళ్లు భగవంతుడు ప్రసాదించాలి

## కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు తుమ్మల రామస్వామి బాబు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:

భారత ప్రధాని నరేంద్ర మోడీకి భగవంతుడు నిండు నూరేళ్ల ఆయుష్షు ప్రసాదించి, దేశానికి మరింత కాలం సేవ చేసే శక్తిని అందించాలని కోరుకున్నట్లు కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ శ్రీ తుమ్మల రామస్వామి బాబు తెలిపారు. గురువారం సామర్లకోట పట్టణంలోని గడియార స్తంభం వద్ద బీజేపీ సామర్లకోట పట్టణ నాయకుల ఆధ్వర్యంలో "ప్రజాసేవలో 26 సంవత్సరాలు" కార్యక్రమంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని "ఆశీర్వాద దీపం" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దీపాలంకరణతో పాటు పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తుమ్మల రామస్వామి బాబు మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతోందని అన్నారు. మోడీ పరిపాలన సమర్థవంతంగా, దేశ ప్రజల సంక్షేమం మరియు అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ కొనసాగుతోందని తెలిపారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి



నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు సుపరిపాలన అందిస్తూ, సంక్షేమం మరియు అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తోందని పేర్కొన్నారు.

రాష్ట్రం మరింత అభివృద్ధి చెందేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ప్రజలకు మెరుగైన పాలన, సంక్షేమ ఫలాలు అందుతున్నాయని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సామర్లకోట పట్టణ జనసేన పార్టీ అధ్యక్షులు దొమ్మేటి శ్రీనివాస్, టీడీపీ పట్టణ అధ్యక్షులు బడుగు శ్రీకాంత్, బీజేపీ పట్టణ అధ్యక్షులు పుప్పాల గోవిందు, అడబాల కుమారస్వామి, మంచం సాయిబాబు, తుమ్మల ప్రసాద్, మోటూరి నాగేష్, మడగల శ్యామ్ కుమార్, అత్తిలి కృష్ణ, పెంకే వెంకటలక్ష్మి, ఏడుకొండలు, ఏలేటి రమేష్, జట్ల సాయి, దేశెట్టి శ్రీనివాస్, కాటంరెడ్డి రాజా, బొందల రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# దేశం గర్వించతగ్గ వ్యక్తి ప్రధాని మోదీ.. -ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:

భారతదేశం గర్వించతగ్గ వ్యక్తి ప్రధాని నరేంద్ర మోదీ అని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రశంసించారు. నరేంద్ర మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం పార్క్ సెంటర్ నందు కూటమి పార్టీల శ్రేణులు ఏర్పాటు చేసిన వేడుకల్లో ఎమ్మెల్యే జూలకంటి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. భారీ కేక్ ను కట్ చేసి.., మోదీజీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో ఉన్న జై జవాన్.. జై కిషాన్ అనే నినాదానికి జై వైజ్ఞానిక్ అని జోడించి, ప్రపంచానికే విజ్ఞానం అందించే స్థాయికి భారత్ ను మోదీ నిలబెట్టారని చెప్పుకొచ్చారు. ఆర్థిక వ్యవస్థ సుస్థిరతకు అనేక సంస్కరణలు తీసుకొచ్చి.., పొరుగు దేశాలతో మిత్రుత్వాన్ని నడుపుతూ గొప్ప దౌత్యవేత్తగా తనదైన ముద్ర వేసుకున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు నాయకులు కాశీపతి, క్రాంతికుమార్, యెనుముల కేశవరెడ్డి, రాజబోయిన మధు, కొమెర దుర్గారావు, కంభంపాటి అనిల్ కుమార్,శాంతి, బొగ్గవరపు మస్తాన్ రావు, మారం వంశీకృష్ణ, నాగారాజు, శివ కోటయ్య నాయక్,యేచూరి సురేష్, వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆమనగల్లులో రైతులకు స్ప్రింక్లర్లు పంపిణీ

## ముఖ్యఅతిథిగా హాజరైన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:

కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ పట్టణ కేంద్రంలోని మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన రైతులకు స్ప్రింక్లర్లు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి హాజరయ్యారు.ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలోని ప్రభుత్వ శాఖల్లో పనిచేసే ప్రతి ఉద్యోగి మీ ప్రమాణం ముఖ గుర్తింపు హాజరు యాప్ లో నమోదు కావాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:

గురువారం కలెక్టరేట్ వి. సి హాల్లో ఆమె మీ ప్రమాణం యాప్ నమోదు, అన్ని శాఖల జిల్లా అధికారులు సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల్లో పనిచేసే ప్రతి స్థాయి రెగ్యులర్, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు మీ ప్రమాణం యాప్ ద్వారానే హాజరు నమోదు చేసుకోవాలన్నారు. ఇప్పటివరకు నమోదు కాని శాఖలు వెంటనే నమోదు చేసుకోవాలని ఆదేశించారు. మీ ప్రమాణం హాజరు నమోదులో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాఖాధిపతులు తప్పనిసరిగా ఎప్పటికప్పుడు సిబ్బంది హాజరు వివరాలు పర్యవేక్షిస్తూ ఉండాలని సూచించారు.

ఈ సమావేశంలో , డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య,, ఈడియం సందీప్ ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మాసాయిపేట మండల కేంద్రంలో తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా నిర్వహించారు





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:

మాసాయిపేట మండలం కేంద్రంలో గ్రామపంచాయతీ ఆవరణలో గురువారం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జై తెలంగాణ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణారెడ్డి. ఏపీఓ నరేష్ కుమార్.పంచాయతీ సెక్రెటరీ బి రాణి .ఉప సర్పంచ్ వెంకటేష్ . మాజీ ఎంపిటిసి సిద్ధ రాములు గౌడ్.ములుగు నాగేందర్ రెడ్డి. శ్రీకాంత్ రెడ్డి. .పాలకవర్గ సభ్యులు విజయవంతం చేశారు.

# ప్రశాంత పూరి తండాలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కేసీఆర్ పాలనలో గిరిజనుల సంక్షేమం, తండాల అభివృద్ధి మరియు హక్కుల సాధనకు జరిగిన కృషిని స్మరించుకుంటూ ప్రశాంత పూరి తండా గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించార ఈ సందర్భంగా కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తండాలను గూడాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా మార్చి గిరిజనులకు స్వయంపాలన అధికారాలు అందించారని, ఎస్టీ రిజర్వేషన్‌ను 10 శాతానికి పెంచి విద్యా, ఉద్యోగ రంగాల్లో సముచిత స్థానం కల్పించారని నాయకులు కొనియాడారు గిరిజనుల ఆత్మగౌరవం, హక్కులు మరియు సమగ్ర అభివృద్ధిపై కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎస్టీ సెల్ అధ్యక్షులు



కేతావత్ శ్రీను నాయక్, మాజీ సర్పంచ్ కేతావత్ బంగారి జగన్ నాయక్, మాజీ ఉప సర్పంచ్ ఇస్లావత్ పరమేష్ నాయక్, కేతావత్ కిషన్ నాయక్, వార్డ్ సభ్యురాలు జాటావత్ శ్రీజ, జాటావత్ మోతీరామ్, జాటావత్ రూల్ల, ఇస్లావత్ నరేష్, బాణావత్ ప్రవీణ్, ఇస్లావత్ చంద్ర, కేతావత్ చింటూ, కేతావత్ అనిల్, జాటావత్ వినోద్, కేతావత్ మంగ, సబావత్ కిషన్, సభావత్ మనోహర్, జాటావత్ పవన్ గ్రామ ప్రజలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల సంక్షేమానికి కేసీఆర్ ప్రభుత్వం పెద్దపీట

**- మాజీ సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిఆర్ఎస్ పార్టీ రోటి గడ్డ తండా గ్రామ సర్పంచ్ నేనావత్ రాజు నాయక్**

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:

తెలంగాణలో గిరిజనుల అభ్యున్నతికి, సంక్షేమానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేశారని బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ రాజు నాయక్ పేర్కొన్నారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు చింతపల్లి మండలంలోనీ రోటి గడ్డ తండా లో కేసీఆర్ చిత్రపటానికి గ్రామస్తులతో కలిసి పాలాభిషేకం నిర్వహించారు

ఈ సందర్భంగా బిఆర్ఎస్ సర్పంచ్ మాట్లాడుతూ కేసీఆర్ పాలనలోని సంక్షేమ పథకాలను, ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు

తండల అభివృద్ధి 500 జనాభా ఉన్న ప్రతి తండాను సర్పంచ్ అధికారాలతో గ్రామ పంచాయతీగా మార్చి స్వయంపాలన అందించిన ఘనత కేసీఆర్ కే



దక్కుతుందని వారు అన్నారు

కళ్యాణలక్ష్మి పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ₹1,00,116 అందించడం ద్వారా గిరిజన ప్రాంతాల్లో ఆడపిల్లల అమ్మకాలకు అడ్డుకట్ట వేశారు

కాంగ్రెస్ మోసపూరిత హామీలు ఎన్నికల సమయంలో చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో 420 హామీలిచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులను పూర్తిగా మోసం చేసింది

కార్పొరేషన్ల నిర్వీర్యం: అధికారంలోకి వచ్చాక సంత్ సేవాలాల్ మహారాజ్ కార్పొరేషన్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం పక్కనబెట్టి నిర్వీర్యం చేసింది.

గిరిజనుల సంక్షేమం కేసీఆర్ తోనే సాధ్యమని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి గిరిజనులు తగిన బుద్ధి చెప్పాలని వారు పిలుపునిచ్చారు

లిఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నేనావత్ గమ్మ కృష్ణ, నేనావత్ ఇష్యూ, మాజీ ఉప సర్పంచ్ రాంజీ, ఎన్ రవి, ఎన్ నరేందర్, ఎన్ భాస్కర్, ఎన్ లక్ష్మణ్, ఇస్లావత్ చందర్, నేనావత్ కుమార్, ఎన్ కిషన్, ఎన్ పాండు, ఎన్ శంకర్, ఎన్ లాలు, ఎన్ రవీందర్, ఎన్ దశరథ్, ఎన్ లక్ష్మి గ్రామ పెద్దలు మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలలో సేయింటాన్స్ విద్యార్థుల ప్రతిభ

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:

ఈ నెల 11, 12, 13 తేదీలలో సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బొబ్బిలి పట్టణంలో 25 జిల్లాల సాఫ్ట్ బాల్ పోటీలు జరిగాయి. పోటీలలో పల్నాడు జిల్లా జట్టు బాలుర విభాగంలో ద్వితీయ స్థానం, బాలికల విభాగంలో ద్వితీయ స్థానం కైవసం చేసుకుంది. బాలికల విభాగంలో మాచర్ల సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థి మత్తె విజయలక్ష్మి మంచి ప్రతిభను కనపరిచినది. బాలుర విభాగంలో తోడిచెర్ల ఇశ్వంత్ కుమార్ పల్నాడు జిల్లా జట్టు గెలుపులో కీలక పాత్ర కనబరిచాడు అలాగే సీనియర్ బేస్ బాల్ టోర్నమెంట్ ఈనెల 12, 13, 14 తేదీల్లో అనంతపురం జిల్లా పుట్టపర్తి పట్టణంలో జరిగాయి. పోటీలలో మాచర్ల సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థి మత్తె భూపేంద్ర కుమార్ ప్రతిభను కనబరిచాడం. ఈ సందర్భంగా సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపల్ సిస్టర్ తుమ్మ సుజాత స్కూల్ ఆవరణములో సాఫ్ట్ బాల్ పోటీలలో పాల్గొన్న విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతోపాటు ఆటలలో కూడా రాణించాలని కోరారు. ప్రభుత్వం క్రీడాకారులకు అందిస్తున్న ప్రోత్సాహాలను ఉపయోగించుకుని స్కూలుకి జిల్లాకు రాష్ట్రానికి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ శ్వేత, ఉపాధ్యాయులు కొమ్ము సంతోష్, పీఈటీలు మత్తే



కుమార్, ప్రతాప్, రత్న ప్రకాష్, వెంకట్, వినీష్, శ్రీను, నాగేశ్వరరావు, ప్రేమ్, మధురవాణి, వర్షిని, మెర్సీ, శ్రీదేవి, అచ్చమ్మ, సబితా, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచానికి పనిముట్లు తయారు చేసిన ఘణత విశ్వకర్మలదే మెదక్ యమ్ పి రఘు నందన్ రావు

**- విరాట్ విశ్వకర్మ జయంతి సందర్భంగా పట్టణంలోని రామాదాసు చౌరస్తా లో విశ్వకర్మ జయంతి వేడుకల్లో పాల్గొన్న మెదక్ యమ్ పి రఘు నందన్ రావు**

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:

ప్రపంచానికి పనిముట్లు తయారు చేసిన ఘనత విశ్వకర్మలదే నని మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు తెలిపారు.

మెదక్ పట్టణంలో రామాదాసు చౌరస్తా లో ఏర్పాటు చేసిన విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకల్లో పాల్గొన్న యమ్ పి రఘు నందన్ రావు ఈ సందర్భంగా యం .పి మాట్లాడుతూ ప్రపంచానికి పనిముట్లు తయారు చేసిన ఘణత విశ్వకర్మలదే అన్నారు మన దేశ సంస్కృతి సాంప్రదాయాలను పక్కదారి పట్టిస్తున్న



క్రమం లో నరేంద్ర మోడీ నాయకత్వం లో విశ్వకర్మ లను గుర్తించి భావితరాలకు చేతి వృత్తులను వారసత్వ సంపదగా అందించాలని చేయుత లాంటి కార్యక్రమాలు యంగ్ జనరేషన్ టెక్నాలజీ సిస్టమ్ లో అభివృద్ధి కి భారత ప్రభుత్వం ముందడుగు వేస్తుందని



అన్నారు

అనంతరం విశ్వకర్మ సభ్యులు పట్టణంలో బారీ బైక్ ర్యాలీ నిర్వహించారు

ఈ కార్యక్రమంలో జిల్లా కు చెందిన విశ్వకర్మ లు సంఖ్య లో హాజరై విజయవంతం చేశారు


# అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం..!

**- రాంపల్లిచర్లపల్లిలో అక్రమ షెడ్ కూల్చివేత**
**- నాగారంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న భవనం కూల్చివేత**
**- అనుమతులు లేకుండా నిర్మిస్తే చర్యలు తప్పవు: ఏసీపీ శ్రీధర్**

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:

ఘట్కేసర్ సర్కిల్ నాగారం డివిజన్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు కొరడా ఝుళిపించారు. నిబంధనలను తుంగలో తొక్కుతూ చేపడుతున్న నిర్మాణాలపై చర్యలకు శ్రీకారం చుట్టారు. ఏసీపీ శ్రీధర్ ఆధ్వర్యంలో టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది జేసీబీ సహాయంతో రాంపల్లిచర్లపల్లి ప్రాంతంలో నిర్మించిన అక్రమ షెడ్‌ను కూల్చివేశారు.

అదేవిధంగా నాగారం ప్రాంతంలో మంజూరైన అనుమతులకు విరుద్ధంగా నిర్మిస్తున్న భవన



నిర్మాణాన్ని కూడా అధికారులు కూల్చివేశారు. అక్రమ నిర్మాణాలపై వచ్చిన ఫిర్యాదులు, నిబంధనల ఉల్లంఘనలను పరిశీలించిన అనంతరం ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

మున్సిపల్ అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టడం, మంజూరైన అనుమతులకు విరుద్ధంగా అదనపు నిర్మాణాలు చేపట్టడం వంటివి చేస్తే



ఉపేక్షించేది లేదని ఏసీపీ శ్రీధర్ స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించే నిర్మాణాలపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేసేలా కఠిన చర్యలు కొనసాగిస్తామని, నిబంధనలు పాటించకుండా నిర్మాణాలు చేపట్టే వారిపై ఉక్కుపాదం మోపుతామని తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ.



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17:

పాములపాడు లోని, బత్తిని సుదర్శనం సమావేశ భవనంలో మండల అధ్యక్షులు సయ్యద్.షేక్షాఅలి ఆధ్వర్యంలో నందికొట్కూరు నియోజవర్గ ఇంచార్జి తేనే నాగరాజు విలేకరుల సమావేశంలో 2029లో ఇటు రాష్ట్రంలో, అటు కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వము అధికారంలోకి రావడానికి పెద్ద ఎత్తున పాత, కొత్త నేతలు, నాయకులు, కార్యకర్తలు, యువతీ, యువకులు పార్టీలో చేరాలని కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నందికొట్క నియోజవర్గ ఇన్చార్జి తేనే.నాగరాజు మాట్లాడుతూ కులమతాలకతీతంగా, అన్ని వర్గాలకు, అన్ని రకాల సంక్షేమ పథకాలను అందించి, పేదరిక నిర్మూలనకు విశేషంగా కృషి చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ నుండి మన భారత రాజ్యాంగాన్ని కాపాడడానికి, మతోన్మాదుల నుండి అందరిని రక్షించడానికి యువనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేసి అందరి మనలను పొందడం జరిగిందన్నారు. మన భారతదేశంలో, ఎవరికి అన్యాం జరిగినా కూడా మొదట తమ గళాన్ని వినిపించేది, వారికి న్యాయం జరగాలని డిమాండ్ చేసేది మన ప్రియతమ నాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లే అని అన్నారు. మన దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహానేతల కుటుంబం అది అని కొరియాడారు. నందికొట్కూరు నియోజవర్గంలోని, అన్ని మండలాల గ్రామాలలో త్వరలో జరగబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ తదితర లోకల్ బాడీ ఎలక్షన్ లలో ప్రతి ఒక్క అభ్యర్థులు పోటీ చేసి గెలుపు కోసం 100% ప్రయత్నం చేయాలన్నారు. ప్రతి ఒక్క గ్రామంలో తప్పకుండా పోటీ చేయండనీ, అందుకు మీ మండల అధ్యక్షులు సహకరిస్తారని, తప్పక గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. అన్ని మండలాలలోని, గ్రామాల్లో తప్పకుండా అభ్యర్థులను బరిలో దించాలనీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఒక పక్కన రైతులు వర్షాలు లేక పంట సాగు చేసుకోలేదు పరిస్థితి ఉండే కూడా, ఎరువులు ధరలు పెంచి, రైతు జీవితాలను కేంద్ర ప్రభుత్వం నాశనం చేస్తున్నదని అన్నారు. యూపీఐ మీద కూడా జిఎస్టి విధించి ప్రజల నుండి ముక్కపిండి వసూలు చేయడం జరిగింది. చివరికి పిల్లలు చదువుకునే పెన్ను, పెన్సిన్ కూడా వదలకుండా వసూలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో రైతులకు ఋణ మాఫీ చేసినంతగా ఏ ప్రభుత్వం ఇంతవరకు చేయలేదని పాములపాడు మండల అధ్యక్షులు సయ్యద్.షేక్షాఅలి అన్నారు.ఈ కార్యక్రమంలో జూపాడు బంగ్లా మైనారిటీ అధ్యక్షులు షేక్షావలి, ఉప అధ్యక్షులు షేక్.మసుమ్, ఆర్.రాజు. శ్రీనివాస్, శ్రీనివాసరపాల్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ఏఐ జర్నలిజం పుస్తక రచయిత
## ముద్దం నరసింహస్వామిని సత్కరించిన ఎన్ఎఫ్ఎస్‌యూ వీసీ

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 17:**
'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇన్ మోడ్రన్ జర్నలిజం' పుస్తక రచయిత, సాంకేతిక జర్నలిజం నిపుణుడు ముద్దం నరసింహ స్వామిని నేషనల్ ఫోరెన్సిక్ సైన్సెస్ యూనివర్సిటీ (ఎన్ఎఫ్ఎస్‌యూ) వ్యవస్థాపక వైస్ ఛాన్సలర్, పద్మశ్రీ అవార్డు గ్రహీత డా. జేఎం వ్యాస్ అభినందించారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో ఉన్న ఎన్ఎఫ్ఎస్‌యూను సందర్శించిన తెలంగాణ జర్నలిస్టుల బృందంతో వైస్ డా. జేఎం వ్యాస్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ముద్దం నరసింహ స్వామి రాసిన పుస్తకాన్ని పరిశీలించిన డా. వ్యాస్.. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, కృత్రిమ మేధ, జర్నలిజంలో వాటి వినియోగాన్ని విశ్లేషించిన తీరు ప్రశంసనీయమన్నారు. ముఖ్యంగా ఈ పుస్తకంలోని 'మెటావర్స్' అధ్యాయం తమ విశ్వవిద్యాలయంలో బోధిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ముద్దం నరసింహ స్వామిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పీఐబీ ఐఐఎస్ అధికారిణి వర్గంటి గాయత్రి, తెలంగాణ జర్నలిస్టుల బృందం పాల్గొంది. జర్నలిజంలో కృత్రిమ మేధ, మెటావర్స్, డిజిటల్ సాంకేతికతల ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో ఈ అంశాలపై రూపొందుతున్న పుస్తకాలు జర్నలిస్టులు, మీడియా విద్యార్థులు, పరిశోధకులకు




ఉపయోగకరంగా ఉంటాయని డా. వ్యాస్ పేర్కొన్నారు. ఫోరెన్సిక్ విద్య, పరిశోధనపై అవగాహన ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) హైదరాబాద్ ఆధ్వర్యంలో గుజరాత్ పర్యటనకు వెళ్లిన తెలంగాణ జర్నలిస్టుల బృందం ఎన్ఎఫ్ఎస్‌యూను సందర్శించింది. విశ్వవిద్యాలయంలోని విద్య, పరిశోధన, శిక్షణ కార్యక్రమాలను డా. జేఎం వ్యాస్ వివరించారు. ఫోరెన్సిక్ సైన్స్, బిహేవియరల్ సైన్స్, సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ ఇన్వెస్టిగేషన్ విభాగాలపై అవగాహన కల్పించారు. అనంతరం జర్నలిస్టుల బృందం ఆధునిక ప్రయోగశాలలు, సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ ఫోరెన్సిక్ మౌలిక వసతులను పరిశీలించింది.

## పరిషత్తులో పరిణత వాణి ప్రసంగం

**హైదారాబాద్, ట్రైనెట్ న్యూస్ సెప్టెంబరు 17:**
డా దేవుల పల్లి రామానుజ రావు కళామందిరంలో తిలక్ రోడ్. అబిడ్స్ యందు 65 యేళ్ళు పైబడిన ప్రముఖ కవుల జీవిత చరిత్ర నే ఈ పరిణిత వాణి కార్యక్రమం ఆచార్య ఎల్లూరి శివారెడ్డిఱ ప్రసంగిస్తూ పరిణిత చెందిన లలిత కళారంగం నుండి డా "కళాకృష్ణ గారికి ఎన్నుకోవడం ఆనందంగా ఉందన్నారు. డా" రింగు రామమూర్తి స్వాగతోపన్యాసం చేస్తూ పరిషత్తు అంటే సాహిత్యానికి. కళలకు భాషకు పుట్టినిల్లు అన్నారుప్రముఖ ఆంధ్ర నాట్య గురువు నర్తకుడు డా కళాకృష్ణ ప్రసంగ కర్తగా ప్రసంగిస్తూ 65 యేండ్లు పైబడిన ప్రముఖుల జీవిత చరిత్రని పరిణిత వాణి ఇది జ్ఞానపీఠ అవార్డు గ్రహీత స్థాపించిన ప్రక్రియ అన్నారు పరిషత్తు లో 12 సంపుటాలు ముద్రించబడ్డాయి



వివిధ ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ఉపయోగపడే గ్రంథాలు అన్నారు
ఈ కార్యక్రమంలో ప్రాచ్యకళాశాల ప్రిన్సిపల్ డా. అజ్మీరా సిల్మా నాయక్. డా. గౌరీ శంకర్. పరిషత్తు కోశాధికారి మంత్రి రామారావు. డా.ఉడయ్ వర్లు పాల్గొన్నారు

## రోడ్డు భద్రతపై మార్కెట్ పోలీసుల అవగాహన..

**సికింద్రాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 17 :**
గణేష్ సురక్ష సంకల్ప్-2026 లో భాగంగా గురువారం మార్కెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓల్డ్ జైల్‌ఖానా ప్రాంతంలోని గణేష్ మండపం వద్ద రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండపం నిర్వాహకుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మార్కెట్ పోలీసు స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ జి.రామకృష్ణ, సెక్టార్ ఎస్ఐ కె.మహేశ్వరి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ జి.రజితా రెడ్డి, సహచరి సభ్యులు శివాని, శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమారు 80 మంది భక్తులు, యువత, స్థానిక ప్రజలకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. పండుగ సందర్భంగా వాహనదారులు, ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ట్రాఫిక్ నిబంధనలు




పాటించాలని పోలీసులు సూచించారు. గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా పాల్గొన్న వారు రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేశారు.

## నరవకాటిపల్లిలో రూ.2.30 లక్షలు పలికిన వినాయకుడి లడ్డూ
## రూ.2.30 లక్షలకు దక్కించుకున్న టక్కోలి వెంకటసుబ్బారెడ్డి



**ఒంటిమిట్ట, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 17 :**
ఒంటిమిట్ట మండలం నరవకాటిపల్లి గ్రామంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డూ వేలం ఉత్సాహంగా సాగింది. భక్తులు, గ్రామస్తులు పాల్గొన్న ఈ వేలంలో వినాయకుడి లడ్డూకు భారీ ధర పలికింది. చివరకు రూ. 2.30 లక్షలకు లడ్డూ వేలం ముగిసింది.వైఎస్సార్‌సీపీ కన్వీనర్ టక్కోలి శివారెడ్డి అన్న టక్కోలి వెంకటసుబ్బారెడ్డి రూ. 2.30 లక్షలకు వినాయకుడి లడ్డూను వేలంలో దక్కించుకున్నారు. లడ్డూను దక్కించుకోవడంతో ఆయనను పలువురు అభినందించారు.
ఈ సందర్భంగా టక్కోలి వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ వినాయకుడి లడ్డూను వేలంలో దక్కించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. వినాయకుడి ఆశీస్సులతో నరవకాటిపల్లి గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.గ్రామంలో భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామ ప్రజల మధ్య ఐక్యతను, సోదరభావాన్ని మరింత పెంపొందిస్తాయని తెలిపారు.









## 18 న హైదరాబాద్‌లో దక్షిణ రాష్ట్రాల వ్యవసాయ మంత్రుల సదస్సు

**-సదస్సులో పాల్గొనున్న కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్**
**-సదస్సుకు అవసరమైనఏర్పాట్లు చేసిన వ్యవసాయ శాఖ**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 17:**
కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ (DA&FW) అధ్వర్యం లో దక్షిణ రాష్ట్రాల వ్యవసాయ, అనుబంధ రంగాల సదస్సు శుక్రవారం నాడు హైదరాబాద్‌లోని ట్రైడెంట్ హోటల్‌లో నిర్వహించనున్నారు. ఈ సదస్సులో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాల మంత్రులు, ఉన్నతాధికారులతో పాటు, కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ (ణూడఖీఔ) ఉన్నతాధికారులు పాల్గొననున్నారు. 10.40 గంటలకు ప్రారంభమయ్యే సమీక్షా సమావేశంలో డిజిటల్ అగ్రికల్చర్ మిషన్ (ణూవీ), రైతు రిజిస్ట్రీ, ఎరువుల యాప్ (ఖీఖీ) పురోగతిని కేంద్ర అదనపు కార్యదర్శి డాక్టర్ ప్రమోద్ కుమార్ మెహెర్దా సమీక్ష చేయనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం రైతు కేంద్రీకృత విస్తరణ వ్యవస్థ అయిన రైతు నేస్తం కార్యక్రమంపై తెలంగాణ ప్రభుత్వం ప్రజంటేషన్ ఇవ్వనుండగా, వాతావరణ మార్పులను ఎదుర్కొనే విధానంపై




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వివరణ అందించనుంది. సుగంధ ద్రవ్యాలు, జీడిమామిడి, కోకో, కొబ్బరి, ఉద్యానవన రంగాల పురోగతిపై చర్చతో పాటు, పప్పుధాన్యాల్లో ఆత్మనిర్భరత మిషన్, జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ (NMNF), జాతీయ వంటనూనెల మిషన్ – ఆయిల్ పామ్ (NMEO-OP) పురోగతిపై సమీక్ష జరుగనుంది. నకిలీ పురుగుమందులు, ఎరువుల నియంత్రణ, ఎరువుల బ్లాక్ మార్కెట్ కు తరలిపోకుండా అరికట్టడం వంటి అంశాలపై కూడా విస్తృత చర్చ చేపడతారు. ఉత్తమ విధానాల ప్రదర్శనలో భాగంగా పప్పుధాన్యాల ఉత్పత్తి విధానాలపై కర్ణాటక, వ్యవసాయ ఉత్పత్తుల సేకరణ-మార్కెటింగ్‌పై కేరళ, ఆధునిక ఖచ్చిత వ్యవసాయం-హైటెక్ వ్యవసాయంపై తమిళనాడు రాష్ట్రాలు తమ అనుభవాలను వివరించనున్నాయి. మధ్యాహ్నం 2.15 గంటల నుండి ముగింపు సమావేశం జరుగనుంది. ఇందులో , ఐసీఏఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ మంగీ లాల్ జాట్, కేంద్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి అతిష్ చంద్ర చర్చల సారాంశాన్ని వెల్లడించనున్నారు. అనంతరం ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు, తెలంగాణ, పుదుచ్చేరి రాష్ట్రాల వ్యవసాయ, ఉద్యాన శాఖ మంత్రులు ప్రసంగించనున్నారు. కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రులు రామ్‌నాథ్ ఠాకూర్, భగీరథ్ చౌదరి కూడా సభను ఉద్దేశించి మాట్లాడనున్నారని పేర్కొన్నారు.

## కలిసిమెలిసి పండుగ జరుపుకోవాలి -చిలకలగూడ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ
## 22వ సంవత్సరం వినాయక ఉత్సవాలు ఘనంగా



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 17:**
టీం యువ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 22వ సంవత్సరం వినాయక ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని చిలకలగూడ పోలీస్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ ముఖ్య అతిథిగా సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ, వినాయక చవితి ఉత్సవాలను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో, సోదరభావంతో కలిసిమెలిసి జరుపుకోవాలని సూచించారు. ఉత్సవాల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా మండప నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్రమశిక్షణతో ఉత్సవాలను నిర్వహించాలని సూచించారు.
వినాయక మండపాల నిర్వహణకు, శాంతిభద్రతల పరిరక్షణకు చిలకలగూడ పోలీసుల పూర్తి సహకారం ఉంటుందని ఆయన తెలిపారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరిస్తూ ప్రశాంత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని కోరారు.
ఈ కార్యక్రమంలో టీం యువ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కిరణ్, సభ్యులు బాలు, రవికాంత్, దుర్గ, చందు, శరత్, శ్రీధర్ రెడ్డి, సన్నీ, సాయి, తేజ, శన్ముఖ్, శ్రీకర్, వెడ్కంత్, అశ్విన్, యజ్ఞదత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ డిఫెన్స్ సర్వీస్ ఆఫ్ ఇంజినీర్స్ 77వ ఆవిర్భావ దినోత్సవం

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17, 2026:**
రక్షణ మంత్రిత్వ శాఖ పరిధిలోని మిలిటరీ ఇంజినీర్ సర్వీసెస్ (MES)కు చెందిన ఇండియన్ డిఫెన్స్ సర్వీస్ ఆఫ్ ఇంజినీర్స్ (IDSE) అధికారులు తమ 77వ ఆవిర్భావ దినోత్సవాన్ని సెప్టెంబర్ 17, 2026న న్యూఢిల్లీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రోజంతా ప్రత్యేక సదస్సును ఏర్పాటు చేశారు.
'వికసిత్ భారత్ ఏ 2047 లక్ష్య సాధన దిశగా నైతికత, జవాబుదారీతనం, అత్యుత్తమత' అనే అంశంతో నిర్వహించిన ఈ సదస్సులో రైల్వే మంత్రిత్వ శాఖ, కేంద్ర విజిలెన్స్ కమిషన్, డిఫెన్స్ అకౌంట్స్ విభాగం, నేషనల్ హైవేస్ అథారిటీ, వివిధ ప్రభుత్వ రంగ సంస్థలకు చెందిన




ప్రముఖులు పాల్గొన్నారు.
సదస్సును ఉద్దేశించి ఎంఈఎస్ ఇంజినీర్-ఇన్-చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ వికాస్ రోహెల్లా మాట్లాడుతూ, మిలిటరీ ఇంజినీర్ సర్వీసెస్‌లో నైతికత, జవాబుదారీతనాన్ని మరింత బలోపేతం చేసేందుకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఇందులో భాగంగా ఎలక్ట్రానిక్ మెజర్‌మెంట్ బుక్ విధానాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు.
ప్రభుత్వ కొనుగోలు ప్రక్రియలోని ప్రతి దశతో పాటు అధికారుల విచక్షణాధికార వినియోగం కూడా తప్పనిసరిగా నైతిక సూత్రాలకు అనుగుణంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో కోర్ ఆఫ్ ఇంజినీర్స్‌కు చెందిన సీనియర్ అధికారులు, సర్వేయర్లు, ఆర్కిటెక్టులు, బ్యారక్ అండ్ స్టోర్స్, అడ్మినిస్ట్రేషన్ తదితర కేడర్ సంఘాల ప్రతినిధులతో పాటు మిలిటరీ ఇంజినీర్ సర్వీసెస్‌కు చెందిన అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 19 నుండి 23 వరకు శిల్పారామంలో పూంపుహార్ "మెగా హ్యాండీ క్రాఫ్ట్స్ ఎక్స్‌పో"
## 19న ప్రారంభించనున్న తమిళనాడు సూక్ష్మ, చిన్న , మధ్య తరహా పరిశ్రమల శాఖ మంత్రి పి. మధన్ రాజా

**తమిళనాడు హస్తకళల అభివృద్ధి సంస్థ లిమిటెడ్ (పూంపుహార్) అసిస్టెంట్ మేనేజర్ (సేల్స్) సి. గోపికన్నన్**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 17::**
ఈ నెల 19 నుండి 23 వ తేదీ వరకు శిల్పారామంలో పూంపుహార్ పేరుతో "మెగా హ్యాండీ క్రాఫ్ట్స్ ఎక్స్‌పో" నిర్వహిస్తున్నట్లు తమిళనాడు హస్తకళల అభివృద్ధి సంస్థ లిమిటెడ్ (పూంపుహార్) అసిస్టెంట్ మేనేజర్ (సేల్స్) సి. గోపికన్నన్ వెల్లడించారు. తమిళనాడు ప్రభుత్వ ఆధ్వర్యంలోని సంస్థ అయిన తమిళనాడు హ్యాండీక్రాఫ్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ "పూంపుహార్" పేరుతో 19 నుండి 23 వరకు శిల్పారామంలో "మెగా హ్యాండీక్రాఫ్ట్స్ ఎక్స్‌పో" లో తమిళనాడు రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన నైపుణ్యం కలిగిన కళాకారులు తయారు చేసిన అనేక రకాల అద్భుతమైన హస్తకళా ఉత్పత్తులను ప్రదర్శించనున్నట్లు చెప్పారు. ఈ ప్రదర్శన ద్వారా తమిళనాడు వైవిధ్యమైన సాంప్రదాయ హస్తకళా వారసత్వాన్ని ప్రజలకు పరిచయం చేయడం



జరుగుతుందని వివరించారు. ఈరోజు ఆయన విడుదల చేసిన ప్రకటన లో ఈ ప్రదర్శనను తమిళనాడు ప్రభుత్వ సూక్ష్మ, చిన్న , మధ్య తరహా పరిశ్రమల శాఖ మంత్రి పి. మధన్ రాజా 19 న ఉదయం గంటలకు ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి తమిళనాడు హ్యాండీక్రాఫ్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్. అమృత జ్యోతి హాజరు కానున్నారు. ఈ ప్రదర్శనలో కాంస్య విగ్రహాలు, ఇత్తడి సంప్రదాయ దీపాలు, తంజావూరు చిత్రాలు, తంజావూరు ఆర్ట్ ప్లేట్లు, పేపియర్-మాచే బొమ్మలు, చెక్క శిల్పాలు, రాతి శిల్పాలు, ఇత్తడి కళాఖండాలు, మట్టి మరియు టెర్రకోట ఉత్పత్తులు, చెరకు/కేన్ ఫర్నిచర్, అరటి నార ఉత్పత్తులు, జనపనార (జ్యూట్) ఉత్పత్తులు, తాటి ఆకుల ఉత్పత్తులు, ఫ్యాషన్ ఆభరణాలు, ధూప ద్రవ్యాలు, సుగంధ ద్రవ్యాలు, చేతితో తయారు చేసిన వస్త్రాలు , చేనేత ఉత్పత్తులు, తదితర అనేక సాంప్రదాయ హస్తకళా ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయని తమిళనాడు హస్తకళల అభివృద్ధి సంస్థ లిమిటెడ్ (పూంపుహార్) అసిస్టెంట్ మేనేజర్ (సేల్స్) సి. గోపికన్నన్ వివరించారు.


Edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA.
www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136